

పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ అన్సారియా, పక్కన ఎస్పీ దామోదర్, ఎంపీ మాగుంట

- ఘనంగా రిపబ్లిక్‌డే వేడుకలు
- వాడవాడలా జాతీయ పతాక రెపరెపలు
- ఒంగోలులో ఆకట్టుకున్న శకటాలు, స్టాల్స్ ప్రదర్శన
- సాంస్కృతిక ప్రదర్శనల్లో ఉప్పొంగిన దేశభక్తి
- అబ్బురపరిచిన పోలీసుల విన్యాసాలు
- 512 మందికి ప్రశంసాపత్రాలు



జనగణమన

జిల్లావ్యాప్తంగా దేశభక్తి ఉప్పొంగింది. త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ప్రతి మదిలోనూ జాతీయతా భావం వెల్లివిరిసింది. అబ్బురపరిచే పోలీసుల విన్యాసాలు.. ఉత్తేజభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు... ఆలోచింపజేసే శకటాలు.. ఆకట్టుకునే స్టాల్స్‌తో ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆదివారం గణతంత్ర శోభను సంతరించుకుంది. విద్యా సంస్థలూ, ప్రభుత్వ కార్యాలయాలూ, వివిధ పార్టీలూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు జరిగాయి. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ అన్సారియా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి... ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన 512 మంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందించారు.

5



పరేడ్‌గ్రౌండ్‌లో పోలీస్ జాగిలం విన్యాసం



తూర్పునాయుడు పాలెంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి డోలా







మొదటి బహుమతిని సంయుక్తంగా పొందిన వ్యవసాయ శాఖ, నగరపాలక సంస్థ శకటాలు



ఆకట్టుకున్న చిన్నారుల నృత్య విన్యాసం

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ యంత్రాంగం, వివిధ రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి కార్యక్రమంలో వివిధ శాఖల తరఫున ప్రదర్శించిన శకటాలు, స్టాల్స్ ఆకట్టుకున్నాయి. తీవ్రవాద నివారణపై పోలీసులు చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి. అలాగే విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. అక్కడ జరిగిన కార్యక్రమంలో జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మొత్తం 512 మందికి ప్రశంసాపత్రాలను కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, జేసీ గోపాలకృష్ణ, ఎస్పీ దామోదర్, డీఆర్వో ఓబులేసుతోపాటు పలువురు జిల్లా అధికారులు, ఇతర రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రత్యేకతలు..



స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలోని చిన్నారులతో కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్



పోలీసుల కవాతు

ఆకట్టుకున్న ప్రదర్శనలు





ఉప్పొంగిన దేశభక్తి







ప్రత్యేక దళాల విన్యాసం



విద్యాశాఖకు అవమానం

- డీఈవో నిర్వాకంతో ఒక్కరికీ దక్కని ప్రశంసాపత్రం
- వివరాలు కలెక్టర్‌కు పంపకపోవడమే కారణం

ఒంగోలు విద్య, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లా విద్యాశాఖకు తీవ్ర అవమానం జరిగింది. గణతంత్ర వేడుకల్లో ఆ శాఖకు గుర్తింపు లేకుండా పోయింది. డీఈవో కిరణ్‌కుమార్ నిర్వాకంతో విద్యాశాఖ అధికారులు, సిబ్బందిలో ఒక్కరంటే ఒక్కరికి కూడా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ సేవా పతకం అందుకునే అవకాశం దక్కలేదు. గణతంత్ర, స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా అధికారులు, సిబ్బందికి ఉత్తమ సేవా పతకాలు అందించేందుకు సంబంధిత శాఖల జిల్లా అధికారులను కలెక్టరేట్ నుంచి వివరాలు కోరుతారు. ఈసారి కూడా అలాగే అడిగారు. అయితే డీఈవో ఆ వివరాలను కలెక్టరేట్‌కు పంపలేదని తెలిసింది. ప్రభుత్వ శాఖల్లో రెవెన్యూ, పోలీసు, వైద్యారోగ్య, విద్యాశాఖలు పెద్దవి. జిల్లాలో 85 ప్రభుత్వశాఖల్లో పనిచేస్తున్న 512 మందికి అవార్డులు లభించాయి. పట్టుమని పది మంది ఉద్యోగులు లేని శాఖలోని వారు కూడా ప్రశంసాపత్రాలు తీసుకున్నారు. వేలాది మంది పనిచేస్తున్న విద్యాశాఖలో మాత్రం ఒక్కరికి కూడా దక్కకపోవడం శోచనీయం. గతంలో ఎంఈవోలు, హెచ్ఎంలు, టీచర్లు, కేజీబీవీలు, సమగ్ర శిక్ష తదితర విభాగాల్లో పనిచేస్తున్న వారికి అవార్డులు ఇచ్చేవారు. ఈసారి డీఈవో కిరణ్‌కుమార్ ఎవ్వరి పేర్లు సిఫార్సు చేయకపోవడంతో ఒక్కరికి కూడా అవార్డు దక్కలేదు. ఈవిషయమై డీఈవోను వివరణ కోరగా తాను కొత్తగా బాధ్యతలు స్వీకరించి నందున అవార్డులకు పేర్లు సిఫార్సు చేస్తూ వివరాలు పంపలేకపోయానని చెప్పారు.

కేంద్రం ఇచ్చిన హామీలను
అమలు చేయాలి

- సంయుక్త కిసాన్ మోర్చ నేతల డిమాండ్
- ఒంగోలులో ట్రాక్టర్లు, బైక్‌లు, ఆటోలతో ర్యాలీ

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : రైతులకు కేంద్రం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చ నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రమైన ఒంగోలులో ట్రాక్టర్లు, బైక్‌లు, ఆటోలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక మినీస్టేడియం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ నెల్లూరు బస్టాండు, కలెక్టరేట్, చర్చిసెంటర్ మీదుగా మిరియాలపాలెం, ట్రంకురోడ్డు, పాత మార్కెట్, బాపూజీ కాంప్లెక్స్ మీదుగా అద్దంకి బస్టాండు వరకు సాగింది. అనంతరం కిసాన్ సంయుక్త మోర్చ జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలను దోపిడీ చేయడంలో బీజేపీ పాలకులు బ్రిటీష్ వారిని మించిపోయారని ధ్వజమెత్తారు. రైతు ఉద్యమ సమయంలో రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పలువురు రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశాన్ని పాలించే నైతిక హక్కు బీజేపీకి లేదన్నారు. రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బీజేపీని ఇంటికి పంపేందుకు దేశంలోని అన్ని శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పమిడి వెంకట్రావు, చుంచు శేషయ్య, చావలి సుధాకరరావు, కొత్తకోట వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాసులు, ఎం.ఎస్.సాయి, కోడూరి నాంచార్లు, కంకణాల ఆంజనేయులు, జార్జి, శేషయ్య, కె.వీరారెడ్డి, ఎస్‌డీ సర్దార్, శ్రీరామ్ శ్రీనివాసులు, పద్మ, చొప్పర జాలన్న, సాగర్, పరిటాల కోటేశ్వరరావు, జె.జయంతిబాబు, పెంట్యాల హనుమంతరావు, చెరుకూరి వాసు, బి.సుబ్బారావు, పిన్నిక శ్రీను, కె.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న రైతు సంఘాల నాయకులు

- రేపు జిల్లాలోని రెండు ప్రాంతాల్లో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి చర్చా కార్యక్రమాలు
- ఒంగోలు, మార్కాపురంలలో నిర్వహణ
- మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం
- ప్రజల తరఫున మరో ఉద్యమం

అక్షరమే అండగా..
పరిష్కారమే అజెండాగా!

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

అక్షరమే ఆయుధంగా దశాబ్దాల కాలం నుంచి ప్రజల పక్షాన పనిచేస్తున్న ఏబీఎన్-ఆంధ్రజ్యోతి మరోసారి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మహత్తర కార్యక్రమానికి శ్రీకారం పలుకుతోంది. 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా' ప్రజల తరుఫున మరో ఉద్యమానికి సిద్ధమైంది. ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు మధ్య వారధిగా నిలబడుతోంది. మీ ముంగిటకు వచ్చే నాయకులకు, అధికారులకు మీ సమస్యలను చెప్పుకునే అవకాశం కల్పిస్తోంది. అందులో భాగంగా జిల్లాలోని ఒంగోలు, మార్కాపురంలో చర్చా కార్యక్రమాలు నిర్వహించనుంది. ఒంగోలు నగరంలోని 37వ డివిజన్, మార్కాపురంలోని 7, 8 వార్డుల పరిధిలో ఇవి జరగనున్నాయి. ఒంగోలులో చెన్నకేశవస్వామి లేఅవుట్ పరిధిలోని ఎన్టీఆర్ పార్క్‌లో మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు కార్యక్రమం ఉంటుంది. నిత్యం వందలాది మంది ప్రజలు వ్యాయామం కోసం వెళ్లే ఎన్టీఆర్ పార్క్ అభివృద్ధితోపాటు ఆ డివిజన్‌లో ప్రజలను పీడిస్తున్న డ్రైనేజీ, విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చర్చ ఉంటుంది. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తోపాటు మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర కార్పొరేషన్ అధికారులు, ఆ ప్రాంతంలో ఉన్న సమస్యలకు అనుగుణంగా విద్యుత్‌తోపాటు మరికొన్ని శాఖల అధికారులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలు తెలియజేసే సమస్యలను అటు ప్రజాప్రతినిధులు, అధికారుల ద్వారా పరిష్కరింపజేయడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. మార్కాపురంలోని 7, 8 వార్డుల పరిధిలో మంగళవారం ఉదయం 8:30 గంటలకు చర్చ ప్రారంభమవుతుంది. ఎమ్మెల్యే నారాయణ రెడ్డితోపాటు మునిసిపల్ కమిషనర్, ఇతర అధికారులు పాల్గొననున్నారు. అక్కడ ప్రజలను పీడిస్తున్న మురుగు నీటి సమస్యతోపాటు మంచినీరు కనెక్షన్, పైపులైన్ల మరమ్మతులే ప్రధాన అజెండాగా చర్చ ఉంటుంది. ఈ కార్యక్ర మాల్లో ప్రజలు పాల్గొని చెప్పే సమస్యలు పరిష్కారమయ్యే వరకూ ఆంధ్రజ్యోతి అక్షరం అండగా ఉంటుంది.



గ్రామీణ కళలను పరిరక్షించుకోవాలి

- ఎంపీ మాగుంట
- అలరించిన ఎన్టీఆర్ కళాపరిషత్ ప్రదర్శనలు

5

సమస్యల డివిజన్ 37

అభివృద్ధిపై ఆశలు పెంచుకున్న ఒంగోలు నగర ప్రజలు

ఒంగోలు, కార్పొరేషన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలు నగరంలోనే అతిపెద్ద ఎన్నికల వార్డు.. పదివేలకు పైగా ఓటర్లు.. లెక్కకు మించి నివాసాలు, సుజాతనగర్, సోనియాగాంధీకాలనీ, సమతానగర్, రెవెన్యూకాలనీ, దామచర్ల జనార్దన్‌కాలనీ, శివాజీనగర్, గాంధీనగర్, చెన్నకేశవ లేఅవుట్‌తోపాటు పలుకాలనీలలో సమస్యలు తిష్టవేశాయి. గత ఐదేళ్లలో ఎలాంటి ప్రగతి లేకపోగా, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంపై 37వ డివిజన్ వాసులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా కొన్ని కాలనీలలో సిమెంట్ రోడ్లు వేసినప్పటికీ, మురుగు నీరు పోయేమార్గం లేకపోవడంతో పారిశుధ్యం అధ్వానంగా మారింది. దీనిపై అక్కడి ప్రజలు పెదవి విరుస్తున్నారు. సమస్యల్లో ప్రధానమైనది పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని కోరుతున్నారు.

- మురుగుపోయే మార్గమేదీ
- నగరమైనా సరైన రోడ్లు కరువు
- పారిశుధ్యంపై స్థానికులు పెదవి విరుపు
- ఎన్టీఆర్ పార్కులో వందల్లో వాకర్స్, కనీస సౌకర్యాలు కరువు



ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

పలు ప్రాంతాల్లో రోడ్డకు అడ్డంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. మరోవైపు వాటి తీగలు, ఫ్యూజులు కూడా చేతికందే అంత ఎత్తులో ఉన్నాయి. వాటిపై పిచ్చిమొక్కలు అల్లుకున్నాయి.

రోడ్డుకు అడ్డంగా ట్రాన్స్‌ఫార్మర్, స్తంభాలు

● సుజాతనగర్‌లో సమస్యల తిష్ట

సుజాతనగర్‌లోనూ సమస్యలు తిష్టవేశాయి. పూర్వం ఎప్పుడో వేసిన రోడ్ కావడంతో ప్రస్తుతం అస్తవ్యస్తంగా మారింది. ఒకవైపు సైడు కాలువల ఆక్రమణలు, మరోవైపు ఇరుకైన రోడ్‌తో నిరంతరం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంటుంది. గతంలో నిర్మించి సైడు కాలువలు పూర్తిగా కనుమరుగయ్యాయి. కొద్దిపాటి వర్షం కురిసినా కాలనీ రహదారులన్నీ పంట కాలువల్లా మారుతున్నాయి.



చెన్నకేశవస్వామి పార్కులో పాడైపోయిన లైట్ స్విచ్



● పరిష్కారం కోసం ఎదురు చూపులు

ప్రజలు తమ కాలనీల్లో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రధానంగా డివిజన్‌లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. పారిశుధ్యం పరిస్థితి అంతే. మరోవైపు గాంధీనగర్‌లో అడ్డరోడ్‌లు అసంపూర్తిగా ఉన్నాయి. పలురోడ్లపైనే విద్యుత్ స్తంభాలు అడ్డంగా ఉన్నాయి. ప్రతి రోజూ వందల సంఖ్యలో సందర్శించే ఎన్టీఆర్ పార్కులో మౌలిక సౌకర్యాలు కరువయ్యాయి. ఇప్పటి వరకు స్థానిక చెన్నకేశవ లే అవుట్ పార్కు అసోసియేషన్ ఆధ్వర్యంలో కొంతమేర సౌకర్యాలు ఏర్పరచుకోవడం ఒక్కటే కొసమెరుపు.





● ఉండీ ఉపయోగం లేని చేతిపంపులు

డివిజన్‌లలో గాంధీనగర్‌లో ప్రధానమైనవన్నీ సిమెంట్ రోడ్లుగా మారాయి. అడ్డరోడ్డులకు మాత్రం మోక్షం కలగడం లేదు. ఆ ప్రాంతంలోనూ సమస్యలు పేరుకుపోయాయి. పారిశుధ్య సమస్యను పట్టించుకునేవారు లేరు. ఇరవైఏళ్ల క్రితం నిర్మించిన చేతిపంపులు (బోరింగ్)లు నిరుపయోగంగా మారాయి. నగరానికి దూర ప్రాంతం కావడంతో నీటి సమస్య కూడా కొంత కనిపిస్తోంది. దీంతో స్థానిక ప్రజలకు చేతిపంపులే ఆధారం. ప్రస్తుతం అవి తుప్పు పట్టి, పాడైపోయి, నిరుపయోగంగా మారాయి.

పార్కు అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

చెన్నుపాటి ప్రసాద్, చెన్నకేశవ లే అవుట్ పార్కు అసోసియేషన్



చెన్నకేశవ లే అవుట్ పార్కులో సమస్యలు పరిష్కరించాలి. గ్రౌండ్ లెవల్ బాగా డౌన్‌లో ఉండటంతో వర్షం వస్తే నీరు నిలబడి చెరువు లాగా మారుతుంది. నీళ్లుపోయే వరకు వాకింగ్ ఇబ్బంది అవుతుంది. అసోసియేషన్ తరపున ఇప్పటి వరకు కొంతమేర అభివృద్ధి చేసుకున్నాం. పూర్తిస్థాయిలో పార్కులో ఆట పరికరాలు, ఇతర సౌకర్యాలు సమకూరిస్తే బాగుంటుంది. పార్కులో గ్రీనరీ పెంచాలి, కార్పొరేషన్ అధికారులు దృష్టి సారించి వాకింగ్ ట్రాక్ బాగు చేయడంతోపాటు, ప్రతి రోజు ఇక్కడకి వచ్చే మహిళలకు అవసరమైన మరుగుదొడ్లు, ట్రాక్‌పై లైటింగ్ ఏర్పాటు చేయాలి. పార్కు లోపల ఆడిటోరియం పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

ఎన్టీఆర్ పార్కులో సమస్యలకు పరిష్కారమేది

చెన్నకేశవ లే అవుట్ ఎన్టీఆర్ పార్కులో ప్రతిరోజూ ఐదు వందల నుంచి ఏడువందల మంది వరకు ప్రజలు మహిళలు, పురుషులు, సీనియర్ సిటిజన్స్, చిన్నపిల్లలు వాకింగ్ చేస్తుంటారు. పార్కులో ఏళ్ల తరబడి నెలకొన్న సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. వాకింగ్ ట్రాక్ అభివృద్ధితోపాటు అవసరమైన ఆట పరికరాలు, ఓపెన్‌జిమ్ పరికరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సొంత నిధులతో పార్కును అభివృద్ధి చేసుకున్నారు. ఇదిలా ఉండగా, పార్కు లోపలి భాగం లోతట్టుగా ఉండటంతో కొద్దిపాటి వర్షం కురిసినా చెరువును తలపిస్తుంది. అలాగే పిచ్చిమొక్కలు పెరిగి, అడివిలా మారుతుంది.

రోడ్డుపై స్తంభాలు తొలగించాలి

కాశిం, స్థానికుడు



గాంధీనగర్‌లో ఇరుకైన రోడ్లు ఉన్నాయి. ఆ రోడ్లులోనే విద్యుత్ స్తంభాలు అడ్డంగా ఉన్నాయి. బైక్‌లు, సైకిళ్ల తప్ప ఇతర వాహనాలు వచ్చే పరిస్థితి లేదు. కనీసం ఆటోలు కూడా వచ్చే పరిస్థితి లేదు.

బోరింగ్‌లను బాగు చేయించాలి

ఆదిలక్ష్మి, స్థానికురాలు



ఇరవైఏళ్ళ నాటి చేతిపంపులు ఇప్పుడు పనికిరాకుండా పోయాయి. ఎండా కాలం వస్తుంది. నీళ్ళకి ఇబ్బంది లేకుండా బోరింగ్‌లు బాగు చేయించాలి



గుంతలమయంగా ఉన్న అలుగు నుంచి చెరువుకట్టకు వెళ్లే దారి

గొర్లగడ్డ.. సమస్యలతో గడగడ

- మార్కాపురం మునిసిపాలిటీ 7, 8 వార్డుల్లో మౌలిక వసతులు కరువు
- ఎన్నికలు వచ్చినప్పుడే గుర్తొస్తామని ప్రజల ఆవేదన
- నేతలు రావడం.. వెళ్లడం షరామామూలంటూ విమర్శ

మార్కాపురం/మార్కాపురం వన్‌టౌన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని పురాతన ప్రాంతం గొర్లగడ్డ.. అక్కడ పలు సమస్యలు తిష్టవేశాయి. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్నాయి. ఈ ప్రాంతంలోని ఎక్కువ భాగం మున్సిపాలిటీ పరిధిలోని 7, 8 వార్డుల్లో ఉంటుంది. ఇప్పటికీ అక్కడ ప్రజలు సమస్యలతో సహజీవనం చేస్తున్నారు. పాలకులు మారుతున్నా వారి సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడంలేదు. ఎన్నికల సమయంలో నేతలు వచ్చినప్పుడు మాత్రమే సమస్యలు వింటున్నారు.. అంతకుమించి వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.



సాగర్ నీటి సరఫరా కోసం తవ్వి మరమ్మతులు చేయని రహదారి

సమస్యలు కోకొల్లలు



అధ్వానంగా అలుగు కాలువ

- స్థానిక 7వ వార్డు పరిధిలోని మున్సిపల్ స్థలం వృథాగా పడి ఉంది. చుట్టుపక్కల వాళ్లు ఇప్పటికే కొంతమేర ఆక్రమించారు. ఈ స్థలాన్ని అంగన్‌వాడీ, సచివాలయం లాంటి వాటికి కేటాయిస్తే అందరికీ ఉపయోగకరం.
- మురుగు కాలువలు, సరైన రోడ్లు లేక అవస్థలు
- కోతులు, కుక్కలు, పందుల బెడద అధికం
- మాంసం దుకాణాలు ఎక్కువగా ఉండటంతో తాండవిస్తున్న అపరిశుభ్ర వాతావరణం
- సాగర్ పైప్‌లైన్ నిర్మించినా కనెక్షన్ ఇవ్వకపోవడంతో ఏళ్లుగా తాగునీటి సమస్య అపరిష్కృతం
- అలుగు నుంచి చెరువు కట్టకు చేరే క్రమంలో రహదారి పూర్తిగా గుంతలమయం
- చెరువుకట్ట, అలుగును ఆనుకుని పెద్దఎత్తున ఆక్రమణలు
- 8వ వార్డు పరిధిలో జామియా మసీదు నుంచి చెరువు అలుగు వరకు కొన్ని దశాబ్దాల నుంచి నిర్మించని మురుగు కాలువ
- అలుగు కాలువలో మురుగునీరు చేరడంతో దోమలవ్యాప్తికి కేంద్రంగా మారింది.. అలుగు కాలువను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంలో మున్సిపల్ పారిశుధ్య విభాగం విఫలం
- చిన్న మసీదు ప్రాంతం, దొడ్డ బజార్‌లలో సాగర్ పైప్‌లైన్ కోసం సీసీ రహదారులను తవ్వినా నేటికీ మరమ్మతులు చేయలేదు.
- వార్డు పరిధిలో చాలాచోట్ల ట్యాపులు, డీప్‌బోర్ పైప్‌లైన్‌లు శిథిలావస్థకు చేరాయి.

అలుగును శుభ్రం చేయాలి

దొంతిరెడ్డి అనంతరెడ్డి



మార్కాపురం చెరువు అలుగులో మురుగునీరు చేరుతోంది. దీంతో దోమల ఉధృతి ఎక్కువగా ఉంది. దీని వలన వ్యాధులు ప్రబలుతున్నాయి. గత నెలలో అలుగులో చెత్త తొలగించే పని చేపట్టినా పూర్తిస్థాయిలో నిర్వహించలేదు. దీంతో అలుగు కాలువలో మురుగునీరు, చెత్తాచెదారం పేరుకుపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

● రజక వీధిలో సచివాలయ భవనం నిర్మించాలి

కనిగిరి లక్ష్మయ్య



స్థానిక 7వ వార్డులో మున్సిపల్‌స్థలం ఉంది. దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉంది. అంతేకాక చుట్టుపక్కల వాళ్ల ఆక్రమించుకుంటున్నారు. స్థలాన్ని మున్సిపాలిటీ ప్రజోపయోగ కార్యక్రమాలకు ఉపయోగించాలి. ఇక వార్డులో కోతులు, కుక్కలు, పందుల బెడద తీవ్రంగా ఉంది. మురుగు కాలువలు సక్రమంగా శుభ్రం చేయడం లేదు. దోమల ఉధృతి ఎక్కువగా ఉంది. ఈ సమస్యలు పరిష్కరించాలి



దశాబ్దాలుగా నిర్మించని మురుగు కాలువ

● సాగర్ పైప్‌లైన్ ఏర్పాటు చేయాలి

మొఘల్ జాబీర్ హుస్సేన్‌బేగ్



వార్డు పరిధిలోని గొర్లగడ్డ పీర్ల చావిడి నుంచి వాసు ఇంటి వరకు బేకరి హారున్, బేకరి యాసిన్ ఇళ్ల సమీపాలలో సాగర్ పైప్‌లైన్ నూతన నిర్మాణం చేపట్టాలి. జామియామసీదు నుంచి చెరువు అలుగు వరకు 70 ఏళ్ల నుంచి నూతన మురుగు కాలువ నిర్మాణం జరగలేదు. వెంటనే ప్రభుత్వం మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

పైప్‌లైన్‌లు వేసినా కనెక్షన్లు ఇవ్వలేదు

చిత్రారి రంగనాయకులు



స్థానిక 7వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో సాగర్ పైప్‌లైన్ పనులు ఎనిమది నెలల క్రితం నిర్వహించారు. అప్పట్లో రహదారులను తవ్వి పైప్‌లైన్ వేశారు. రోడ్లకు మరమ్మతులు చేయలేదు. అంతేకాక పైప్‌లైన్ వేసినా నేటికీ నీటి కనెక్షన్ ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

గ్రామీణ కళలను పరిరక్షించుకోవాలి

- ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి
- సందేశాత్మకంగా విద్యార్థుల ప్రదర్శనలు
- అలరించిన ఎన్టీఆర్ కళాపరిషత్ నాటికోత్సవాలు

ఒంగోలు కల్చరల్, జనవరి26(ఆంధ్రజ్యోతి): గ్రామీణ కళలైన కోలాటం, చెక్కభజన వంటి అనేక కళలను పరిరక్షించుకుని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. ఒంగోలులోని పీవీఆర్ మునిసిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎన్టీఆర్ కళాపరిషత్ ఉత్సవాలకు ఆదివారం సాయంత్రం ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఒంగోలు కళారంగానికి పెట్టింది పేరన్నారు. ప్రజా నాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు(అన్న), ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబులు కళలు, కళాకారులను ప్రోత్సహించటానికి చేస్తున్న కృషి అనిర్వచనీయమని మాగుంట అభినందించారు. అనంతరం వారు కోలాట బృందానికి ప్రదర్శనా పారితోషికాన్ని, జ్ఞాపికను బహూకరించారు.



లయబద్ధంగా నాదస్వరం

ఉత్సాహభరితంగా కోలాటం

కోయం వారి పాలెంకు చెందిన సరస్వతీ కోలాట బృందం మాస్టర్ ధన్‌రాజ్ ఆధ్వర్యంలో 48 మంది మహిళలు ప్రదర్శించిన కోలాట ప్రదర్శన ఉత్సాహభరితంగా కొనసాగింది. ముఖ్యంగా ఎన్టీరామారావు నటించిన చిత్రాలలోని పాటలు ఇతర జానపద గీతాలకు వారు తాళలయబద్ధంగా ప్రదర్శించిన కోలాటం అలరించింది. ఇక నాదస్వర కచ్చేరిలో భాగంగా జరుగుమల్లికి చెందిన ఉల్లేరమ్మ నాదస్వర బృంద సభ్యులు తిరుపతిస్వామి, హరికృష్ణల నాదస్వరం, కె.లక్ష్మీనారాయణ డోలు ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు దేశభక్తిగీతాలకు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ప్రేక్షకుల కరతాళధ్వనులందుకుంది.



ఆకట్టుకున్న సరస్వతీ బృందం కోలాటం

సరిహద్దు ప్రజల జీవన దృశ్యం 'కొత్తపరిమళం'

ఇక శ్రీకాకుళం జిల్లా బొరివంక శార్వాణి గ్రామీణ సాంస్కృతిక సేవా సంస్థ కళాకారులు ప్రదర్శించిన కొత్త పరిమళం సాంఘిక నాటక విశేషంగా ఆకట్టుకుంది. కేకేఎల్.స్వామి రచించిన ఈ నాటికకు బీఎంఎస్.పట్నాయక్ దర్శకత్వం వహించారు. ఇండియా-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతంలో ప్రజలు క్షణక్షణం యుద్ధ భయంతో ఏ విధంగా జీవిస్తున్నారు, ఒక పక్క మంచుకొండలు భయపెడుతుంటే, మరోపక్క మనుషుల్లో మానవత్వం మంటగలసిపోయి ప్రజలు అనుక్షణం నలిగిపోతున్నారనే కథాంశాన్ని నటీనటులు చక్కగా ప్రదర్శించారు. మానవత్వం, విశ్వరూప సౌందర్యం అనే కొత్తపరిమళాన్ని భావితరాలకు అందించాలనే సందేశంతో నాటిక ముగిసింది.



నాటికలోని ఓ సన్నివేశం

అవసరాలను అవకాశంగా తీసుకోకూడదు..

ఇక రెండవ నాటక ప్రదర్శనగా కొప్పోలుకు చెందిన పండు క్రియేషన్స్ కళాకారులు ప్రదర్శించిన పక్కింటి మొగుడు సాంఘిక నాటిక హాస్యరసభరితంగా కొనసాగింది. తాత, బామ్మలు తమ ఆస్తి గురించి రాసిన వీలునామాను దక్కించుకోవటానికి వారి వారసులు ఏ విధమైన నాటకం ఆడాల్సివచ్చింది అనే కథాంశంతో ఈ నాటిక కొనసాగింది. గోవిందరాజుల నాగేశ్వరరావు రచించిన నాటికకు బాలినేని నాగేశ్వరరావు దర్శకత్వం వహించారు. ఇందులో వివిధ పాత్రలలో ఎం.హరనాథ్‌బాబు, పాటిబండ్ల కమలాకర్ దేవసేన, యశోద, ఉన్నం వెంకటశేషయ్య, మోటుపల్లి శ్రీరామమూర్తిలు నటించగా కె.వి.రమణ సంగీతాన్ని అందించారు. ఈ సందర్భంగా వివిధ ప్రదర్శనలకు ప్రదర్శన పారితోషికాన్ని, జ్ఞాపికను ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షుడు ఈదర హరిబాబు అందజేసి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

మురిసిన మువ్వన్నెలు



గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్

ఘనంగా గణతంత్ర దినోత్సవం

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం గణతంత్ర దిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ వేడుకల్లో ఎస్పీ ఏఆర్ దామోదర్, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డీఆర్వో ఓబులేషుతోపాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించారు. సెయింట్ జేవియర్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వందేమాతరం పాటకు నృత్యం చేయగా, సూర్య ఉన్నత పాఠశాల విద్యార్థులు పుణ్యభూమి నాదేశం పాటకు నృత్యం చేశారు. డ్రీమ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జయహో జయహో అంటూ డ్యాన్స్ చేయగా అపెక్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చల్‌తిహై చల్‌తిహై పాటకు నృత్యం చేసి అబ్బురపరిచారు. గుంటూరు ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మేమే ఇండియన్స్ అంటూ డ్యాన్స్ చేయగా, ఏపీ మోడల్ స్కూలు సింగరాయకొండ విద్యార్థులు జగతిసిగలో జాబిలమ్మ అంటూ చేసిన నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రథమ స్థానంలో డ్రీమ్స్ స్కూలు విద్యార్థులు, నిలువగా ద్వితీయ స్థానంలో ఏపీ మోడల్ స్కూలు, సింగరాయకొండ, తృతీయ స్థానంలో అపెక్స్ స్కూలు విద్యార్థులు నిలిచారు.

అదరహో స్టాల్స్

పలు శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ప్రజకు అందుతున్న సేవలు, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్‌తో పాటు పలుశాఖల అధికారులు సందర్శించారు. మెప్మా, రైతు సేవా కేంద్రాల వనరుల కేంద్రం, విద్యాశాఖ, ఐసీడీఎస్, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ, స్వచ్ఛ సంకల్పం(జిల్లా పంచాయతీ కార్యాలయం), ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, జిల్లా గనులు, భూగర్భశాఖ, అటవీ శాఖ, పశుసంవర్థకశాఖ, ఆయూష్‌శాఖలు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేశారు. స్టాల్స్ విభాగంలోప్రథమ స్థానం మైన్స్, ద్వితీయ స్థానంలో ఆర్‌డబ్ల్యూఎస్, తృతీయస్థానంలో వ్యవసాయశాఖ నిలిచింది. స్వాతంత్ర సమరయోధుల వారసులను సత్కరించారు. స్వాతంత్రసమరయోధుల వారసులు కరవది సుబ్బలక్ష్మి, పర్వతం రామప్రసాద్, టంగుటూరి సంతోష్‌కుమార్‌లు సత్కారం అందుకున్నారు.

ఉత్సాహంగా కలెక్టర్ తేనీటి విందు

● హాజరైన మంత్రి స్వామి, ఎంపీ మాగుంట

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం కలెక్టర్ తమీమ్ అన్సారియా ఎట్ హోం(తేనీటివిందు) కార్యక్రమం జరిగింది. రాష్ట్ర సాంఘిక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ. స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్, జిల్లా ప్రధాన న్యాయాధికారి భారతి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎస్పీ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, రైతు మిషన్ వైస్‌చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, సాంస్కృతిక కమిషన్ చైర్‌పర్సన్ తేజస్విని, మేయర్ గంగాడ సుజాత, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, పలుశాఖల అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎంపీ మాగుంట పాటలు పాడి మరింత ఉత్సాహపరిచారు. సంగీత కచేరి, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారిని సత్కరించారు.



తేనీటి విందులో కలెక్టర్, మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులు



డీఆర్‌డీఏ పీడీ శకటం

ఆకట్టుకున్న శకటాలు

వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన శకటాలు ఆకట్టుకున్నాయి. అధికారుల నేతృత్వంలో అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ముందు భాగంలో నడవగా ఆయా శకటాల ప్రదర్శన అబ్బురపరిచింది. మెప్మా ఆధ్వర్యంలో మహిళాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరిస్తూ మహిళలతో ప్రదర్శన నిర్వహించారు. గృహనిర్మాణశాఖ, పౌరసరఫరాల శాఖ, గిరిజన సంక్షేమశాఖ, జిల్లా పరిశ్రమలశాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, స్త్రీ, శిశు సంక్షేమశాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, వ్యవసాయ అనుబంధశాఖలు, విద్యుత్‌శాఖ, ఒంగోలు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శకటాలు ఏర్పాటు చేశారు. శకటాల ప్రదర్శనలో ప్రథమ స్థానంలో వ్యవసాయ శాఖ, ఒంగోలు నగర పాలక సంస్థ, ద్వితీయ స్థానంలో విద్యుత్‌శాఖ, డ్వామా, తృతీయ స్థానంలో డీఆర్‌డీఏ శకటం నిలిచాయి.



వ్యవసాయ శాఖ శకటం



విద్యుత్ శాఖ శకటం

512 మంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు



ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న | జేడీ శ్రీనివాసరావు | డీసీ గాయత్రీదేవి | ఈఈ భాస్కరరావు | డీడీ బీ రవీ | సీపీవో వెంకటేశ్వర్లు | డ్వామా పీడీ జోసఫ్ | డీఆర్వో ఓబులేషు | కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న జేసీ, పక్కన ఎస్పీ



ఒంగోలు కమిషనర్ | విద్యాసాగర్ | ఏపీఎంఐపీ రమణ | డీటీసీ సుశీల | ఈడీ లక్ష్మానాయక్ | మైన్స్ రాజశేఖర్ | ఈడీ వెంకటేశ్వరరావు | హార్టికల్చర్ గోపిచంద్ | సీఈవో చిరంజీవి | డీఆర్డీఏ రవి | సీఐ రామారావు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ అన్సారియా ప్రశంసాపత్రాలను అందజేశారు. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఈ వేడుకల్లో ఎస్పీ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, సంబంధిత జిల్లా శాఖల అధికారులతో ఈ ప్రశంసాపత్రాలను అందజేశారు. 85శాఖలకు చెందిన 512 మందికి ఉత్తమ అధికారులుగా ఎంపికయ్యారు. జిల్లా అధికారుల విభాగంలో 24 మంది అధికారులు ఉన్నారు. గోపాలకృష్ణ రోణంకి(జాయింట్ కలెక్టర్), బి. చిరంజీవి(జిల్లాపరిషత్ సిఇఓ), బీసీహెచ్ చిన ఓబులేషు(డీఆర్వో), టి. రవికుమార్(డీఆర్‌డీఏ పీడీ), జే జోసఫ్‌కుమార్(డ్వామా పీడీ), డి. వెంకటేశ్వర్లు(సీపీవో), పి. శ్రీనివాస ప్రసాద్(హౌసింగ్ పీడీ), ఎస్. శ్రీనివాసరావు(వ్యవసాయశాఖ అధికారి), పి. విద్యాసాగర్(గ్రౌండ్ వాటర్ డీడీ), ఎన్. లక్ష్మానాయక్ (సోషల్ వెల్ఫేర్ అధికారి), పి. భాస్కర్ బాబు(ఈఈ ఏపీఈడబ్ల్యూఐడీసీ), ఎ. రమేష్(డీపీఆర్వో)లు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఎ.గాయత్రిదేవి(కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్), గోపిచంద్(ఉద్యానవనశాఖఅధికారి), పీవీ రమణ(ఏపీఎంఐపీ పీడీ), టి.రాజశేఖర్ (మైన్స్ అండ్ గెలాక్సీ అధికారి), జే రవితేజ యాదవ్ (జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజర్) కే వెంకటేశ్వరరావు (ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్), కే లక్ష్మిప్రసన్న(ఒంగోలు ఆర్డీవో), బి. రవి (చదలవాడ పశుక్షేత్రం డీడీ), సీహెచ్ వెంకట సుబ్బయ్య(ఎన్ఐసీ డీఐవో), ఆర్. సుశీల(డీటీసీ), ఎం. వెంకటేశ్వరరావు (బీసీ కార్పొరేషన్ ఈడీ), సిహెచ్ శ్రీనివాసరావు (కలెక్టరేట్ఏవో)లు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. కలెక్టరేట్ విభాగంలో 32 మందికి, జిల్లాలో పనిచేస్తున్న రెవెన్యూశాఖలో 30 మందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. పోలీస్ శాఖ విభాగంలో 87 మందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. పోలీస్‌శాఖలో సీఐలు వై రామారావు(దర్శి), సీహెచ్ ప్రభాకర్‌రావు(వైపాలెం), పి దేవప్రభాకర్(డీసీఆర్‌బీ), వై పాండురంగారావు(ట్రాఫిక్), ఎస్. జగదీష(సీసీఎస్)లు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వ్యవసాయశాఖలో ఎనిమిది మందికి, పశుసంవర్థకశాఖలో ఆరుగురు, హౌసింగ్‌శాఖలో ఐదుగురికి, విద్యుత్‌శాఖలో ఆరుగురికి, జిల్లా పరిషత్‌లో 14 మందికి, సర్వేశాఖలో 12 మందికి, డీఆర్‌డీఏ శాఖలో 13 మందికి, డ్వామాలో 10 మందికి, మత్స్యశాఖలో ఐదుగురికి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఆరుగురు, ఇంటిలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఆరుగురికి, వైద్య శాఖలో 13 మందికి, పంచాయతీరాజ్‌లో 11 మందికి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో 10 మందికి, సాంఘిక సంక్షేమశాఖలో 22 మందికి, స్టెప్‌లో ఆరుగురికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఇతర శాఖల్లో ఇద్దరు నుంచి నలుగురు ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.



సీఐ పాండురంగరావు

సమ్మిళిత అభివృద్ధే లక్ష్యం

గణతంత్ర వేడుకల్లో కలెక్టర్

ఒంగోలు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లా సమ్మిళిత అభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించినట్లు కలెక్టర్ తమీమ్ అన్సారియా చెప్పారు. స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన పేదరిక నిర్మూలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వనరులు సమర్థ నిర్వహణ తదితర పది సూత్రాలకు అనుగుణంగా వీటిని తయారు చేశామన్నారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో యంత్రాంగం నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ అన్సారియా జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రజలను ద్దేశించి ప్రసంగించారు. జిల్లాలో పద్దెనిమిదేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం, సరైన విద్య అందించి వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేందుకు బంగారు బాల్యం కార్యక్రమం చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు. ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 16,808 ఫిర్యాదులు అందగా 3,706 పరిష్కరించామని చెప్పారు. జిల్లాకు అత్యంత కీలకమైన వెలిగొండ ప్రాజెక్టు తొలి దశ ప్రాంతానికి 2026 జూన్ నాటికి నీరిచ్చే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయని కలెక్టర్ అన్సారియా తెలిపారు. గుండ్లకమ్మ గేట్ల పనులు ముగింపు దశకు చేరాయన్నారు. ఇప్పటి వరకు కోటి 18 లక్షల పనిదినాల కల్పన ద్వారా కూలీలకు రూ.249 కోట్ల వేతనం లభించిందన్నారు. గ్రామాల్లో పల్లె పండుగలో భాగంగా దాదాపు రూ.170 కోట్లతో 1,321 పనులు మంజూరు చేయగా సుమారు రూ.106 కోట్ల విలువైన పనులు జరిగాయన్నారు.

షటిల్ బాల్‌బ్యాడ్మింటన్ టోర్నీ విజేత చెన్నై



ప్రథమ బహుమతిని చెన్నయ్ జట్టుకు అందిస్తున్న నిర్వాహకులు

ఒంగోలు(రూరల్), జనవరి26(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం కొప్పోలు గ్రామంలో గత రెండు రోజులుగా జరుగుతున్న షటిల్ బాల్‌బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా చెన్నయ్ జట్టు నిలిచింది. స్థానిక సాధినేని స్పోర్ట్ క్లబ్‌లో జరుగుతున్న ఈ పోటీలు ఆదివారం రాత్రితో ముగిశాయి. ఈ సందర్భంగా ప్రథమ బహుమతిని చెన్నయ్‌కు చెందిన మణి,అజిత్, ద్వితీయ బహుమతిని గుంటూరుకు చెందిన పొన్నగంటి చంద్రమౌళి, పొన్నగంటి చంద్రగోపి, తృతీయ బహుమతిని టంగుటూరు చెందిన క్రీడాకారులు, నాల్గవ విజేతగా కొప్పోలు జట్టు బహుమతులు కైవసం చేసుకున్నారు. విజేతలకు ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ కట్టా వెంకటేశ్వరరావు. సాధినేని స్పోర్ట్స్‌క్లబ్ డైరెక్టర్ సాధినేని సురేష్, మాజీ సర్పంచ్ కాట్రగడ్డ రఘు, దివి బ్రహ్మానందనం, బుజ్జి బహుమతులను అందజేశారు.

ఉరుసు మహోత్సవంలో ఎమ్మెల్యే బీఎన్



హాజరైన ఎమ్మెల్యే విజయ్‌కుమార్

మద్దిపాడు, జనవరి26(ఆంధ్రజ్యోతి): పెద్ద కొత్తపల్లిలో ఉరుసు ఉత్సవం ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ హాజరయ్యారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతతకు మార్గమని పేర్కొన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, నాయకులు నర్రా సురేష్‌బాబు, నల్లూరి రామచంద్రయ్య, నల్లూరి సంజీవరావు, పోతునేని రామయ్య, ఓగూరు శేషయ్య పాల్గొన్నారు. ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్‌బాబు, ఎస్ఐ శివరామయ్య బందోబస్తు నిర్వహించారు.

ఉగ్రవాదుల దాడి డెమో.. భళా

బాంబుల మోతతో దద్దరిల్లిన పెరేడ్ గ్రౌండ్

ఎస్పీ దామోదర్ పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమం

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ఉగ్రవాదుల నుంచి ప్రజాప్రతినిధులు, ప్రజలను ఏ విధంగా పోలీసులు రక్షిస్తారో డెమో ద్వారా కళ్లకు కట్టినట్లు చూపించారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమం చూపరులను కంటితడిపెట్టింది. ఎస్పీ దామోదర్ పర్యవేక్షణలో స్కాట్ బృందాలు ఉగ్రవాదుల నుంచి ప్రజాప్రతినిధిని ఏ విధంగా రక్షిస్తారో కళ్లకు కట్టినట్లు చూపించారు. వాహనంలో ఒక ప్రజాప్రతినిధి వెళ్తుండగా ఉగ్రవాదులు బాంబుదాడులు చేసి అతనిని పాతబడిన బంగ్లాలో బంధిస్తారు. ఆ విషయం పోలీసుల ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో ఆ ప్రజాప్రతినిధిని రక్షించేందుకు పోలీస్ బలగాలు ఏ విధంగా ముందుకు సాగుతాయో చూపించారు. ముందుగా డ్రోన్ కెమెరాల ద్వారా పరిశీలించి తదుపరి పోలీస్‌బలగాలు ఉగ్రవాదులు ఉన్న పాతబడిన బంగ్లాను చుట్టుముడతారు. ఉగ్రవాదులను అంతం చేసి ఆ ప్రజాప్రతినిధిని ఏ విధంగా రక్షిస్తారో కళ్లకు కట్టినట్లు చూపించారు. ఆ సమయంలో బాంబుల మోతతో పోలీస్ పెరేడ్ గ్రౌండ్ దద్దరిల్లిపోయింది. కాగా అంతకు ముందు డాగ్ స్క్వాడ్ కీలకమైన కేసుల్లో నిందితులను పట్టించేందుకు పోలీస్‌శాఖ వినియోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు పలు అంశాలను చూపించారు. కీలకమైన కేసులను డాగ్‌స్క్వాడ్ ఏ విధంగా ఛేదిస్తాయో చూపించారు.



ఉగ్రవాదుల దాడిని ఎదుర్కొంటున్న స్కాట్ బృందం

బాలకృష్ణకు అవార్డుపై హర్షం

దర్శి, జనవరి 26(ఆంధ్రజ్యోతి): సినీ హీరో, హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు దక్కటం పట్ల టీడీపీ నాయకులు, అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో అభిమాన సంఘం అధ్యక్షుడు గుర్రం బాలకృష్ణ, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మారెళ్ల వెంకటేశ్వర్లు తదితరులు కేకు కట్ చేసి అభిమానులకు పంచారు. ఈ కార్యక్రమంలో టీడీపీ దర్శి పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, తెలుగు యువత దర్శి నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లలచెరువు చిన్నా, నాయకులు జూపల్లి కోటేశ్వరరావు, నారాయణ, మౌలాలి, జి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


మిలటరీ క్యాంటీన్‌లో జెండా వందనం చేస్తున్న ఎంపీ మాగుంట


వాసవీ క్లబ్ ఒంగోలు ఆధ్వర్యంలో చిన్నారుల వేషధారణలు


రవిప్రియమాల్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న రవిశంకర్, జనసేన నాయకులు

ఘనంగా గణతంత్ర దినోత్సవం

జాతీయ జెండాలను ఎగురవేసిన అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఆదివారం గణతంత్ర దినోత్సవం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. పలు రాజకీయ పార్టీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంస్థల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి వందనం చేశారు.


బీజేపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన శ్రీనివాసులు


వైసీపీ కార్యాలయంలో...


కలెక్టరేట్‌లో సెల్యూట్ చేస్తున్న జేసీ గోపాలకృష్ణ



శివం ఫౌండేషన్‌లో..

- గణతంత్ర దినోత్సవం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, హైదరీక్లబ్‌లోనూ కలెక్టర్ తమీమ్ అన్సారియా జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఆర్వో చిన్నఓబులేసు, అధికారులు వెంకటనాయుడు, పద్మశ్రీ, డాక్టర్ వెంకటేశ్వర్లు, గౌస్‌బాషా పాల్గొన్నారు.

- కలెక్టర్ కార్యాలయంలో జేసీ గోపాలకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఆర్వో చిన్నఓబులేసు, ఏవో శ్రీనివాసరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

- స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో లక్ష్మీప్రసన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు.

- వైసీపీ కార్యాలయంలో జాతీయ జెండాను జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి చుండూరి రవిబాబు, కె.శంకర్, లంకపోతు అంజిరెడ్డి, ఇమ్రాన్‌ఖాన్ పాల్గొన్నారు.

- బీజేపీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జిల్లా అధ్యక్షుడు శెగ్గెం శ్రీనివాసరావు జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీవీ.కృష్ణారెడ్డి, వైసీ.యోగయ్యయాదవ్, రాయపాటి అజయ్‌కుమార్, పి.మోజే, సీతారామయ్య, లక్ష్మణ్, తిరుమల, డి.శ్రీనివాసరావు, పి.దామోదర్, ఆర్.నాగేంద్రయాదవ్, రవి, రాజేష్‌వర్మ, రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

- పీడీసీసీ బ్యాంకు ఆవరణలో బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జీ, జేసీ గోపాలకృష్ణ జెండాను ఆవిష్కరించారు.

- డ్వామా కార్యాలయంలో పీడీ జోసఫ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

- స్థానిక రవిప్రియమాల్‌లో జనసేన పార్టీ నాయకుడు కందుల రవిశంకర్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముత్యాల కళ్యాణ్, చిట్టెం ప్రసాద్, పిల్లి రాజేష్, దండే అనిల్, ఈదుపల్లి మని, గోవింద్ కోమలి, ఆకుపాటి ఉష, ఉంగరాల వాసు, మనోజ్ పాల్గొన్నారు.

- జడ్పీ కార్యాలయంలో సీఈవో చిరంజీవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

- స్థానిక ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లో డైరెక్టర్ భాస్కర్‌పటేల్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఏవో చంద్రశేఖర్, డీన్ ఎం.రూపాస్ కుమార్, ఎఫ్‌వో షేక్ మీరావలి, పీడీలు భాస్కర్, రాంప్రసాద్ పాల్గొన్నారు.

- స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కళ్యాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యుల్లత, శ్రీనివాసరావు, సుధారాణి, కుసుమకుమారి, ఎం.శ్రీనివాసులురెడ్డి, యామిని అమ్మాజీ, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

- క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో బాచిన చెంచుప్రసాద్ ప్రిన్సిపాల్ హనుమంతరావుతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. క్విస్ హై స్కూలులో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

- రైజ్ కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్‌లో గౌరవ ఛైర్మన్ ఇస్కాల చినరంగమన్నార్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు, డైరెక్టర్ భాస్కరరావు, ప్రిన్సిపాల్స్ కేవీ.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో..

ఒంగోలు కార్పొరేషన్ : స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రేణులు పాల్గొన్నాయి.

- నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ కె.వెంకటేశ్వరరావు జాతీయ జెండా ఆవిష్కరించగా, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మేయర్ గంగాడ సుజాత, డి.పద్మజ, ఏసీపీ సుధాకర్, ఎంఈ చెంచయ్య, ఆర్వో విజయభాస్కర్, సూపర్‌వైజర్ బాబ్జి పాల్గొన్నారు.

- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్‌రావు జాతీయజెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అద్దయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ నామినేని కిరణ్‌కుమార్, బాలాజీనాయక్, సీఎస్ఆర్ఎంవో మాధవిలత, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

ఒంగోలు క్రైం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ దామోదర్ ఆదివారం జాతీయపతకాన్ని ఎగురవేసి గౌరవ వదనం చేశారు. విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించిన సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ఏఎస్పీ కె.నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు, డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సురేష్‌బాబు, ఏవో రామోహన్‌రావు, సీఐ రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

- జిల్లా జైలులో జైలు పర్యవేక్షణాధికారి పి.వరణారెడ్డి జాతీయ పతాకాన్ని వేగురవేశారు. రాష్ట్రపతి అవార్డుకు ఎంపికైన జైలు చీఫ్ హెడ్ వార్డర్ కె.అర్జునరావును అభినందిచారు. ఉత్తమ సేవలు అందిచిన వార్డర్ కె.నాగరాజు, ఎక్టిషియన్ సీహెచ్.వెంకటేష్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఖైదీలు, సిబ్బందికి ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సబ్ జైళ్ళ అధికారి మొహీద్దిన్‌ఇర్ఫాన్, వైద్యాధికారి బ్రహ్మతేజ, జైలర్ ఎం.శ్రీనివాసరావు, డిప్యూటీ జైలర్ వసంతరావు పాల్గొన్నారు.

పలు సంస్థల ఆధ్వర్యంలో..

ఒంగోలు కల్చరల్ : జిల్లా కేంద్రం గ్రంథాలయంలో సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేసి వేశారు. ఉపగ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, కె.సంపూర్ణమ్మ, డి.సందీప్, ఎస్.అనిల్ బాబు, ఎం.శివకుమారి, వై.మృదుల్‌కుమార్, టి.గోవిందమ్మ, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య, పాఠకులు పాల్గొన్నారు.

- ఫ్యామిలీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అన్నవరప్పాడు శివం అనాథ శరణాలయంలో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు పొట్టి వీర రాఘవరావు అధ్యక్షతన 20మంది నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, మడనూరు గోసంఘానికి గోగ్రాసం, శివం ఫౌండేషన్‌లో అనాథలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పి.విజయ్‌కృష్ణ, శిఖాకొల్లి ఫణిరాజ్, తాల్లూరి శ్రీను, టి.పాండురంగారావు, బైసాని శ్రీనివాసరావు, బీవీకే.రమేష్, రాధరమణగుప్తా జంధ్యం, నేరెళ్ల శ్రీనివాసరావు, తుమ్మపూడి సత్యనారాయణ, భూమా శ్రీనివాసులు పాల్గొన్నారు.

- వాసవీ క్లబ్ ఒంగోలు సిటిజన్స్, వాసవీ క్లబ్ ఒంగోలు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల విషధారణలు అలరించాయి. అధ్యక్షులు భూమా శ్రీనివాసులు, కె.భరత్ సింహ, మద్దాలి శివప్రసాద్, బియ్యపు సంపత్‌కుమార్, తవ్వ కిరణ్, దర్శి మనోహర్, నల్లమల్లి బద్రీనారాయణ, తుమ్మపూడి ఏడుకొండలు, రాధా రమణగుప్తా జంధ్యం, ఎం.లక్ష్మీనారాయణ, కళ్యాణి, రేవతి, యశోద పాల్గొన్నారు.

- స్థానిక శర్మా కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు అధ్యక్షతన పాలకవర్గ అధ్యక్షులు డాక్టర్ గంజాం శ్రీనివాసమూర్తి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కరస్పాండెంట్ కరవది రాఘవరావు, కోశాధికారి ఓరుగంటి నరసింహశాస్త్రి పాల్గొన్నారు. క్విజ్ పోటీల విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది.

- రాజాపానగల్ రోడ్‌లోని పీడీపీఎఫ్ బ్యాంకులో ఛైర్మన్ పోతినేని వెంకటేశ్వర్లు, బ్యాంకు సిబ్బందితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఒంగోలు మండలంలో..

ఒంగోలు(రూరల్): స్థానిక ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఎంపీడీవో శేషుబాబు, తహసీల్దార్ ఎస్.వాసు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఎంపీపీ పల్లెపోలు మల్లికార్జునరెడ్డి, ఈవోఆర్డీ ఎ.బాలచెన్నయ్య, డీటీలు అశోక్, శీలం శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు. త్రోవగుంట జడ్పీ హైస్కూలులో హెచ్‌ఎం చల్లా బ్రహ్మయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మిలటరీ క్యాంటీన్‌లో..

స్థానిక మిటలరీ క్యాంటీన్‌లో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులు, సైనికుల త్యాగాలను మరవకూడదని ఆయన చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ సైనికుల గౌరవాధ్యక్షుడు నెప్పల నాగేశ్వరరావు. జిల్లా అధ్యక్షుడు ఆలపాటి వెంకటేశ్వర్లు, క్యాంటీన్ మేనేజర్ గుమ్మడి వెంకట్రావు, మాజీ సైనికులు పాశం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడులో..

సంతనూతలపాడు: స్థానిక టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు అధ్యక్షతన రిపబ్లిక్‌డే వేడుకలు నిర్వహించారు. ఆర్యవైశ్యనాయకులు బస్టాండ్ వద్ద, ఆర్యవైశ్యమందిరం వద్దనున్న పొట్టిశ్రీరాములు, గాంధీజీ విగ్రహాలకు నివాళులర్పించారు. ఎంపీడీవో డి.సురేష్‌బాబు కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ అవార్డును అందుకున్న సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

మద్దిపాడు మండలంలో..

మద్దిపాడు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుజన కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వి.జ్యోతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై బి.శివరామయ్య, పీహెచ్‌సీలో డాక్టర్ ఆనంద్‌మోహన్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జనసేన పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు నున్నా బాలసుబ్రహ్మణ్యం, దమ్ము సురేష్, దండె రామారావులు జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కనపర్తి శేషయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇక ఏడుగుండ్లపాడులో ఈవో రఘుబాబు జాతీయజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దాసరి శిల్పసౌందర్య, దాసరి రమేష్, మండువ హరిప్రసాద్, మండువ వెంకటస్వామి, పంచాయితీ కార్యదర్శి బి.సుజాత పాల్గొన్నారు. బసవన్నపాలెం జడ్పీ హైస్కూలులో టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అబ్బూరి శేషగిరిరావు, మండవ గోవింద రాజులు, ఆర్ల రామాంజనేయ ప్రసాద్, రెబ్బవరపు ప్రభాకర్, మండవ లక్ష్మీ నారాయణ, హెచ్‌ఎం చిన్నారెడ్డి పాల్గొన్నారు. దొడ్డవరప్పాడులో జరిగిన వేడుకల్లో టీడీపీ నేత గోరంట్ల చిరంజీవి, సర్పంచ్ బెజవాడ శ్రీరామమూర్తి, ఉపసర్పంచ్ ముళ్లూరి మురళి, వీఆర్వో అంకమ్మ పాల్గొన్నారు. మారెళ్లగుంట పాలెం ఆసరా వృద్ధాశ్రమంలో అధ్యక్షులు చిడిపోతు వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వడ్డెళ్ల సింగయ్య పాల్గొన్నారు. పెదకొత్తపల్లి జడ్పీ హైస్కూలులో హెచ్‌ఎం కె.వసంతకుమారి జెండాను ఆవిష్కరించగా సర్పంచ్ శైలజ, విద్యాకమిటి ఛైర్మన్ శ్రీనివాసరావు, పోతినేని బుచ్చయ్యచౌదరి, ప్రసాదరావు, చిడిపోతు వెంకటేశ్వర్లు, ఎంసీ.వెంకటేశ్వర్లు, మన్నం సుబ్బారావు పాల్గొన్నారు.

కొండపిలో..

కొండపి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో అధికారులు జాతీయ జెండాను ఆదివారం ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ పి.చిరంజీవి, ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో బి.రామాంజనేయులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డీఈ కార్యాలయం ఆవరణలో డీఈ జె.రవిబాబు, కొండపి పోలీస్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో సీఐ జి. సోమశేఖర్ జాతీయ జెండాలను ఎగురవేశారు.

- కె.ఉప్పలపాడు జడ్పీస్కూల్ ఆవరణలో హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.


క్విస్ కళాశాలలో..


బసవన్నపాలెంలో బహుమతిని అందిస్తున్న జయంత్‌బాబు


బి.నిడమానూరులో..


కొండపిలో..


సంతనూతలపాడులో..

- జరుగుమల్లి తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో బి.జనార్దన్, ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో రమణమూర్తి జాతీయ జెండాలను ఎగురవేశారు.

- పొన్నలూరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో సుజాత, తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ ఉయ్యాల పుల్లారావు జాతీయ జెండాలను ఎగురవేసి గౌరవ వందనం చేశారు.

మర్రిపూడిలో..

స్థానిక తహసీల్దార్ జ్వాలా నరసింహం ఎంపీడీవో, జగదీష్, ఏపీవో రాంబాబు, ఎస్ఐ పి రమేష్‌బాబు, ఎంఈవో రంగయ్య, జడ్పీ హైస్కూలులో రెబ్బా వెంకటేశ్వర్లు, సచివాలయంలో కార్యదర్శి ఎం శ్రీనివాసులు, వైద్యాధికారి వీరబాబులు జెండాలను ఎగురు వేశారు.

టంగుటూరులో..

టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో బెల్లం జయంత్‌బాబు, చదలవాడ చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు, మక్కెన కోటేశ్వరరావు రిపబ్లిక్‌డే వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దేవయాని, ఇతర కార్యాలయాల్లోనూ జాతీయ జండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.

నాగులుప్పలపాడు మండలంలో..

నాగులుప్పలపాడు: గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ నలమలపు అంజమ్మ, డీఎల్‌పీవో మహాలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కె.ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు రవి, రమణయ్య, నాయకులు నలమలపు కృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ఉప్పుగుండూరులోని లైబ్రరీ సెంటర్‌లో సమాచారహక్కు చట్టం జిల్లా అధ్యక్షుడు కొలకలూరి రమేష్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు బోడపాటి వెంకటేశ్వర్లు జాతీయజెండా ఎగురవేశారు. వైద్యులు సుబ్బారావు, రిటైర్డ్ టీచర్ గద్దే శేషయ్య పాల్గొన్నారు. బి.నిడమానూరు జడ్పీ హైస్కూలులో ఎన్సీసీ క్యాడెట్స్ పరేడ్ నిర్వహించారు. హెచ్‌ఎం కరీం సాహెబ్ జాతీయజెండా ఎగురవేశారు. ఎన్‌సీసీ అధికారి వెంకటప్పయ్య, పులిచర్ల పరంధామరెడ్డి పాల్గొన్నారు. మద్దిరాలపాడు హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో జనసేన పార్టీ నాయకులు పాలపర్తి రవికుమార్ పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సర్పంచ్ స్వర్ణ అనురాధ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాల సాధనలో ప్రభుత్వం

● మంత్రి స్వామి

టంగుటూరు, జనవరి26 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ రాజ్యాంగం వల్లే ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం వచ్చిందని, అంబేడ్కర్ ఆశయ సాధనకు కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయం వద్ద మంత్రి జాతీయ జెండాను ఆదివారం ఉదయం ఆవిష్కరించారు. జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు.

మూలగుంటపాడు రాజులకాలనీలో చోరీ

సింగరాయకొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మూలగుంటపాడు పంచాయతీ పరిధిలోని రాజులకాలనీలోని ఒక ఇంట్లో దుండగలు దొంగతనానికి పాల్పడ్డారు. ఇంటికి వేసిన తాళాన్ని పగలకొట్టి బీరువాలోని 5 సవర్ల బంగారాన్ని, రూ. 30 వేలు నగదును అపహరించారు. రాజులకాలనీకి చెందిన జంపన ఆంజనేయరాజు దంపతులు వారం కితం ఇంటికి తాళం వేసి మద్రాసు వెళ్లారు. మరలా శనివారం అర్ధరాత్రి ఇంటికి తిరిగివచ్చారు. ఇంటిలోకి వెళ్లి చూడగా మెయిన్ డోర్ తెరిచి బీరువా తాళం పగలకొట్టి అందులోని దుస్తువులను చెల్లాచెదరుగా పడవేసి ఉన్నారు. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆదివారం క్లూస్ టీం సభ్యులు వేలిముద్రలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై బి.మహేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఒకరికి గాయాలు

నాగులుప్పలపాడు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు గాయపడ్డారు. చినగంజాం గ్రామ పంచాయతీ రాజుబంగారుపాలెంకు చెందిన మారుపోలు శ్రీనివాసరెడ్డి ఆదివారం రాత్రి ఉప్పుగుండూరు నుంచి స్వగ్రామం వెళుతున్న క్రమంలో మాలకుంట మూలమలపు వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో కింద పడిన శ్రీనివాసరెడ్డికి గాయాలు కావడంతో 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

పరిశ్రమల ద్వారానే యువతకు ఉపాధి : ఏఐవైఎఫ్

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : నిరుద్యోగ సమస్య ప రిష్కారం కావాలంటే దేశంలో నూతన పరిశ్రమల ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో ఆదివారం అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) 16వ జిల్లామహాసభలు జరిగాయి. ముందుగా మాజీ జిల్లా కార్యదర్శి ఆర్.వెంకట్రావు పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు కరుణానిధి ఆధ్వర్యంలో జరిగిన ప్రతినిధుల సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ కార్పొరేట్లకు దాసోహంగా కేంద్రప్రభుత్వం పనిచేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజధాని అమరావతిలో కోట్లాది రూపాయాలతో అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో అక్కడ భర్తీ చేసే ఉద్యోగాల్లో ఫ్రీ జోన్ చేయడం ద్వారానే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. వచ్చేనెల 6నుంచి మూడు రోజుల పాటు శ్రీకాకుళంలో రాష్ట్ర మహాసభలు జరుగుతాయని తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు 80శాతం ఉద్యోగాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న సాగు, తాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ నాయకులు సుబ్బారావు, రామాంజి, పవన్‌కళ్యాణ్, స్వర్ణ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సింగరాయకొండ ఎస్సైకు అవార్డు


ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న ఎస్సై మహేంద్ర

సింగరాయకొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : నేరాలను అరికట్టుట, శాంతి భద్రతలను పర్యవేక్షించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఎస్సై బి.మహేంద్ర ఆదివారం ఒంగోలులో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్ చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అవార్డు పొందిన ఎస్సైను సీఐ హజరత్తయ్య, సిబ్బంది అభినందించారు.

ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

సింగరాయకొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక లోటస్ హైస్కూల్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎంపీడీవో జయమణి, ఎంఈవో కత్తి శ్రీనివాసులు హాజరయ్యారు. క్విజ్ పోటీల్లో జిల్లా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.


బహుమతులను అందజేస్తున్న ఎంపీడీవో జయమణి

ఘనంగా కర్తవ్య బోధదివస్

ఒంగోలు విద్య, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంఘ కార్యాలయంలో ఆదివారం కర్తవ్య బోధ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. జోనల్ ఇన్‌చార్జి బి.గుణప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర సంఘటన కార్యదర్శి శ్రావణకుమార్ మాట్లాడుతూ వివేకానంద జయంతి మొదలు సుభాష్‌చంద్రబోస్ జయంతి వరకు గల మధ్యదినాలలో ఏబీఆర్ఎస్ఎం సూచనల మేరకు ప్రతిజోన్ కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జునరావు, జిల్లా ప్రధానకార్యదర్శి టి.దిలీప్‌చక్రవర్తి, బాధ్యులు రాధాకృష్ణశర్మ, మధుసూదన్‌రావు, శంకర్, నీలంరాజు సుబ్బారావు, చంద్రశేఖర్, నరసింహారావు, పద్మనాభరావు, ఎంఎంకే.శర్మ, గంగాధర్, వెంకటేశ్వర్లు, శేషారావు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఏపీ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటివ్స్ యూనియన్ ఒంగోలు శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు, సీమాంధ్ర డ్రగ్ ట్రేడర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు డి.కృష్ణారెడ్డి, కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కోశాధికారి సతీష్, సిమ్స్ హాస్పటల్ ఎండీ డాక్టర్ శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి చీకటి శ్రీనివాసరావులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా సీహెచ్‌చిరంజీవి, కార్యదర్శిగా ఐకే.కృష్ణమోహన్, ఉపాధ్యక్షులుగా ఎస్‌కే.జిలానిబాష, కాలం వెంకట్రావు, సహాయ కార్యదర్శులుగా జె.ఉదయ్‌కిరణ్, గురువారావు, కోశాధికారిగా వి.ఆంజనేయులు, సభ్యులను ఎన్నుకున్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల ఆనందోత్సవాలు


కేక్ కట్ చేస్తున్న నాయకులు

సంతనూతలపాడు, జనవరి 26(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద క్రిష్ణమాదిగకు కేంద్రప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం సంతనూతలపాడు క్రిసియన్‌పాలెంలో వేడుకలు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కేక్ కట్ చేసి ఆనందోత్సవాలు పంచుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బుడంగుంట విజయలక్ష్మి, నాయకులు అట్లూరి అశోక్, పాలపర్తి రవికుమార్, పాలపర్తి శ్రీను, అట్లూరి భిక్షాలు, వంకాయలపాటి కోటేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్తమ ఏపీఎంగా సుబ్బారావు

మద్దిపాడు, జనవరి26(ఆంధ్రజ్యోతి): మద్దిపాడుకు చెందిన వెలుగు ఏపీఎం కాకుమాను సుబ్బారావు ఆదివారం కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. జిల్లాలో రుణాలు మంజూరు, రికవరీ చేయడంతో పాటుగా అన్ని విభాగాలలో ఉత్తమ నైపుణ్యతను ప్రదర్శించినందుకు ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఆయనకు వెలుగు సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సుధాకర్


సుధాకర్‌ను అభినందించి నియామకపత్రం ఇస్తున్న నాయకులు

కొండపి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా పాదర్తి సుధాకర్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కొండపిలో జరిగిన సమావేశంలో ఎన్నిక జరిగింది. సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఆకుతోట శ్రీనివాసులు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని శ్రీనివాసులు సుధాకర్‌కు అందజేశారు.

కాలిపోయిన కంది పంట పరిశీలన

పొన్నలూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పైరెడ్డిపాలెం గ్రామానికి చెందిన కర్హా ఏడుకొండలు రెడ్డికి చెందిన కంది పైరు రెండ్రోజుల క్రితం కాలిపోవడంతో జనసేన నేతలు పొలాన్ని ఆదివారం పరిశీలించారు. ఏడుకొండలురెడ్డి లింగోరుగుంట గ్రామంలో కందిపంట ఏడు ఎకరాల్లో సాగు చేశారు. పంట చేతికివచ్చే దశలో అందులో రెండు ఎకరాల్లోని కంది పైరు రెండు రోజుల క్రితం కాలిపోయింది. కందిపైరుకు సమీపంలో ఉన్న తేళ్ల సాంబమ్మకు చెందిన నీటి పైపులు దహనమయ్యాయి. సమాచారం తెలుసుకున్న జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, నాయకులతో కలిసి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీనిచ్చారు.

మోదీ విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన


నల్ల బెలూన్లు ఎగురవేస్తున్న నాయకులు

కొండపి, జనవరి26 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా నల్లచట్టాలను తీసుకువచ్చి, రైతులపై నిర్బంధాలను విధించడాన్ని నిరసిస్తూ రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల నాయకులు ఆదివారం కొండపిలోని బస్టాండ్ సెంటర్‌లో నలుపురంగు బెలూన్లు ప్రదర్శించి గాలిలోకి వదిలారు. ఈ సందర్భంగా మోదీ విధానాలకు వ్యతిరేకంగా నినదించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకుడు ముప్పరాజు బ్రహ్మయ్య, మల్లెల కొండయ్య పాల్గొన్నారు.

పొగాకు బ్యారన్ దగ్ధం


కాలిపోతున్న బ్యారన్

మద్దిపాడు, జనవరి 26(ఆంధ్ర జ్యోతి): నర్సాయపాలెంలో పొగాకు బ్యారన్ దగ్ధమైన సంఘటన ఆదివారం జరిగింది. గ్రామానికి చెందిన నల్లూరి బక్కయ్య, నల్లూరి కన్యాకుమారిలకు చెందిన పొగాకు బ్యారన్‌లో కర్ర ప్రమాదవశాత్తు గొట్టంపై పడి ఒక్కసారిగి మంటలు ఎగసి అందులోని ఆకు పూర్తిగా కాలిపోయింది. దాదాపు రూ.20 లక్షల ఆస్తినష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు. బాధిత పొగాకు రైతులను ఆదుకోవాలని తెలుగు రైతు నాయకులు ఉమామహేశ్వరరావు కోరారు.

17 మద్యం బాటిళ్లు పట్టివేత

సింగరాయకొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఊళ్లపాలెంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న పిన్న సుబ్బారెడ్డిని ఆదివారం ఎక్సైజ్ సీఐ శివకుమారి అదుపులోకి తీసుకొన్నారు. అతని వద్ద 9 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. కొండపి మండలంలోని దశిరెడ్డిపాలెంలో అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న కొణిజేటి శ్రీనివాసులను అరెస్ట్ చేశారు. అతని వద్ద ఉన్న 8 మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. అనంతరం సింగరాయకొండ ఎక్సైజ్ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేశారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నాగులుప్పలపాడు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నలమలపు అంజమ్మ అధ్యక్షతన సోమవారం మండల సమావేశం జరుగుతుందని ఎంపీడీవో మహాలక్ష్మి ఆదివారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.







మార్కాపురంలో జెండా వందనం చేస్తున్న సబ్‌కలెక్టర్ త్రివినాగ్, అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న న్యాయాధికారులు, అటవీశాఖ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న డీడీ సందీప్‌జోసఫ్, మార్కాపురంలో జెండా ఆవిష్కరిస్తున్న సీఐ సుబ్బారావు, పెద్దారవీడులో తహసీల్దార్ శైలేంద్రకుమార్

ఉత్సాహంగా గణతంత్ర దినోత్సవం

మార్కాపురం, జనవరి 26(ఆంధ్రజ్యోతి): మార్కాపురం పట్టణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు వారి వారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ జెండా ఆవిష్కరించారు. మార్కాపురం ఆరవ అదనపు జిల్లా న్యాయాధికారి శుభవాణి, సీనియర్ సివిల్ జడ్జి దేవేంద్రరెడ్డిలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి న్యాయస్థానంలో జెండా ఎగురవేశారు. అదేవిధంగా డీఎస్పీ, సీఐ, అటవీశాఖ డీడీలు డాక్టర్ యు.నాగరాజు, వి.సుబ్బారావు, సందీప్‌జోసఫ్‌లు జెండాలను ఆవిష్కరించారు. స్థానిక ఏ1 గ్లోబల్, జార్జి, ఇందిర, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో యాజమాన్యాలు గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగలా నిర్వహించారు.

● పొదిలి : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలపరిషత్ కార్యాలయంలో గుత్తా శోభన్‌బాబు, తహసీల్దార్ కార్యాలయంలో కృష్ణారెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో పి.శ్రీనివాసులు, పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వర్లులు జెండా ఎగురవేశారు. ఎంఈవో శ్రీనివాసరెడ్డి, ఏవో షేక్ జైన్‌లాబ్దీన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నాయక్, సబ్‌రిజిస్ట్రార్‌లు వారి కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. జూనియర్ కళాశాల బాలికల ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కుమార్, కంచేపల్లి ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ, పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఎగుర వేశారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలు గీతాంజలి ఇంగ్లీష్ మీడియం, సంస్కృతి విద్యాలయం, ఆల్ఫాస్కూల్, కంభాలపాడు బెల్లంకొండ కళాశాలల్లో జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఉత్తమ ప్రతిభ అవార్డులను పొదిలి తహసీల్దార్ కృష్ణారెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ వి.వేమనలు కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతులమీదుగా అందుకున్నారు.

ప్రతిభ చూపిన ఉద్యోగులకు అవార్డులు

● పెద్దారవీడు : మండలంలో 76వ గణతంత్రవేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కార్యాలయాల ఆవరణలో తహసీల్దార్ పులి శైలేంద్రకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు డీటీ షేక్ ఖలీల్, ఎంఆర్‌ఐ గోపి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని. శివాపురం ఎంపీపీ పాఠశాల వద్ద హెచ్‌ఎం వెంకటరామిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ ఆనెకాళ్ల శ్రీనివాసులరెడ్డి, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలువురికి ఉత్తమ అవార్డులు

● గిద్దలూరు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలువురు అధికారులకు ఉత్తమ ఉద్యోగి అవార్డులు లభించాయి. గిద్దలూరు పంచాయతీరాజ్ డీఈ ఎన్.వెంకటసుబ్బారెడ్డి కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ డీఈ అవార్డును అందుకున్నారు. గిద్దలూరు తహసీల్దార్ ఎం.ఆంజనేయరెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.భాస్కర్‌రావులు సైతం కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు. రాచర్ల గ్రంథపాలకుడు కె.శ్రీధర్‌రెడ్డి కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ అవార్డును అందుకున్నారు. రాచర్ల ఎస్సై కోటేశ్వరరావుకు ఉత్తమ ఎస్సైగా ఎంపిక కాగా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ఒంగోలులో అవార్డు అందుకున్నారు. ఇంకా పలువురు ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు లభించాయి.

● త్రిపురాంతకం : మండలంలోని అన్ని గ్రామాలలో గణతంత్ర వేడుకలను ప్రభుత్వ కార్యాలయాల వద్ద, పాఠశాలల వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దారు జి.శ్రీనివాస్, మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఈవో, త్రిపురాంతకం పోలీసుస్టేషన్ వద్ద ఎస్సై శివబసవరాజు, ఎన్నెస్పీ కార్యాలయం వద్ద ఏఈఈ, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో నీరజ, అన్ని కార్యాలయాల వద్ద, పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగురవేసి విద్యార్థులకు స్వీట్స్ పంచారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దూపాడు సంక్షేమ సహాయకుడు వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ కంప్యూటర్ ఆపరేటర్ బాలు, ఫిషరీష్ అసిస్టెంట్ మధుప్రసాద్, వెలుగు సీసీ జ్యోతిలు ఒంగోలులో జిల్లా కలెక్టరు అన్సారియా, ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు.

● కంభం : కంభం, అర్ధవీడు మండలాల్లోని పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. సీఐ మల్లికార్జునరావు, ఎంపీడీవో వీరభద్రాచారి, తహసీల్దార్ కిరణ్, ఎస్సై నరసింహారావులు వారి వారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కంభం మాజీ సైనికుల కార్యాలయం, కంభం లయన్స్‌క్లబ్ ఆవరణలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌సీసీ విద్యార్థులు కవాతు చేయగా అందరిని అలరించింది.

● పుల్లలచెరువు : ప్రతిఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని ఎస్‌ఐ సంపత్ కుమార్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవంలో భాగంగా పుల్లలచెరువు పోలీస్‌స్టేషన్, జేడ్పీ పాఠశాల, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో, కస్తూర్బా గాంధీ పాఠశాల, తహసీల్దార్ కార్యాలయాల్లో జాతీయ జెండాలను అధికారులు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు త్యాగాలు చేశారన్నారు. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ప్రైవేటు అన్ని పాఠశాలలో జెండాను ఎగురవేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

● గిద్దలూరు టౌన్ : భారత పౌరులు సొంత రాజ్యాంగం పరిధిలోనికి వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవమని గిద్దలూరు అర్బన్ సీఐ కె.సురేష్ అన్నారు. 76వ గణతంత్రదినోత్సవ వేడుకలను ఆదివారం గిద్దలూరు ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు పోలీసు స్టేషన్ ఆవరణలో జెండాను సీఐ ఆవిష్కరించి వందనం చేశారు. పోలీసు సిబ్బంది గౌరవ వందనం చేశారు. ఎక్సైజ్ పోలీసుస్టేషన్ ఆవరణలో సీఐ జయరాజ్ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా అధికారులు జెండాను ఎగురవేసి వందనం చేశారు. పట్టణంలోని 2వ వార్డు సచివాలయంలో కౌన్సిలర్ చంద్రశేఖర్‌యాదవ్ జెండా ఎగురవేయగా టీడీపీ నాయకులు దుత్తా బాలీశ్వరయ్య, టైలర్ శ్రీనివాసులు, అరగుండు బాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. 11వ వార్డు సచివాలయంలో కౌన్సిలర్ లొక్కు రమేష్ జెండాను ఆవిష్కరించగా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్ప్రింగ్‌బోర్డు పాఠశాలలో ఘనంగా గణతంత్రదినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు జాతీయ పతాకాలతో దేశభక్తి గీతాలు ఆలరించారు. వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు కరస్పాండెంట్ జేవీ.నారాయణ అందజేశారు. నారాయణ పాఠశాల విద్యార్థులు పట్టణంలో జాతీయ జెండాను ప్రదర్శించారు. గ్రామాల్లోని గ్రామపంచాయతీలు, సచివాలయాల వద్ద ఆయా సర్పంచ్‌లు, కార్యదర్శులు జెండాలను ఎగురవేశారు. పెద్దపోస్టాఫీసు వద్ద ఉన్న మాజీ సైనికుల కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో బీజేపీ నాయకులు ఏ.ఉదయ్‌శంకర్, కొప్పుల నరసింహులు, భవనాశి వెంకటరామాంజనేయులు, మాజీ సైనిక ఉద్యోగులు పాల్గొన్నారు.







కలెక్టర్ నుంచి ఉత్తమ అవార్డు అందుకుంటున్న డీఈ సుబ్బారెడ్డి, త్రిపురాంతకంలో అవార్డు అందుకుంటున్న వెంకటేశ్వర్లు, కంభంలో జెండా ఎగురవేస్తున్న సీఐ , గిద్దలూరులో జెండాకు సెల్యూట్ చేస్తున్న సీఐ సురేష్, పొదిలిలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

క్రైం సమాచారం

పాండురంగారెడ్డి నగర్‌లో చోరీ



తలుపులు తెరిచి ఉన్న బీరువా

గిద్దలూరు టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పాండురంగారెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న రావూరి మల్లికార్జున్ (జర్నలిస్టు) (ఆంధ్రజ్యోతి కాదు) అనే వ్యక్తి ఇంట్లో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. రూ.5వేల నగదు, వెండి వస్తువులు, టీవీ చోరీకి గురైంది. మల్లికార్జున కుటుంబసభ్యులు ఊరికి వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని విషయం గుర్తించిన దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఊరి నుండి వచ్చిన మల్లికార్జున పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అర్బన్ సీఐ కె.సురేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అమలుకాని మాంసం విక్రయాల నిషేధం



మార్కెట్‌లో చేపలు విక్రయిస్తున్న మహిళలు

మార్కాపురం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం, గాంధీ జయంతి, స్వాతంత్ర్య దినోత్సవాల రోజున మాసం, మద్యం విక్రయించడం నిషిద్ధం. కానీ మార్కాపురం చేపల మార్కెట్‌కు మాత్రం ఈ నిబంధన మినహాయింపు ఉన్నట్లు ఉంది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని చికెన్, మటన్ మార్కెట్‌లు పూర్తిగా మూతపడ్డాయి. అయితే స్థానిక కంభం రోడ్డులోని చేపల మార్కెట్‌లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు చేపల విక్రయాలు యథేచ్ఛగా జరిగాయి. సమీపంలోనే అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల-, అధికారులు, పాలకులు నిత్యం తిరిగే రహదారే అయినా నిషేధముందన్న భయంకూడా లేకుండా విక్రయాలు చేయడం విమర్శలకు తావిస్తోంది. మున్సిపాలిటీ పారిశుధ్య విభాగం అధికారుల పర్యవేక్షణా లోపంతోనే చేపల విక్రయదారులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.

విచ్చలవిడిగా అమ్మకం

గిద్దలూరుటౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాంసం విక్రమాలు చేయవద్దంటూ ముందు రోజు నుంచే మున్సిపల్ అధికారులు మైకుల ద్వారా తెలియజేశారు. సోషల్ మీడియాలో ప్రకటనలు సైతం చేశారు. అయినప్పటికీ ఆ ప్రకటనలు అమలుకు నోచుకోలేదు. షాపులు మూత వేసినప్పటికీ దొడ్డిదారిన మాంసాన్ని విక్రయించారు. పాములపల్లె గేటు సమీపంలో మాంసం విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తుండడంతో మున్సిపల్ అధికారులు ఆప్రాంతానికి చేరడంతో విక్రయాలను నిలిపివేసినట్లు తెలిసింది.

మద్యం అక్రమంగా అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

● 10 సీసాలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో ఎక్సైజ్ అధికారులు

మార్కాపురం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా మద్యం అమ్ముతున్న ఓ వ్యక్తిని ఎక్సైజ్ అధికారులు శనివారం రాత్రి అరెస్ట్ చేశారు. అతని వద్ద ఉన్న మొత్తం 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. మార్కాపురం ఎక్సైజ్ సీఐ ఎం.వెంకటరెడ్డి కథనం మేరకు స్థానిక కోనేటి బజార్‌కు చెందిన పెరుమాళ్ల సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు ఒంగోలుకు చెందిన ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ నరహరి స్థానిక ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న స్థానిక సిబ్బంది మెయిన్ బజార్‌లోని పెరుమాళ్ల సుబ్రహ్మణ్యం దుకాణంలో సోదాలు చేశారు. దీంతో మూడు మద్యం సీసాలు దొరికాయి. అనుమానంతో కోనేటి వీధిలోని ఆయన ఇంటిలో కూడా సోదాలు నిర్వహించారు. మరో ఏడు మద్యం సీసాలు వెలుగు చూశాయి. అక్రమంగా మద్యం సీసాలు కలిగి ఉన్న సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరెడ్డి మాట్లాడుతూ అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ నరహరి, ఎస్సై గోపికృష్ణ, స్టేషన్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

అలుగు, పంట కాలువల అభివృద్ధికి శ్రీకారం



పనులను ప్రారంభిస్తున్న నీటి సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి

మార్కాపురం, జనవరి 26(ఆంధ్రజ్యోతి): మార్కాపురం చెరువు అలుగు, పంట కాలువల అభివృద్ధి పనులకు ఆదివారం ఇరిగేషన్ అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ నెల 24, 25 తేదీల్లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి 1, 4వ వార్డుల్లో పర్యటించారు. రెండువార్డుల పరిధిలోని ఎక్కువ మంది ప్రజలు అలుగు, పంట కాలువల దుస్థితి గురంచి ఎమ్మెల్యేకు తెలియజేశారు. ముఖ్యంగా అలుగు, పంట కాలువల్లోకి మురుగు నీరు చేరడంతో దోమల ఉధృతి ఎక్కువై తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. ప్రస్తుతం నిధులు అందుబాటులో లేవని ఇప్పటికే ఆర్‌ఆర్‌ఆర్ పథకంలో భాగంగా రూ.18 కోట్లతో చెరువు సమగ్రాభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా అలుగు, పంట కాలువలను శుభ్రం చేయాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి వారికి సూచించారు. దీంతో ఇరిగేషన్ అధికారుల అనుమతి మేరకు ఆదివారం వాటిని శుభ్రం చేసే పనులకు శ్రీకారం చుట్టారు. మార్కాపురం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్య క్షులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కందుల రామిరెడ్డిలు పనులను ప్రారంభించారు. సుమారు 3 కిలోమీటర్ల మేర ఉన్న పంట కాలువను శుభ్రం చేయనున్నట్లు వాళ్ల తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు మాజీ సభ్యులు మాలపాటి వెంకటరెడ్డి, నీటి సంఘం ఉపాధ్యక్షులు రుద్రపు శ్రీనివాసులు, టీసీ సభ్యులు చిట్యాల చంద్ర శేఖర్‌రెడ్డి, సీతా రామిరెడ్డి, మేడిద రంగస్వామి, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

పశువులు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం



బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న నిషాకుమారి

కంభం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నల్లమల అటవీశాఖ పరిధిలోని అర్థవీడు మండలంలో పెద్దపులి దాడిలో పలు పశువులు మృతి చెందగా, వాటి యజమానులకు గిద్దలూరు డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ అధికారి నిషా కుమారి రూ.1.40 లక్షల చెక్కును పంపిణీ చేశారు. ఆ మేరకు అటవీశాఖ అధికారి రంగారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్థవీడు మండలం వెలగలపాయ గ్రామానికి చెందిన ఎం.ఆనందరావుకు రూ.30వేలు, అచ్చంపేటకు చెందిన ఆర్.పాపారాయుడుకు రూ.45 వేలు, నల్లబోతుల పుల్లయ్యకు రూ.35వేలు, బొల్లుపల్లికి చెందిన బత్తిని రమణమ్మకు రూ.30వేలు మొత్తం రూ.1.40 లక్షలు నష్టపరిహారం కింద పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అటవీక్షేత్ర అధికారి మధుప్రియాంక, బీట్ అధికారులు షేక్ అబ్దుల్ గఫార్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు



బోడపాడు గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న, విద్యార్థులు

మార్కాపురం రూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి). మండలంలోని బోడపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం గణతంత్ర ధినోత్సవ వేడుకలు ఉపాధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సురేఖ, గ్రామటీడీపీ నాయకులు బొగ్గు శేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులతో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు, 'భారతమాతాకీ జై, స్వాతంత్ర సమర యోదులకు జై' అంటూ నినాదాలు చేశారు. గ్రామంలోని వీధులలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల భరతమాత, అల్లూరి సీతారామరాజు, ఛత్రపతి శివాజీ, ఝాన్సీ లక్ష్మీ భాయి, కట్ట బ్రహ్మన్న, సుభాష్ చంద్ర బోస్, సైనికుల వేషధారణలతో దేశభక్తి గేయాలకు నృత్యం చేసి అందరిని అలరించారు. కార్యక్రమానికి టీడీపీ నియోజకవర్గ నాయ కుడు, కందుల రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు దేశభక్తి స్ఫూర్తిని ముందుకు తీసుకుపోవడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయుడు శ్రీని వాసులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోరకు తాను అన్ని విధాల సహరిస్తానన్నారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ రంగ నాయకులు, ఉపాధ్యాయులు హను మంతరావు, షఫి, టీడీపీ నాయకులు డీలర్ గంగిరెడ్డి రామకృష్ణారెడ్డి, చైతన్యరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

ఎర్రగొండపాలెం రూరల్ జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : 76వ గణతంత్ర దినోత్స వేడుకలు మండలం వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ వైద్య శాలలో సూపరింటెండెంట్ దేవర యాధిద్య ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ పాల్గొని జెండా వందనం చేశారు. అలాగే తహసీల్దారు కార్యలయంలో తహసీల్దారు కె బాల కిషోర్, మండల పరిషత్ కార్యలయంలో ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్ జెండా వందనం చేశారు.

ఎర్రగొండపాలెం రూరల్ : ఉద్యోగంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను స్థానిక సీఐ సిహెచ్ ప్రభాకరరావు, తహసీల్దారు కార్యలయంలో సినీయర్ అసిస్టెంట్ గోపాలుని లక్ష్మీ ప్రసాద్‌లకు కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతులు మీదుగా అవార్డులు అందుకున్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన గణతంత్రదినోత్సవ వేడుకల్లో ఈ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖల సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు.

30 నుంచి క్రికెట్ టోర్నమెంట్

గిద్దలూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రాచర్ల మండలం అనుమలవీడులో జీవనమూర్తిస్వామి ఉరుసు మహోత్సవం సందర్భంగా ఈ నెల 30 నుంచి టెన్నీస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ జిల్లాస్థాయిలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రథమ బహుమతిగా రూ.30వేలు, ద్వితీయ బహుమతిగా రూ.20వేలు, తృతీయ బహుమతిగా రూ.10వేలు ట్రోఫీలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రూ.500 ఎంట్రీ ఫీజును ఈ నెల 29వ తేదీలోగా చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 7997799069, 6303930853 నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీలకు గిద్దలూరు వాసి ఎంపిక



చిలకల అమరనాథ్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా అండర్-23 బాస్కెట్ బాల్ జట్టుకు గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామానికి చెందిన చిలకల అమర్‌నాథ్‌రెడ్డి ఎంపిక య్యారు. ఎంపికైన జట్టు ఈ నెల 28 నుంచి జరిగే మొట్టమొదటి అండర్-23 రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననుంది. విజయవాడలో ఈ పోటీలు జరుగనున్నాయి. జట్టుకు ఎంపికైన అమరనాథ్‌రెడ్డిని పలువురు అభినందించారు.

అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



విశేష అలంకరణలో అమ్మవారు

కంభం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కంభంలో వెలసిన శ్రీ కోటా సత్యమాంబ దేవికి భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. కంభం, బేస్తవార పేట, అర్ధవీడు మండలాల నుంచి ప్రతి ఆదివారం, పండుగల సమయాలలో భక్తులు బోనాలు, ఎడ్లబండ్లలో తరలి వచ్చి మొక్కులు తీర్చుకుంటుంటారు. నూతన వాహనాలను సైతం అమ్మవారి ఎదుట పూజలు చేయించుకుంటున్నారు. ఆదివారం రోజు సెలవు కావడంతో భక్తులు విరివిగా పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

త్రిపురాంతకం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలం కేంద్రం సమీపంలో లేళ్లపల్లి రోడ్డులోని కొండ వద్ద పేకాట ఆడుతున్న ఎడుగురిని ఎస్సై శివబసవ రాజు ఆదివారం అరెస్టు చేశారు. వీరి నుంచి రూ. 50,750 నగదును స్వాధీనం చేసుకున్నారు.

బైండోవర్ కేసు నమోదు

ఎర్రగొండపాలెం రూరల్ జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో రీసర్వే చేస్తున్న సర్వేయర్ రాజు తమ భూముల కొలతల విషయంలో తప్పుల రికార్డులు నమోదు చేస్తున్నారన్న విషయాన్ని టీడీపీ నాయకులు కొత్త భాస్కర్ అనే వ్యక్తి ప్రశ్నించారు. ఈ విషయంలో శనివారం ఇరువురు మధ్య ఘర్షణ చోటుచేసుకొంది. దీంతో భాస్కర్ సోదరుడు వరప్రసాద్ ఆదివారం పోలీసు స్టేషన్‌లో సర్వేయర్‌పై ఫిర్యాదు చేశాడు. తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని భాస్కర్‌పై గంగాపాలెం సర్వేయర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇరువురు ఫిర్యాదు చేసుకోవడంతో బైండవర్ చేసినట్లు ఎస్సై పి.చౌడయ్య తెలిపారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల ఆనందోత్సవాలు



కేకు కట్ చేస్తున్న నాయకులు

సంతనూతలపాడు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద క్రిష్ణమాదిగకు కేంద్రప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం సంతనూతలపాడు క్రిసియన్‌పాలెంలో వేడుకలు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కేక్ కట్ చేసి ఆనందో త్సవాలు పంచుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బుడంగుంట విజయలక్ష్మి, నాయకులు అట్లూరి అశోక్, పాలపర్తి రవికుమార్, పాలపర్తి శ్రీను, అట్లూరి బిక్షాలు, వంకాయలపాటి కోటేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అవీ..ఇవీ



భక్తులకు అరటి ఆకుల్లో భోజనాలు వడ్డిస్తున్న ఈవో

భక్తులకు అన్నదానం

పామూరు (సీఎస్‌పురం), జనవరి 26(ఆంధ్రజ్యోతి) : మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం పూజలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అరటిఆకుల్లో అన్నదానం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు మూలవిరాట్‌కు అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన రాజగోపురం నుంచి స్వామివార్లకు మంగళ వాయిద్యాలతో మహా నైవేద్యాన్ని సమర్పించి భక్తులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గోశాలలోని గోవులకు పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



అయోధ్యనగర్ - ఈదర మధ్య
దెబ్బతిన్న బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎన్ఎస్‌పీ అధికారులు

సాగర్ కాలువల పరిశీలన

● ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

ముండ్లమూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మోదేపల్లి మేజరు కాలువలపె శిథిలావస్థకు చేరిన బ్రిడ్జీలు, కల్వర్టులను ముండ్లమూరు ఎన్ఎస్‌పీ డీఈ పూర్ణచందు, డీసీ చైర్మన్ కంచుమాటి శ్రీనివాసరావు, సిబ్బంది ఆదివారం పరిశీలించారు. ఇటీవల ఆంధ్రజ్యోతిలో 'శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి కల్వర్టు, పొంచి ఉన్న ప్రమాదం' అనే శీర్షికన కథనం ప్రచురించింది. దీంతో స్పందించిన అధికారులు ముందుగా అయోధ్య నగర్, ఈదర మధ్య సాగర్ కాలువపై శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిని పరిశీలించారు. అనంతరం వేముల, గాంధీ నగర్, శంకరాపురం వద్ద ఉన్న కల్వర్టులను పరిశీలించారు. కింది స్థాయి సిబ్బందికి నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. త్వరలోనే ఎస్ఈ దృష్టికి తీసుకు వెళ్లి నిధులు మంజూరు చేయిస్తామని డీఈ తెలిపారు. ఆయన వెంట వర్క్ ఇన్‌స్పెక్టర్లు, లస్కర్లు, వివిధ గ్రామాల రైతులు ఉన్నారు.



విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను
అందజేస్తున్న రాస్తా వెంకయ్య ట్రస్ట్ ప్రతినిధులు

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

పీసీపల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్డెపాలెం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు రాస్తా వెంకయ్య మెమోరియల్ తరపున ఉచిత నోట్‌బుక్స్ పెన్నులు, ప్యాడ్‌లను ఆదివారం పంపిణీ చేశారు.76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి బండారు నారాయణ సుమారు 7,000రూపాయల విలువ గల నోట్‌బుక్స్‌ను 40మంది విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా రాస్తా ట్రస్ట్ ప్రతినిధి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు ఏ అవసరం వచ్చినా తమ ట్రస్ట్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. జనసేన మండలపార్టీ అధ్యక్షుడు బండారు రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీను , విద్యార్థినీ విద్యార్థులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

పామూరు, మండలంలోని గోపాలపురం ఎస్సీ పాఠశాలలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు ఆటల పోటీల్లోప్రతిభ కనపరిచిన వారికి పామూరు పాత చెరువు నీటి సంఘం అధ్యక్షుడు పాలపర్తి రమణయ్య, రియల్టర్ అంచూరి వెంకటరెడ్డి, అబ్బారెడ్డి రాజాలు బహుమతులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మెడబలిమి మునలయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరుణించమ్మా.. గంగమ్మ తల్లీ

తాళ్లూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గుంటిగంగ సన్నిధిలోని గుంటి గంగాభవానీతల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మ తల్లిపై భక్తితో దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పొంగళ్లు పెట్టి కరుణించమ్మ గంగమ్మ తల్లి అంటూ వేడుకున్నారు. తాళ్లూరు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. చల్లంగా చూడమ్మ గంగమ్మ తల్లీ అంటూ వేడుకున్నారు. పలువురు వాహనదారులు వాహనపూజలు చేయించారు. ఈకార్యక్రమంలో ఈవో వాసు, ఆలయకమిటీచైర్మన్ కొసనా గురుబ్రహ్మం, దేవదాయశాఖ ఆర్‌ఏ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



విశేష అలంకారంలో గంగమ్మ తల్లి

ఈ మలుపులు ప్రమాదాలకు పిలుపులు

మూడు కిలో మీటర్ల దూరంలో పది వంకరలు

ముండ్లమూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తూర్పుకంభంపాడు గ్రామానికి వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారిపై పలు ప్రమాదకర మలుపులు ఉన్నాయి. ఈ రహదారిపై వాహన చోదకులు వేగంగా వెళ్లి మలుపుల వద్ద వాహనాలు అదుపు కాక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.



నూజెండ్లపల్లి నుంచి తూర్పుకంభంపాడు వెళ్లే ప్రధాన రహదారి పై ప్రమాదకర మలుపు



కంభంపాడు గ్రామ సమీపంలో ప్రమాదకరమైన మలుపు

నూజెండ్లపల్లి నుంచి తూర్పుకంభంపాడు మూడు కిలో మీటర్ల దూరం ఉంది. ఐతే ఈ రహదారిపై పది ప్రమాదకర మలుపులు ఉన్నాయి. రెండు సంవత్సరాల క్రితం పంచాయతీ రాజ్ రహదారిని ఆర్‌అండ్‌బీ రోడ్డుగా మార్చి తారు రోడ్డుగా వేశారు. అయితే గ్రామానికి దగ్గరలోనే మూల మలుపులు ఎక్కువగా ఉన్నాయి. దీంతో వాహన చోదకులు వేగంగా వచ్చి ప్రమాదాలు బారిన పడుతున్నారు. ఏడాది క్రితం ద్విచక్ర వాహన చోదకుడు కంభంపాడు వెళ్తూ మూల మలుపు వద్ద పడి మృతి చెందాడు. అనేక మంది క్షత గాత్రులయ్యారు. సహజంగా ఒక రహదారిపై రెండు మూడు మలుపులు ఉండటం సహజం. కానీ కంభంపాడు రోడ్డు మాత్రం వంద గజాలు, రెండు వంద గజాలకు మలుపులు ఉన్నాయి. మూడు కిలో మీటర్లు దూరం ఉన్న ఆర్‌అండ్‌బీ రహదారికి ఇరువైపులా రైతులు, సుబాబులు, జామాయిల్ తోటలు సాగు చేశారు. అవి పెరిగి రహదారి మీదకు రావటంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలకు మలుపుల రహదారి కన్పించడం లేదు. తీరా దగ్గరకు వస్తే గాని మలుపు ఉన్న సంగతి తెలియడం లేదు. సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులు కనీసం మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయటంలో కూడా తాత్సారం చేస్తున్నారు. రాత్రుల సమయాల్లోనైతే గ్రామానికి వచ్చే కొత్త వ్యక్తులు వేగంగా మలుపుల వద్ద పడిపోతున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

మలుపులో చిల్లచెట్లు



గంగదేవిపల్లి మలుపు వద్ద పెరిగిన చిల్లచెట్లు

దొనకొండ : రహదారిపై ప్రయాణం సాఫీగా సాగాలి. ఏ ఇబ్బంది లేకుండా గమ్యస్థానానికి చేరుకోవాలి. ప్రతి ఒక్కరూ కోరుకునేది ఇదే. అలాంటిది దొనకొండ నుంచి దర్శి వెళ్లే ప్రధాన రహదారిలో గంగదేవిపల్లి గ్రామం వద్ద మలుపు ప్రమాదానికి కేంద్రంగా ఉంది. గంగదేవిపల్లి గ్రామ మలుపు వద్ద రోడ్డుకు ఇరువైపులా చిల్లచెట్లు పెరిగి ఉండటం, మరోవైపు గుంత ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కనిపించడం లేదు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రహదారిపై నిత్యం అధికసంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. సంబంధిత అధికారులు స్పందించి రహదారి మలుపు వద్ద పెరిగిన చిల్లచెట్లు తొలగించి గుంతలు పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

మహనీయుల త్యాగాలు మరువలేనివి

గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన మహనీయులు త్యాగాలను భారత పౌరులు, ప్రజలు మరువరాదని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తొలుత స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో ఆదివారం జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గార్లపేట రోడ్డులోని మోడల్ స్కూల్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వమానవ సౌభ్రాతృత్వం కోసం ప్రతి భారతీయుడు పాటుపడాలన్నారు. జాతి కోసం, దేశం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుల ఆశయాలను నెరవేర్చే దిశగా యువత ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.



మోడల్‌స్కూల్‌లో జాతీయగీతం ఆలపించి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర, స్కూల్ ప్రిన్సిపాల్, విద్యార్థులు

మోడల్‌స్కూల్ అభివృద్ధే ప్రధాన అజెండా

మోడల్‌స్కూల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర పేర్కొన్నారు. ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు సిమెంట్ రోడ్డు ఏర్పాటు, బాలుర హాస్టల్ ఏర్పాటు చేస్తామన్నారు. ఒక బస్సును కొని విద్యార్థులు వచ్చి, వెళ్లేందుకు వీలుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మోడల్‌స్కూల్లో ఎలాంటి చిన్న సమస్యనైనా తమ దృష్టికి తీసుకు రావాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. మధ్యాహ్న భోజనం సరిగా లేదని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు పోయారు. సన్న బియ్యం వండించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇవ్వగా విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమణయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఎగురవేస్తున్న
దర్శి సీనియర్ సివిల్ న్యాయాధికారి శివశంకర్‌రెడ్డి

భారతజాతి ఔన్నత్యాన్ని చాటాలి

కనిగిరి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : భారతజాతి ఔన్నత్యం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం ఆర్డీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి జెండావందనం చేశారు. రెవెన్యూ కార్యాలయం అధికారులు, డీటీ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికిషోర్, మున్సిపల్ కార్యాల యంలో, డీఎస్పీ కార్యాలయంలో, సీఐ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లు, అటవీశాఖ కార్యాలయంలో జాతీయ జెండాలను ఎగురవేశారు

దర్శిలో

దర్శి : మండలంలో గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్థానిక కోర్టు ఆవరణలో, బాష్యం పాఠశాల ఆవరణలో సీనియర్ సివిల్ న్యాయాధికారి ఎస్. శివశంకర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయ ఆవరణలో డీఎస్పీ బి. లక్ష్మీనారాయణ, స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ ఎం. శ్రావణ్‌కుమార్ జాతీయ జెండాలను ఎగురవేశారు అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

పామూరులో

పామూరు : గణతంత్ర వేడుకలను మండలంలోని పలు ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయ, పాఠశాలల్లో ఆదివారం ఘనంగా జరిగాయి. పామూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాగమ్మ, టీడీపీ నాయకులు టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు , యారవ శ్రీను, పట్టణ అధ్యక్షుడు షేక్ ఖాజారహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

దొనకొండలో..

దొనకొండ : తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీదేవి, పోలీస్‌స్టేషన్ వద్ద హెడ్ కానిస్టేబుల్ రంగనాయకులు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద ప్రిన్సిపల్ కె. ధనుమణి జాతీయపతాకాలను ఆవిష్కరించారు.

తాళ్లూరులో

తాళ్లూరు : తాళ్లూరులోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో హనుమంతరావు,తహసీల్దార్ కార్యాలయం తహసీల్దార్ ఇమ్మానియేల్‌రాజు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐఎస్.మల్లిఖార్జునరావు,వైద్యశాల వద్ద డాక్టర్ ఖాదర్ మస్తాన్‌బీ మువ్వన్నెల పతాకాలను ఎగురవేశారు.

ముండ్లమూరులో

ముండ్లమూరు: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద 76వ గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఇన్‌చార్జ్ ఎంపీడీవో జనార్దన్ , స్థానిక పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ నాగరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి వెంకటేశ్వరరెడ్డి, జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం మాధవిలత, కేజీబీవీ పాఠశాల వద్ద ప్రత్యేక అధికారి సునీత జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

కురిచేడులో

కురిచేడు : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రజనీ కుమారి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సతీష్ బాబు, పోలీస్ స్టేషన్‌లో రైటర్ శ్రీనివాస రావు, పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి చాంద్‌బి, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా శాఖల అధికారుల, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాలను ఎగురవేశారు.



పామూరు పంచాయతీలో జాతీయ జెండాను
ఆవిష్కరిస్తున్న సర్పంచ్ రాగమ్మ, టీడీపీ శ్రేణులు

పీసీపల్లిలో

పీసీపల్లి గణతంత్ర వేడుకలను ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో సీహెచ్ ఉష, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జపన్య, పోలీసుస్టేషన్‌లో ఎస్సై జి.కోటయ్య, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్.మంజుల జాతీయజెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు.

రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ జన్మదిన వేడుకలు

తాళ్లూరు, జనవరి26 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర గ్రంథాలయసంస్థ చైర్మన్, టీడీపీ కార్యదర్శి గోనుగుంట కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు గుంటిగంగలోని తేజా వృద్ధాశ్రమం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ యువనేత యర్రగొర్ల అంజిబాబు ఆ ధ్వర్యంలో గోనుగుంట బర్త్‌డే కేక్ కట్ చేసి వృద్ధులకు స్వీట్లు పంచిపెట్టారు. టీడీపీ బీసీ సెల్ మండల నేత పిన్నిక రమేష్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, దివ్యాంగుడైన గోనుగుంట విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమంకోసం, పెన్షన్ పెంపునకు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరాంజి,నాగరాజు, అంకయ్య, ఆశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ్ దివస్

కురిచేడు, జనవరి 26(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కురిచేడు ఎస్సీ కాలనీలో సంవిధాన్ గౌరవ్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు జేష్టది ఆంజనేయులు మాట్లాడుతూ తమ పార్టీ ఎస్సీలను గౌరవిస్తున్నదని, వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం ఎస్సీ కాలనీలోని కోటి గృహంలో అందరూ కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణ రెడ్డి, దర్శి నియోజక వర్గ కన్వీనర్ మాదపాకుల శ్రీనివాసులు, కురిచేడు మండల అధ్యక్షులు కురంగి నాగేశ్వర రావు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కోటి కుటుంబ సభ్యులు, ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

ముండ్లమూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు పోలేరమ్మ దేవాలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పొంగళ్లు పెట్టుకొని నైవేద్యాన్ని సమర్పించారు. ముండ్లమూరు, పోలవరం, బొప్పూడివారిపాలెం, నూజెండ్లపల్లి, పసుపుగల్లు, కెల్లంపల్లి, భట్లపల్లి, తూర్పుకంభంపాడు, ఈదర గ్రామాల్లో ఉన్న పోలేరమ్మ అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు.

ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



కంటి పరీక్షలు చేస్తున్న శంకర ఆసుపత్రి వైద్యురాలు నీతా

కనిగిరి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో జనని చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి సహకారంతో స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కంటి వైద్య శిబిరంలో 93 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 55మంది కంటి ఆపరేషన్లుకు అర్హులుగా శంకర కంటి ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. వారిలో ఆదివారం 36మందిని ప్రత్యేక వాహనంలో గుంటూరు శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. రెండవ విడతగా మరో 19 మందిని మంగళవారం తరలించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. వైద్య పరీక్షలు నిర్వహించిన వారిలో డాక్టర్ నీతా, వైద్య సిబ్బంది ఉన్నారు. టీడీపీ నాయకులు జంషీర్ అహ్మద్, షరీఫ్, సుధీర్, తెలుగు మహిళలు వలంటీర్లుగా కంటి సంబంద బాధితులకు సేవలందించారు. కంటి పరీక్షల కోసం వచ్చిన వారికి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి భోజన ఏర్పాటు చేయించారు.

నేరాల అడ్డుకట్టకు ప్రత్యేక చర్యలు

● డీఎస్పీ లక్ష్మీనారాయణ



పోలీసు స్టేషన్‌లో రికార్డులను
పరిశీలిస్తున్న డీఎస్పీ లక్ష్మీనారాయణ

ముండ్లమూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలో నేరాల అడ్డుకట్టకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, రోజూ వాహనాలు తనిఖీ చేయటంతో పాటు గ్రామాలపై నిఘా ఉంచాలని దర్శి డీఎస్పీ బీలక్ష్మీనారాయణ ఆదేశించారు.ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌ను ఆయన సందర్శించారు. పలు కేసులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా దృష్టి సారించాలన్నారు. రోజూ వాహనాలు తనిఖీ చేయటం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గి పోతాయన్నారు. వాహన చోదకుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించటంతో పాటు పత్రాలు కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే వాహనం మూడు సార్లు పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేయాలన్నారు. మద్యం తాగి వాహనాలను నడపటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అలాంటి వారిని గుర్తించాలన్నారు. ఇటీవల మిరప కాయల కోతకు కూలీలు ఎక్కువ మందిని తీసుకు వెళ్తున్నారని, పరిమితికి మించి ఎక్కించు కోకుండా చూడాలని సూచించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవటం వల్ల నేరస్థులను సులువుగా గుర్తించటం జరుగుతుందన్నారు. పెండింగ్ కేసులను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ వై. నాగరాజు పాల్గొన్నారు.



కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్ చేతులమీదుగా ఉత్తమ అవార్డులు అందుకుంటున్న దర్శి తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, సీఐ రామారావు, ముండ్లమూరు డీటీ శ్రీకాంత్,దొనకొండ ఈఎన్‌టీ వెలుగొండయ్య, పామూరు హోంగార్డు రమణయ్య

పలువురు అధికారులకు ఉత్తమ అవార్డులు

దర్శి, జనవరి 26(ఆంధ్రజ్యోతి): దర్శిలో పనిచేస్తున్న పలు శాఖల అధికారులకు ఉత్తమ అవార్డులు లభించాయి. దర్శి తహసీల్దార్ ఎం. శ్రావణ్‌కుమార్ రెవెన్యూ కార్యకలాపాలు, ఎలక్ట్రోరల్ నిర్వాహణలో వేగవంతంగా పనులు చేసినందుకు ఉత్తమ అవార్డు లభించింది. శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకు సీఐ వై. రామారావుకు, పక్కా గృహల నిర్మాణంలో ప్రతిభ కనబర్చిన గృహ నిర్మాణ శాఖ డీఈ నిరీక్షన్‌రావుకు, రోడ్డు ప్రమాదాలను నియంత్రించటంలో దర్శి మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌కు ఉత్తమ అవార్డులు లభించాయి. వీరంతా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్ నుంచి ఆదివారం ఉత్తమ అవార్డులు అందుకున్నారు.

డీటీకి ఉత్తమ అధికారి అవార్డు

ముండ్లమూరు : మండల డిప్యూటీ తహసీల్దార్ రావూరి శ్రీకాంత్ ఉత్తమ అధికారి అవార్డుకు ఎంపిక కావటంతో ఆదివారం జిల్లా పోలీసు పరెడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్ నుంచి ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రం అందుకుటున్నారు. అలాగే మండల ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ హనుమాన్ బాబు ఉత్తమ అధికారి అవార్డును అందుకున్నారు.

ఉత్తమ ఈఎంటీగా అవార్డు అందుకున్న వెలుగొండయ్య

దొనకొండ : స్థానిక 108 వాహనంలో ఈఎంటీగా పనిచేస్తున్న పి. వెలుగొండయ్య ఉత్తమ ఈఎంటీ అవార్డును అందకున్నారు. ప్రమాదాలకు గురైన బాధితులకు బాధ్యతగా అందించిన సేవలను గుర్తించి వెలుగొండయ్యకు గణతంత్రదినోత్సవం సందర్భంగా కలెక్టర్ నుంచి ఉత్తమ అవార్డు అందుకున్నారు.

ఉత్తమ సిబ్బందికి ప్రశంసాపత్రాలు


పామూరు : పామూరు పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న రమణయ్య, పామూరు పట్టణ విద్యుత్ లైన్‌మన్‌గా సేవలు అందించిన కాలేషా లు ప్రశంసాపత్రాలను అందుకొన్నారు.

సేవా పురస్కారాలు

కనిగిరి : కనిగిరి ఎక్సైజ్ సీఐ భాస్కరరావు ఆదివారం మంగళగిరిలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్‌కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్‌శర్మల నుంచి సేవా పురస్కారాన్ని అందుకున్నారు. అలాగే బంగారు బాల్యం మిషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కనిగిరి డీఎల్‌డీవో శ్రీనివాసరెడ్డి కలెక్టర్ తమీమ్ అన్సారియా నుంచి ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. డీఆర్‌డీఏ ఏపీఎం అశోక్, సీఎస్‌పురం సీసీ సుబ్రమణ్యం, పీసీపల్లికి చెందిన అళహరి గీతమ్మలు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో ప్రతిభ కనపరచిన మోడీ శ్రీకాంత్ జేసీ గోపాలకృష్ణ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు.

క్రైం సమాచారం

పిచ్చికుక్క దాడిలో నలుగురికి గాయాలు



పిచ్చికుక్క దాడిలో
గాయపడిన కోటయ్య

కురిచేడు, జనవరి 26(ఆంధ్రజ్యోతి): పిచ్చి కుక్క దాడిలో నలుగురు గాయాల పాలయ్యారు. కురిచేడు పాత పోలీస్ స్టేషన్ వద్ద పిచ్చికుక్క తిరుగుతూ అక్కడ ఉన్న నలుగురిని విచక్షణా రహితంగా కరిచింది. వారంతా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లగా ఇంజక్షన్లు అందుబాటులో లేవు. దీంతో వారంతా గుంటూరు జీజీహెచ్‌కు పరుగులు పెట్టారు.

యథేచ్ఛగా మద్యం, మాంసం విక్రయాలు

గణతంత్ర దినోత్సవం రోజున మద్యం, మాంసం విక్రయాలు యథేచ్ఛగా జరిగాయి. నిషేధం గురించి పంచాయతీ అధికారులు ఎటువంటి ప్రకటనలు కానీ, దండోరా కానీ వేయించకపోవడంతో ఆదివారం మాంసం విక్రయాలు నిర్వహించారు. దర్శి ఎక్సైజ్ పోలీసులు కురిచేడులో దాడులు చేసి నరసింహులు అనే వ్యక్తి వద్ద 9 మద్యం బాటిళ్ల పట్టుకుని కేసు నమోదు చేశారు.





జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ వెంకటమురళి, ఎస్పీ తుషార్ డూడీ

విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి

- 88,000 మందికి సీసీఆర్‌సీ కార్డుల పంపిణీ
- 2027కి జిల్లాలోని అన్ని ఇళ్లకి తాగునీటి కుళాయిలు
- 51,000 ఎంటీ ధాన్యం కొనుగోలు.. రూ.117 కోట్ల జమ
- గణతంత్ర దినోత్సవంలో కలెక్టర్ వెంకటమురళి సందేశం
- ఆకట్టుకున్న డ్రోన్ విన్యాసాలు, శకటాలు, చిన్నారుల ప్రదర్శనలు



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటమురళి



ప్రథమ స్థానంలో నిలిచిన విద్యాశాఖ శకటం



(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథాన నడపడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. స్థానిక పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం గణతంత్ర దినోత్సవం అట్టహాసంగా జరిగింది. జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్ పోలీసు, ఎన్‌సీసీ, స్కౌట్స్ క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ప్రసంగిస్తూ ప్రభుత్వ లక్ష్యాలతో పాటు ఇప్పటి వరకు సాధించిన పురోగతిని ఆయన వివరించారు. జిల్లాలో 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు 5,436 క్వింటాళ్ల విత్తనాలను రాయితీపై రైతులకు అందించామన్నారు. కౌలు రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా రికార్డుస్థాయిలో 88,000 మందికి సీసీఆర్‌సీ కార్డులు ఇచ్చామన్నారు. కాల్వల్లో పూడికతీతల కోసం 107 పనులకు రూ.7.61 కోట్లు కేటాయించామన్నారు. మనబడి-మన భవిష్యత్ రెండో దశలో ఎంపిక చేసిన 541 పాఠశాలల్లో పనులకు రూ.190 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా 2027 నాటికి జిల్లాలోని అన్ని ఇళ్లకి తాగునీటి కుళాయిల సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని 150 రైతు సేవా కేంద్రాల ద్వారా 8,050 మంది రైతుల వద్ద నుంచి 51,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 117 కోట్ల నగదును వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. అర్హులైన పేదలందరికీ పక్కా ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు

మురిసిన మువ్వెన్నలు

చిన్నారుల చేతుల్లో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడుతుంగా గణతంత్ర వేడుకలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా జరిగాయి. వేడుకలు జరుగుతున్న ప్రాంగణంలో డ్రోన్ ద్వారా గగనతలంలో జాతీయ పతాకం ఎగిరేలా అధికారులు చేసిన ఏర్పాట్లు అబ్బురపరిచాయి. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. టైగర్ జాగిలం అతిథికి గౌరవ వందనం సమర్పించి బొకే ఇవ్వడంతో పాటు చెమట వాసన ద్వారా కర్చీఫ్ కనిపెట్టిన విధానం ఆహూతులను మంత్రముగ్ధులను చేసింది. హార్డిల్ జంప్, ఫైర్ జంప్ విన్యాసాలు, బిట్టు జాగిలం పేలుడు పదార్థాలు ఉంచిన బాక్స్‌ను గుర్తించడం పోలీసు జాగిలాల ప్రతిభకు అద్దం పట్టింది. స్వాతంత్ర్య సమరయోధుల వారసులను కలెక్టర్ ప్రత్యేకంగా సన్మానించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. పరేడ్ కమాండర్‌గా అడ్మిన్ ఆర్‌ఐ మౌలుద్దీన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తుషార్‌డూడీ, జేసీ ప్రఖర్‌జైన్, ఏఎస్పీ విఠలేశ్వర్, ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ, కొండయ్య, డీఆర్వో గంగాధర్‌గౌడ్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు

విద్యా శాఖ శకటానికి ప్రథమ స్థానం

ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వివిధ విభాగాలు ప్రదర్శించిన శకటాలు వేడుకల్లో ప్రత్యేకంగా నిలిచాయి. 18 విభాగాలు శకటాలను ప్రదర్శించగా విద్యాశాఖ శకటం తొలి బహుమతి దక్కించుకుంది. వైద్య ఆరోగ్య శకటానికి ద్వితీయ బహుమతి, అన్న క్యాంటీన్లతో రూపొందించిన మున్సిపాలిటీ శకటం తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నాయి. నృత్య ప్రదర్శనల్లో భాగంగా నర్సాయపాలెం అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని అందుకున్నారు. బేటీ పడావో బేటీ బచావో అంటూ బాలికల సంరక్షణపై ఏపీఆర్‌ఎస్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శన ద్వితీయ బహుమతిని, ఎన్‌సీసీ క్యాడెట్ల ప్రదర్శన తృతీయ బహుమతిని గెలుచుకున్నాయి.



చిన్నారుల నృత్య ప్రదర్శన

హై టీకి హాజరైన మంత్రులు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం రాత్రి కలెక్టర్ బంగ్లాలో హై టీ కార్యక్రమం జరిగింది. కలెక్టర్ జె.వెంకటమురళి ఇచ్చిన హైటీకి మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, గిద్దలూరి ఎమ్మెల్యే ముత్తుమూల అశోక్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. అతిథులకు కలెక్టర్ జె.వెంకటమురళి, ఎస్పీ తుషార్‌డూడీలు పూలమొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో జేసీ ప్రఖర్‌జైన్, ఏఎస్పీ విఠలేశ్వర్, డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్, డీఈవో ఎస్.పురుషోత్తం, డీఎమ్‌హెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ, జిల్లా వ్యవసాయశాఖాధికారి రామకృష్ణ, ఆర్డీవో పి.గ్లోరియా, కమిషనర్ జి.రఘునాథరెడ్డి, తహసీల్దారు షేక్.సలీమా తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ వెంకటమురళికి పూలబొకే ఇస్తున్న పోలీసు జాగిలం



హై టీ కార్యక్రమంలో అధికారులు, చిన్నారులతో మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్

పర్చూరు అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- మంత్రులు గొట్టిపాటి, డోలా, అనగాని, జనార్ధన్ హామీ
- గ్రీన్‌స్పార్క్ ఫౌండేషన్, శిక్షణ కేంద్రాల ప్రారంభోత్సవం
- భారీగా రుణాల పంపిణీ.. వైద్య శిబిరం, సేవా కార్యక్రమాలు

మార్టూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పర్చూరు నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, బీసీ జనార్ధన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం మార్టూరుకు సమీపంలోని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయంలో జరిగిన పలు కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని క్యాంపు కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందించేందుకు ఆయన ఏర్పాటు చేసిన గ్రీన్‌స్పార్క్ ఫౌండేషన్ అనే సంస్థను మంత్రి డోలా ప్రారంభించారు. నియోజకవర్గంలోని యువతకు ఉపయోగపడేలా ఏర్పాటు చేసిన ఫిట్‌నెస్ సెంటర్(జిమ్)ను అనగాని, గొట్టిపాటి ప్రారంభించారు. నియోజకవర్గంలోని డ్వాక్రా మహిళలకు రూ.24 కోట్ల విలువైన రుణ మంజూరు పత్రాలను అందజేశారు. 54 మంది లస్కర్లకు ఉద్యోగ నియామక పత్రాలను ఇచ్చారు. 40 మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ మోటారు సైకిళ్లను పంపిణీ చేశారు. 158 మంది వృద్ధులకు వీల్‌చైర్లు, చేతికర్ర, వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. వైద్య శిబిరాలకు వచ్చిన రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సాంబశివరావు వినూత్నంగా చేపడుతున్న కార్యక్రమాలు నియోజకవర్గ అభివృద్ధిలో కీలకంగా మారనున్నాయన్నారు. ఈ కార్యక్రమాల్లో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఆయా జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌లు ఏలూరికి ఫోన్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



వైద్య శిబిరంలో మంత్రి గొట్టిపాటికి బీపీ చూస్తున్న మరో మంత్రి డోలా, పక్కన మంత్రి అనగాని, ఒంగోలు ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే ఏలూరి తదితరులు

ఉత్తమ పంచాయతీగా.. ఏట్రవారిపాలెం

కేంద్రమంత్రి నుంచి అవార్డు అందుకున్న సర్పంచ్

కర్లపాలెం, జనవరి 26 (ఆంధ్రజోతి): కర్లపాలెం మండలంలోని ఏట్రవారిపాలెం జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి ఆదివారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి ఎస్పీ సింగ్‌భఘేల్ నుంచి అవార్డు అందుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారుల సంతృప్తి, నీటి సరఫరా, పారిశుధ్యం, విద్య, ప్రజారోగ్యం వంటి అంశాల్లో మెరుగైన ఫలితాలు సాధించినందుకు ఏట్రవారిపాలెం పంచాయతీ జాతీయ స్థాయి అవార్డు దక్కించుకుంది. ఆయా అంశాల్లో కృషి చేసినందుకు సర్పంచ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అభినందించి సత్కరించింది. ఈ అవార్డుకు దేశవ్యాప్తంగా 600 పంచాయతీలను ఎంపిక చేయగా బాపట్ల జిల్లా నుంచి ఏట్రవారిపాలెం గ్రామం ఎంపికైంది. సర్పంచ్‌కు ఢిల్లీలో నిర్వహించిన రిపబ్లిక్ వేడుకలకు ఆహ్వానం అందింది. దీంతో వెంకటలక్ష్మి ఢిల్లీలో జరిగిన గణతంత్రదినోత్సవ వేడుకల్లో భర్త శ్రీనివసారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌కి కేంద్ర సహాయ మంత్రి అవార్డును ప్రదానం చేశారు. జిల్లా పంచాయతీరాజ్ శాఖాధికారి ప్రభాకర్, ఎంపీడీవో అద్దూరి శ్రీనివారావు, తహసీల్దార్ సుందరమ్మ, జిల్లాలోని పలుశాఖల అధికారులు, సర్పంచ్‌లు అవార్డు అందుకున్న చీరాల వెంకటలక్ష్మికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



ఢిల్లీలో కేంద్ర సహాయమంత్రి ఎస్పీ సింగ్ భఘేల్ నుంచి అవార్డు అందుకుంటున్న సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి

మిర్చికి.. నల్లతామర



తెగుళ్లతో రైతుల విలవిల

రోజు మార్చి రోజు మందుల పిచికారి

ఎకరాకు రూ.1.50 లక్షల వరకు వ్యయం

భారీగా దిగుబడులు తగ్గుతాయని ఆందోళన

నల్ల తామర.. మిర్చి పంటను వీడటంలేదు. ఈ ఏడు కూడా పురుగు పూత దశలోనే ఆశించింది. నల్ల తామర పురుగు మిరప రైతులను నలిపేస్తోంది. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో నల్లతామర ఉధృతి ఉధృతంగా ఉంది. నల్ల తామరతో పాటు నల్ల, తెల్ల, పచ్చ నల్లి, ఆకు ముడత తెగుళ్లు మిర్చి పంటకు సోకాయి. నల్ల తామర వల్ల పూతతో పాటు కాయలు రాలిపోతున్నాయి. మొక్కలు ఎండిపోతున్నాయి. నల్ల తామరకు తోడు తెగుళ్ల నుంచి పంటను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. పురుగు మందుల కోసం ఎకరాకు రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకు రైతులు ప్రత్యేకంగా ఖర్చు చేస్తున్నారు. పంటను కాపాడుకోవడానికి రోజు మార్చి రోజు మందులు పిచికారి చేయాల్సి వస్తోంది. మందులు పిచికారి చేస్తున్నా ఫలితం ఉండటం లేదని రైతుల వాపోతున్నారు. తెగుళ్లు పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెట్టుబడులు కూడా తిరిగిరావని సాగుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఈ ఏడు పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 1,66,768 ఎకరాల్లో మిరప పంట సాగైంది. పల్నాడు జిల్లాలో 1,02,881 ఎకరాల్లో, బాపట్ల జిల్లాలో 25,337 ఎకరాలు, గుంటూరు జిల్లాలో 38,550 ఎకరాల్లో మిరప సాగు చేశారు. తేజ, వండర్‌హాట్, చపాటా వంటి రకాలను ఎక్కువగా సాగు చేశారు. పంట పూత, కాపు దశలో తెగుళ్ల బెడద మొదలైంది. కొన్ని చోట్ల అకుముడత, మచ్చ తెగుళ్లతో మొక్కల్లో ఎదుగుదల లేదు. కాయ దశలో వైరస్, నల్ల, పచ్చ, తెల్ల నల్లి సోకడంతో కాయ ఎండి రాలిపోతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మొక్కలు వేసిన మొదల్లో ఆకుముడత వైరస్ వాహకంగా ఉండే తెల్లదోమ, ఆ తదుపరి నల్ల తామర, వైరస్ వల్ల దిగుబడి గణనీయంగా తగ్గుతోందని రైతులు తెలిపారు. పంటను తెగుళ్లు మింగేస్తుండటంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. పొడి వాతావరణం వల్ల ప్రస్తుతం నల్ల తామర పురుగు ఉధృతి పెరుగుతున్నది.

పురుగు నివారణ చర్యలు

నల్ల తామర మూడేళ్ల మిరప పంటను ఆశించి నష్ట పరుస్తోంది. వాతావరణం ఉష్ణోగ్రతలు 20 నుంచి 30 డిగ్రీలు ఉన్నప్పుడు దీని ఉధృతి అధికంగా ఉంటుంది. ఈ పురుగులు ఆకుల కింద వైపు, పువ్వులలో ఎక్కువ సంఖ్యలో చేరతాయి. పత్రహరితం గీకడం, రసం పీల్చడంతో కణజాలం దెబ్బతింటోంది. దీంతో ఆకులు మాడిపోయి, పువ్వులు గోధుమ రంగులోకి మరి రాలిపోతాయి. కాయ తయారయ్యే దశలో పిల్ల పురుగులు ఎక్కువగా ఆశించి రసం పీలస్తాయి. కాయలు గట్టిగా, గిడసబారి ఇటుకరాయి రంగులోకి మారిపోతాయి. గుడ్లు.. లార్వా.. ప్యూపా.. తల్లి దశలో పురుగు నివారించడానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలి.

- గుడ్డు దశలో ఆకు అడుగు భాగం తడిచేలా వేప నూనె పిచికారి చేయాలి. గుడ్లు పగలకుండా మురిగిపోతాయి.
- లార్వా దశలో గుడ్లు నుంచి పిగిలిన లార్వా మొక్క కింద నేలపై పడుతుంది. మొక్క మొదళ్లలో వేప పిండి వేసుకుని నివారించవచ్చు.
- ప్యూపా దశ నెల ఉంటుంది. ఈ సమయంలో వేప పిండి లేదా వేప నూనె మొక్క మొదళ్లలో వేసుకుని నివారించవచ్చు.
- ప్యూపా దశ నుంచి రెక్కలు వచ్చిన తల్లి పురుగు నెల నుంచి మొక్క మీదకు ఎగిరే దశలో ఎకరాకు సుమారు 20 నీలి రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలి. పురుగులు నీలి రంగుకు ఆకర్షితమై జిగురు అట్టలకు అంటుకుని చనిపోతాయి.

మార్చిమార్చి పిచికారి చేయాలి

నాలుగు దశల్లో నివారణ చర్యల అనంతరం చివరిగా పురుగు మందులను పిచికారి చేసుకోవాలి. తొలుత తక్కువ సామర్థ్యంతో ప్రారంభించి ఎక్కువ పవర్ ఉన్న పురుగు మందులను పిచికారి చేసుకోవాలి. ఆ మందులను కూడా మార్చి మార్చి పిచికారి చేసుకోవాలి. డైమీథోయేట్ లీటర్ నీటికి రెండు ఎంఎల్ కలిపి పిచికారి చేయాలి. ఫిప్రొనిల్ లీటరుకు 2 ఎంఎల్, ఫిప్రొనిల్ + ఇమిడా క్లోప్రిడ్ లీటరుకు రెండు ఎంఎల్, బ్రోప్లానిలైడ్ ఎకరాకు 32 ఎంఎల్, ఫ్లూక్స మెటమైడ్ ఎకరాకు 160 ఎంల్ పిచికారి చేయాలి.

- సీహెచ్‌వీ రమణారెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి, పల్నాడు

ఉపాధి నిధుల దుర్వినియోగంపై కదిలిన డొంక

- చినకొత్తపల్లిలో నిర్మించిన సీసీ రోడ్లు
- చెక్ రూపేణా చెల్లించాల్సినది రూ.15.74లక్షలు
- నేరుగా డ్రా చేసిన పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌లు
- జిల్లా అధికారులకు చేరిన డీఎల్‌పీవో విచారణ నివేదిక
- కార్యదర్శి, సర్పంచ్‌కు షోకాజ్ నోటీసులు

అద్దంకి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : గత టీడీపీ ప్రభుత్వంలో చేసిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపులో వైసీపీ ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరించి ఆలస్యంగా విడుల చేశారు. తీరా నిధులు విడుదలైన తరువాత కూడా అద్దంకి మండలంలోని చినకొత్తపల్లిలో మాత్రం టీడీపీ నాయకుడు చేసిన పనులకు సంబంధించిన పనులకు విడుదలైన నిధులను సదరు నేతకు చెల్లించకుండా ఏకంగా వైసీపీ వర్గానికి చెందిన సర్పంచ్ గుజ్జుల మల్లికరెడ్డి, అప్పటి పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరెడ్డి కలిసి సర్పంచ్ సోదరుడు, వైసీపీ నేత చంద్రగిరి వీరారెడ్డి పనులు చేసినట్లు ఫోర్జరీ పత్రాలను సృష్టించి బిల్లులు చెల్లింపులు చేసిన సంఘటన పై అధికారుల విచారణతో అవినీతి డొంక కదిలింది.


చినకొత్తపల్లిలో ఉపాధి నిధులతో గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నిర్మించిన సీసీ రోడ్డు

అద్దంకి మండలం చినకొత్తపల్లి పంచాయతీ పరిధిలోని చినకొత్తపల్లి, శ్రీనివాసనగర్‌లో 2018-19 ఆర్థిక సంవత్సరంలో రూ.50 లక్షలతో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్‌ల నిర్మాణం జరిగింది. ఈ పనులకు సంబంధించి టీడీపీ నేత మానం మురళీమోహన్‌దాస్ 30 శాతం మెటీరియల్ కాంపొనెంట్ కింద రూ.15,74,283 విలువైన సామగ్రి సరఫరా చేశారు. అందుకు సంబంధించి 2021 సెప్టెంబరు 3వ తేదీ రూ.15,74,283 ప్రభుత్వం నుంచి విడుదల అయ్యాయి. ఈ నిధులను టీడీపీ నేత మానం మురళీమోహన్‌దాస్‌కు చెల్లించకుండా అప్పటి పంచాయతీ కార్యదర్శి (ప్రస్తుతం సంతమాగులూరు మండలం పాతమాగులూరు పంచాయతీ కార్యదర్శి) ఈశ్వర రెడ్డి, సర్పంచ్ మల్లికరెడ్డి నేరుగా డ్రా చేశారు. ఈ నగదును సర్పంచ్ సోదరుడు చంద్రగిరి వీరారెడ్డి కి చెల్లించారని మానం మురళీమోహన్‌దాస్ ఒక వైపు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తునే మరో వైపు న్యాయస్థానాల ద్వారా పోరాటం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మరో సారి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో చీరాల డీఎల్‌పీవో డిసెంబరు 18వ తేదీ శివనారాయణ విచారణ చేపట్టారు. విచారణలో సర్పంచ్ గుజ్జుల మల్లికరెడ్డి, అప్పటి పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరెడ్డి బ్యాంక్ నుంచి నేరుగా డబ్బులు డ్రా చేసినట్లు గుర్తించి జిల్లా అధికారులకు నివేదిక అందజేశారు. నిధులు దుర్వినియోగానికి పాల్పడడంతో విధుల పట్ల బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించినందున శాఖాపరమైన చర్యలు ఎందుకు తీసుకోరాదో నోటీస్ అందిన 10 రోజులలో సమాధానం ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ షోకాజ్ నోటీస్‌లు జారీ చేశారు.


వైసీపీ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయండి

ఎమ్మెల్యే కొండయ్య

చీరాలటౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : చీరాల నియోజకవర్గ అభివృద్ధికి టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని, సమిష్టిగా సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పిలుపునిచ్చారు. వైసీపీకి చెందిన పోలీస్ హౌసింగ్ బోర్డు మాజీ డైరెక్టర్ మల్లి వైష్ణవి, రామనగర్‌కు చెందిన వైసీపీ నాయకులు సుమారు 50 కుటుంబాలతో కలిసి ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈమేరకు నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొండయ్య వారికి పార్టీ కండువాలు వేసి స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చీరాల ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. పలువురు టీడీపీ కూటమి నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు ఉన్నారు.

మంద కృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డుపై హర్షం


హర్షం వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ప్రతినిధులు

చీరాలటౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మంద కృష్ణమాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడంపై ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈక్రమంలో చీరాల మండల పరిధిలోని విజయనగర్ కాలనీలో శనివారం రాత్రి బాణాసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం మాట్లాడుతూ 30 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ సామాజిక ఉద్యమాల్లో పాల్గొంటూ మాదిగల ఆత్మ గౌరవానికి పునాది వేసినట్లు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య, వందనం, వెంకటేశ్వర్లు, లైమన్, రవి, వంశీ, చింటూ, క్రాంతి, మునలయ్య, మధు, మోహన్, యోహాన్, రవీంద్ర, వేణు పాల్గొన్నారు.

అద్దంకిటౌన్ : మంద కృష్ణమాదిగకు పద్మశ్రీ ప్రకటించిన సందర్భంగా ఆదివారం అద్దంకిలో ఎంఈఎఫ్, ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు బంగ్లా రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు అనపర్తి రమేష్, ప్రధాన కార్యదర్శి గంగవరపు సిద్దు, దాసరి మోషే, మల్లవరపు దేవదాసు, అన్నమయ్య, పూనూరి నరేంద్ర, చక్రవర్తి, బుల్లయ్య, ఆంటోని తదితరులు పాల్గొన్నారు

అన్నదాన సత్రం అభివృద్ధికి కృషి


మాట్లాడుతున్న అన్నదాన సత్రం అధ్యక్షుడు కనకరత్నాచారి

అద్దంకి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : శింగరకొండలోని విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తానని అధ్యక్షుడు దంతనాల కనకరత్నాచారి అన్నారు. ఇటీవల నూతన కమిటీ ఎన్నిక జరగ్గా, ఆదివారం శింగరకొండ లోని సత్రంలో తొలి సమావేశం జరిగింది. మార్చి 14న జరిగే శింగరకొండ వార్షిక తిరునాళ్లకు సత్రంలో మరింత విస్తృత స్థాయిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటుపై చర్చించారు. సమావేశంలో మాజీ అధ్యక్షుడు దాచేపల్లి ఆంజనేయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐటీసీ కార్మికుడికి గాయాలు

ఈపూరుపాలెం(చీరాలటౌన్), జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో ఐటీసీ కార్మికుడికి గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బోయినవారి పాలెంకు చెందిన ఐటీసీ కార్మికుడు విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతుండగా ఎదురుగా మరో ద్విచక్ర వాహనంపై వస్తున్న యువకులు ఈపూరుపాలెం ప్రధాన రహదారిలో వేగంగా ఢీకొట్టారు. సమాచారం అందుకున్న ఈపూరుపాలెం ఎస్సై చంద్రశేఖర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్షతగాత్రుడిని వైద్యశాలకు తరలించి వివరాలు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యాశాఖకు అవమానం

- డీఈవో నిర్వాకంతో ఒక్కరికీ దక్కని ప్రశంసాపత్రం
- వివరాలు కలెక్టర్‌కు పంపకపోవడమే కారణం

ఒంగోలు విద్య, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లా విద్యాశాఖకు తీవ్ర అవమానం జరిగింది. గణతంత్ర వేడుకల్లో ఆశాఖకు గుర్తింపు లేకుండా పోయింది. డీఈవో కిరణ్‌కుమార్ నిర్వాకంతో విద్యాశాఖ అధికారులు, సిబ్బందిలో ఒక్కరంటే ఒక్కరికి కూడా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ సేవా పతకం అందుకునే అవకాశం దక్కలేదు. గణతంత్ర, స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా అధికారులు, సిబ్బందికి ఉత్తమ సేవా పతకాలు అందించేందుకు సంబంధిత శాఖల జిల్లా అధికారులను కలెక్టరేట్ నుంచి వివరాలు కోరుతారు. ఈసారి కూడా అలాగే అడిగారు. అయితే డీఈవో ఆ వివరాలను కలెక్టరేట్‌కు పంపలేదని తెలిసింది. ప్రభుత్వ శాఖల్లో రెవెన్యూ, పోలీసు, వైద్యారోగ్య, విద్యాశాఖలు పెద్దవి. జిల్లాలో 85 ప్రభుత్వశాఖల్లో పనిచేస్తున్న 512 మందికి అవార్డులు లభించాయి. పట్టుమని పది మంది ఉద్యోగులు లేని శాఖలోని వారు కూడా ప్రశంసాపత్రాలు తీసుకున్నారు. వేలాది మంది పనిచేస్తున్న విద్యాశాఖలో మాత్రం ఒక్కరికి కూడా దక్కకపోవడం శోచనీయం. గతంలో ఎంఈవోలు, హెచ్‌ఎంలు, టీచర్లు, కేజీబీలు, సమగ్ర శిక్ష తదితర విభాగాల్లో పనిచేస్తున్న వారికి అవార్డులు ఇచ్చేవారు. ఈసారి డీఈవో కిరణ్‌కుమార్ ఎవ్వరి పేర్లు సిఫార్సు చేయకపోవడంతో ఒక్కరికి కూడా అవార్డు దక్కలేదు. ఈవిషయమై డీఈవోను వివరణ కోరగా తాను కొత్తగా బాధ్యతలు స్వీకరించినందున అవార్డులకు పేర్లు సిఫార్సు చేస్తూ వివరాలు పంపలేకపోయానని చెప్పారు.

భక్తులకు అన్నదానం

సీఎస్‌పురం (పామూరు), జనవరి 26(ఆంధ్రజ్యోతి) : మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం పూజలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అరటి ఆకుల్లో అన్నదానం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు మూలవిరాట్‌కు అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన రాజగోపురం నుంచి స్వామివార్లకు మంగళ వాయిద్యాలతో మహా నైవేద్యాన్ని సమర్పించి భక్తులకు పంచిపెట్టారు.

ఘనంగా ఎమ్మెల్యే ఏలూరి జన్మదినోత్సవం


అనంతవరంలో కేక్‌ను కట్ చేస్తున్న, వెంకయ్య ఆశ్రమంలో పేదలకు వస్త్రాలను పంపిణీ చేస్తున్న తెలుగు యువత నాయకుడు షేక్ ఫరూక్, ఇంకొల్లులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

యద్దనపూడి, (మార్టూరు) జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలను ఆదివారం యద్దనపూడి మండలంలోని పలు గ్రామాలలో పార్టీనాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. మండలంలోని అనంతవరం గ్రామంలో నాయకులు కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో గుదే తారకరామారావు, కొరటాల వంశీకృష్ణ, కె.మోహనరావు, పెడవల్లి సాంబశివరావు, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, ఆచంటి సుబ్బారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. పూనూరులో శనివారం అర్ధరాత్రి కేక్‌కట్ చేసి ఏలూరికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బోయపాటి సాంబశివరావు, ఈదల అనిల్‌కుమార్, సుధాకర్ బాబు, మారుతీవినయ్,షేక్ నాగూర్‌వలి, చందనాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మార్టూరు మండలంలోని పలుగ్రామాలలో ఏలూరి పుట్టినరోజు వేడుకలను కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మార్టూరులో వెంకయ్య ఆశ్రమంలో మాజీ ఉపసర్పంచ్ షేక్ ఫరూక్ పేదలకు, వృద్ధులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. వలపర్లకు చెందిన నాయకులు కంభంపాటి హనుమంతరావు, జీ శంకర్, బూరగవీరయ్య, వేణు, రమేష్, శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, మణి ఏలూరి క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఏలూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యలగా రామాంజనేయులు ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లు, సుబ్బారావు, సర్పంచ్ బ్రహ్మయ్య శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని పలుగ్రామాలకు చెందిన నాయకులు ఏలూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాగరాజుపల్లి గ్రామానికి చెందిన మిన్నెకంటి రవికుమార్, పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం అర్ధరాత్రి క్యాంపు కార్యాలయంలో కామినేని జనార్దన్, షేక్ అబ్దుల్ రజాక్ ఏలూరిని కలిసి శుభాకాంక్షలను తెలిపారు. తూర్పుబజారున కమ్మ శివనాగేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఏలూరికి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరికి మార్టూరు గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పత్తిపాటి సురేష్ ఆధ్వర్యంలో సభ్యులు పూల మొక్కను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రానైట్ పరిశ్రమ యజమానులు ఇంటూరి ఆంజనేయులు, దేవినేని శ్రీనివాసరావు, కొర్రపాటి వేణు, ప్రసాద్, కృష్ణ, తేలప్రోలు శ్రీనివాసరావు, చెరుకూరి అంజిబాబు, శ్రీను, సుబ్బరామయ్య ప్రభాకర్ పాల్గొన్నారు.


కారంచేడు టీడీపీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నేతలు

ఏలూరిపై వెల్లువెత్తిన అభిమానం

ఇంకొల్లు : ఎమ్మెల్యే ఏలూరి పుట్టిన రోజు వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. టీడీపీ సీనియర్ నాయకులు డాక్టరు బోడాల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో పాత స్టేట్‌బ్యాంకు వద్ద సుమారు 300 మందికి అన్నదానం నిర్వహించారు. ఏలూరి ఈ ప్రాంతానికి చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కేక్ కట్ చేసి ఏలూరి శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ బోడాల శ్యాంసుందర్, మురళీకృష్ణ, కొల్లూరి పానకాలచౌదరి, శివాజీ, ప్రసాద్, గౌతమ్, వేణు పాల్గొన్నారు. మండలంలోని ఇడుపులపాడు, గంగవరం గ్రామాలలో కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. కరి వీరాంజనేయులు, బాపయ్య, గోరంట్ల కోటయ్య నాయకులు పాల్గొన్నారు.

కారంచేడు టీడీపీ కార్యాలయంలో ఏలూరి జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చాగంటి లక్ష్మీనారాయణ, దగ్గుబాటి చౌదరి, జాగర్లమూడి ప్రహ్లాదు, పోతిని ఉదయ్, నల్లగొర్ల శ్రీరాములు, పోతిని నాగేశ్వరరావు, చాగంటి శాంతయ్య పాల్గొన్నారు.

ఘనంగా కర్తవ్య బోధ్ దివస్

ఒంగోలు విద్య, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంఘ కార్యాలయంలో ఆదివారం కర్తవ్య బో ధ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. జోనల్ ఇన్‌చార్జి బి.గుణప్రసాద్ అ ధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర సంఘటన కార్యదర్శి శ్రావణకుమార్ మా ట్లాడుతూ వివేకానంద జయంతి మొదలు సుభాష్‌చంద్రబోస్ జయంతి వరకు గల మధ్యదినాలలో ఏబీఆర్ఎస్ఎం సూచనల మేరకు ప్రతిజోన్ కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని చెప్పారు. కా ర్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జునరావు, జిల్లా ప్రధానకార్యదర్శి టి.దిలీప్‌చక్రవర్తి, బాధ్యులు రాధాకృష్ణశర్మ, మధుసూదన్‌రావు, శంకర్, నీ లంరాజు సుబ్బారావు, చంద్రశేఖర్, నరసింహారావు, పద్మనాభరావు, ఎంఎం కే.శర్మ, గంగాధర్, వెంకటేశ్వర్లు, శేషారావు పాల్గొన్నారు

కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సంయుక్త కిసాన్ మోర్చ నేతల డిమాండ్
- ఒంగోలులో ట్రాక్టర్లు, బైక్‌లు, ఆటోలతో ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న రైతు సంఘాల నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : రైతులకు కేంద్రం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చ నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రమైన ఒంగోలులో ట్రాక్టర్లు, బైక్‌లు, ఆటోలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక మినీస్టేడియం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ నెల్లూరు బస్టాండు, కలెక్టరేట్, చర్చిసెంటర్ మీదుగా మిరియాలపాలెం, ట్రంకురోడ్డు, పాత మార్కెట్, బాపూజీ కాంప్లెక్స్ మీదుగా అద్దంకి బస్టాండు వరకు సాగింది. అనంతరం కిసాన్ సంయుక్త మోర్చ జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలను దోపిడీ చేయడంలో బీజేపీ పాలకులు బ్రిటీష్ వారిని మించిపోయారని ధ్వజమెత్తారు. రైతు ఉద్యమ సమయంలో రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పలువురు రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశాన్ని పాలించే నైతిక హక్కు బీజేపీకి లేదన్నారు. రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బీజేపీని ఇంటికి పంపేందుకు దేశంలోని అన్ని శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పమిడి వెంకట్రావు, చుంచు శేషయ్య, చావలి సుధాకరరావు, కొత్తకోట వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాసులు, ఎం.ఎస్.సాయి, కోడూరి నాంచార్లు, కంకణాల ఆంజనేయులు, జార్జి, శేషయ్య, కె.వీరారెడ్డి, ఎస్‌డీ సర్దార్, శ్రీరామ్ శ్రీనివాసులు, పద్మ, చొప్పర జాలన్న, సాగర్, పరిటాల కోటేశ్వరరావు, జె.జయంతిబాబు, పెంట్యాల హనుమంతరావు, చెరుకూరి వాసు, బి.సుబ్బారావు, పిన్నిక శ్రీను, దాసరి సుందరం. వెజేండ్ల శివరాం, అంకయ్య, కె.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దన్న కవిత్వం ఆ పాత మధురం


వీరజవాన్ భద్రయ్య దంపతులను సన్మానిస్తున్న సృజన బృందం

అద్దంకిటౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : అల్లసాని పెద్దన్న కవిత్వం ఆ పాత మధురమని, ఆయన మనుచరిత్ర ఆంధ్ర సాహిత్యాన్ని మలుపు తిప్పిందని ఉపన్యాసకులు పాటిబండ్ల శ్రీమన్నారాయణ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక కమలేశ్వర స్వామి ఆలయంలో సృజన సాహిత్య సమావేశం నారాయణం బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అల్లసాని పెద్దన్న - మనుచరిత్ర అనే అంశంపై పాటిబండ్ల శ్రీమన్నారాయణ ఉపన్యసించారు. ఈ సందర్భంగా దేశభక్తుడు, దేశం కోసం పోరాడి సరిహద్దులలో ఎడమ కాలిని పోగొట్టుకున్న వీరజవాన్ మేదరమెట్ల భద్రయ్య దంపతులను సృజన బృందం, విశ్రాంత సుబేదార్ మేజర్ డాక్టర్ శేషారెడ్డి తదితరులు ఘనంగా సత్కరించారు. అనంతరం దేశభక్తిపై కవిసమ్మేళనం డాక్టర్ దేవపాలన నిర్వహించారు. కార్యక్రమంలో అనిల్ కుమార సూరి, గాడేపల్లి దివాకర్‌దత్తు, పాలపర్తి జ్యోతిష్మతి, డీవీఎం సత్యనారాయణ, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శేషతల్పసాయి కవి సమ్మేళనంలో పాల్గొన్నారు.

ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన


కంటి పరీక్షలు చేస్తున్న శంకర ఆసుపత్రి డాక్టర్ నీతా

కనిగిరి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో జనని చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి సహకారంతో స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కంటి వైద్య శిబిరంలో 93 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 55మంది కంటి ఆపరేషన్లుకు అర్హులుగా శంకర కంటి ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. వారిలో ఆదివారం 36మందిని ప్రత్యేక వాహనంలో గుంటూరు శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. రెండవ విడతగా మరో 19 మందిని మంగళవారం తరలించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. వైద్య పరీక్షలు నిర్వహించిన వారిలో డాక్టర్ నీతా, వైద్య సిబ్బంది ఉన్నారు. టీడీపీ నాయకులు జంషీర్ అహ్మద్, షరీఫ్, సుధీర్, తెలుగు మహిళలు వలంటీర్లుగా కంటి సంబంధ బాధితులకు సేవలందించారు. కంటి పరీక్షల కోసం వచ్చిన వారికి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి భోజన ఏర్పాటు చేయించారు.

నేరాల అడ్డుకట్టకు ప్రత్యేక చర్యలు

- డీఎస్పీ లక్ష్మీనారాయణ


పోలీసుస్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ లక్ష్మీనారాయణ

ముండ్లమూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలో నేరాల అడ్డుకట్టకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, రోజూ వాహనాలు తనిఖీ చేయటంతో పాటు గ్రామాలపై నిఘా ఉంచాలని దర్శి డీఎస్పీ బీలక్ష్మీనారాయణ ఆదేశించారు. ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌ను ఆయన సందర్శించారు. పలు కేసులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా దృష్టి సారించాలన్నారు. రోజూ వాహనాలు తనిఖీ చేయటం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గి పోతాయన్నారు. వాహన చోదకుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించటంతో పాటు పత్రాలు కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే వాహనం మూడు సార్లు పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేయాలన్నారు. మద్యం తాగి వాహనాలను నడపటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అలాంటి వారిని గుర్తించాలన్నారు. ఇటీవల మిరప కాయల కోతకు కూలీలు ఎక్కువ మందిని తీసుకు వెళ్తున్నారని, పరిమితికి మించి ఎక్కించు కోకుండా చూడాలని సూచించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవటం వల్ల నేరస్థులను సులువుగా గుర్తించటం జరుగుతుందన్నారు. పెండింగ్ కేసులను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ వై. నాగరాజు పాల్గొన్నారు.

కరుణించమ్మా.. గంగమ్మ తల్లీ



తాళ్లూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గుంటిగంగ సన్నిధిలోని గుంటి గంగాభవానీ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మ తల్లిపై భక్తితో దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పొంగళ్లు పెట్టి కరుణించమ్మ గంగమ్మ తల్లి అంటూ వేడుకున్నారు. తాళ్లూరు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. చల్లంగా చూడమ్మ గంగమ్మ తల్లీ అంటూ వేడుకున్నారు. పలువురు వాహనదారులు వాహనపూజలు చేయించారు. ఈకార్యక్రమంలో ఈవో వాసు, ఆలయకమిటీఛైర్మన్ కొసనా గురుబ్రహ్మం, దేవదాయశాఖ ఆర్‌ఏ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

సాగర్ కాలువల పరిశీలన

- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

ముండ్లమూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మోదేపల్లి మేజరు కాలువలపె శిథిలావస్థకు చేరిన బ్రిడ్జీలు, కల్వర్టులను ముండ్లమూరు ఎన్ఎస్‌పీ డీఈ పూర్ణచందు, డీసీ ఛైర్మన్ కంచుమాటి శ్రీనివాసరావు, సిబ్బంది ఆదివారం పరిశీలించారు. ఇటీవల ఆంధ్రజ్యోతిలో 'శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి కల్వర్టు, పొంచి ఉన్న ప్రమాదం' అనే శీర్షికన కథనం ప్రచురించింది. దీంతో స్పందించిన అధికారులు ముందుగా అయోధ్య నగర్, ఈదర మధ్య సాగర్ కాలువపై శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిని పరిశీలించారు. అనంతరం వేముల, గాంధీ నగర్, శంకరాపురం వద్ద ఉన్న కల్వర్టులను పరిశీలించారు. కింది స్థాయి సిబ్బందికి నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. త్వరలోనే ఎస్ఈ దృష్టికి తీసుకు వెళ్లి నిధులు మంజూరు చేయిస్తామని డీఈ తెలిపారు. ఆయన వెంట వర్క్ ఇన్‌స్పెక్టర్లు, లస్కర్లు, వివిధ గ్రామాల రైతులు ఉన్నారు.


అయోధ్యనగర్ - ఈదర మధ్య దెబ్బతిన్న బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎన్ఎస్‌పీ అధికారులు



వేటపాలెంలో జెండా విష్కరిస్తున్న తహసీల్దార్ పార్వతి, సెయింట్ ఆన్స్ కళాశాలలో జెండా వందనం, మేదరమెట్లలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో నేతాజీ

మురిసిన మువ్వన్నెల జెండా

చీరాలటౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : చీరాల నియోజకవర్గంలో ఆదివారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మునిసిపల్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పాల్గొన్నారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శానిటేషన్ సిబ్బందికి యూనిఫాంలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎంతోమంది త్యాగ వీరుల ప్రతిఫలాలను మనం పొందుతున్నట్లు వివరించారు. 2047 నాటికి ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలోని అన్నిరంగాలను అభివృద్ధి చేసి ముందంజలో ఉంచేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కమిషనర్ అబ్దుల్ రషీద్, కౌన్సిలర్‌లు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. డీఎస్పీ ఎండీ మొయిన్, తహసీల్దార్‌లు పార్వతి, గోపీకృష్ణ జెండాను ఆవిష్కరించారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.కె జగదీష్‌బాబు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, డైరెక్టర్ ఆఫ్ అక్రిడేషన్ డా. సి సుబ్బారావు పాల్గొన్నారు.

పంగులూరు : మండలంలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కె.స్వరూపారాణి, తహసీల్దార్ సింగారావు, హెచ్ఎం రమాదేవి, డాక్టర్ బాలరాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి రాంబాబు జాతీయ పతాకాలను ఎగురవేశారు. పాఠశాలల వద్ద హెచ్ఎంలు, కార్యాలయాల వద్ద అధికారులు పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ, తేళ్ల నాగమ్మ, ఉపాధ్యక్షులు, శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం, విశ్రాంత ప్రొఫెసర్ బి.వీరనారాయణ, ఆర్మీ సైంటిస్ట్ రామారావు పాల్గొన్నారు.

బల్లికురవ : గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కుసుమకుమారి, తహసీల్దార్ రవినాయక్, ఎంఈవో రమేష్, విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు జెండా వందనం చేశారు. కార్యక్రమాలలో ఉద్యోగులు, రాజకీయ నేతలు పాల్గొన్నారు.

మార్టూరు : తహసీల్దార్ టీ ప్రశాంతి, ఎంపీడీవో వై.శ్రీనివాసరావు, పంచాయతీ ఈవో తస్నీరు శ్రీనివాసరావు వారి కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పర్చూరు : గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. కోర్టు భవనాల సముదాయంలో న్యాయాధికారి ప్రశాంతి, తహసీలార్ కార్యాలయంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రద్యూమ్నకుమార్, ఎస్సై మాల్యాద్రి జెండాను ఎగురవేశారు. కారంచేడు మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కె.నేతాజీ జాతీయ జండాను ఆవిష్కరించారు.

చినగంజాం : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ జె.ప్రభాకరరావు, ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు, పీహెచ్‌సీ డాక్టర్ పి.సాయిశ్రీచరణ్, హెడ్ కానిస్టేబుల్ పి.రామలింగేశ్వరరావు, కడవకుదురు జనసేనపార్టీ కార్యాలయం వద్ద మండల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి హరిబాబు, సచివాలయాల వద్ద సర్పంచ్‌లు, విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



అద్దంకి కోర్టు భవనాల సముదాయంలో జెండాను ఆవిష్కరిస్తున్న సీనియర్ సివిల్ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి

అద్దంకి : గణతం త్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అద్దంకి కోర్టు భవనాల సముదాయం లో సీనియర్ సివిల్ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ శ్రీచరణ్, మున్సిపల్ కమీషనర్ రవీం ద్ర, ఎంపిడీ ఓ శింగయ్య, సీఐ సుబ్బరాజు, ఆర్టీసీ డిఎం శ్రీమన్నారాయణ లు ఆయా కార్యాలయాల వద్ద జెండా లు ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల లో అధికారులు, హెచ్ఎం లు జాతీయ జెండా లు ఎ గురవేశారు. ఆర్టీసీ బస్టాండ్ లో మొక్కలు నాటారు.

మేదరమెట్ల : తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఎంఈవో పున్నయ్య, ద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, ఎస్ఐ మహమ్మద్ రఫీ, ఎస్ఐ సురేష్, జాతీయ జెండాను ఆయా కార్యాలయాలవద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

దివ్యాంగులు మనోధైర్యంతో సాగాలి

ఎమ్మెల్యే కొండయ్య

చీరాలటౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలని వారికి ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. ఆదివారం నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో సుమారు 15 మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం నుంచి సంక్షేమాలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేస్తామన్నారు. వేటపాలెం మండల పరిధిలోని చల్లారెడ్డి పాలెం ఎంజేఆర్ ఇంగ్లీషు మీడియం స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయనతోపాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి రోటరీ సాయం

అద్దంకిటౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో పేద విద్యార్థి శిక్షణకు సాయం అందించారు. ఆదివారం కట్టకిందపాలెంకు చెందిన అత్తెవరపు మధుబాబు పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా ఫిలిమ్స్, ఫిజికల్ ఫిటినెస్ పరీక్షలో ఉత్తీర్ణుడై మెయిన్స్ శిక్షణ కోసం హైదరబాద్ వెళ్లాలి. శిక్షణకు కావాల్సిన రూ.16వేల సాయాన్ని అందజేశామని రోటరీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య తెలిపారు. సాయమందించిన రోటరీ సభ్యులకు మధుబాబు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడా పరికరాలు, నోట్ పుస్తకాల పంపిణీ

పంగులూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందలూరు, నూజెళ్లపల్లి గ్రామాలలో పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలు, నోట్ పుస్తకాలను పంపిణీ జరిగింది. చందలూరు ఉన్నత పాఠశాలలో యోగా, ఇతర క్రీడలలో రాణిస్తున్న క్రీడాకారులను ప్రోత్సహిస్తూ గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ సుమతి రూ.10వేల విలువ చేసే యోగా దుస్తులు, మ్యాట్‌లతో పాటు పలు క్రీడా పరికరాలను అందచేశారు. నూజెళ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విశ్రాంత ఉపాధ్యాయిని విజయలక్ష్మి రూ.8వేల విలువ చేసే నోట్‌బుక్స్, కాపీరైట్ పుస్తకాలను అందచేశారు. పాఠశాల బాలబాలికలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన వ్యాపారి పచ్చిపులుసు నాగేశ్వరరావు భోజనం ఏర్పాటు చేసి వితరణ చాటారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంలు గిరిజ, వీరాంజనేయులు, విశ్రాంత హెచ్‌ఎంలు నార్నె తాతయ్య, ఝాన్సీ, పీడీ ప్రతిమ, అడ్డగడ సుబ్బయ్య, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యోన్నతి ఫౌండేషన్ మెరిట్ టెస్ట్ విజేతలు

అద్దంకిటౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : విద్యోన్నతి ఫౌండేషన్ ద్వారా పదవ తరగతి విద్యార్థులకు ఇంటర్ మీడియట్‌లో స్కాలర్‌షిప్ ఇచ్చేందుకు జనవరి 5వ తేదీన నిర్వహించిన మెరిట్ టెస్ట్‌లో విజేతలైన విద్యార్థుల వివరాలను అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ కార్యాలయంలో ఫౌండేషన్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ విడుదల చేశారు. అద్దంకి, జె.పంగులూరు, ఇంకొల్లు మండలాలకు సంబంధించి 5 గురు చొప్పున 15 మందికి ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇంటర్‌లో స్కాలర్‌షిప్‌ను ఫౌండేషన్ ప్రధాన దాత ధూళిపాళ్ల షర్మిల ప్రియాంక సౌజన్యంతో అందిస్తామని వీరనారాయణ తెలిపారు. మలాది శ్రీనివాసరావు, పట్టణాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎం.త్రిమూర్తులు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ తాళ్లూరి బాబూరావు, గాడిపర్తి రామాంజనేయులు, అంజనేయులు విద్యార్థులందరి తరపున అభినందనలు తెలిపారు.

విద్యుత్ సరఫరాకు తాత్కాలిక అంతరాయం

చీరాలటౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో నేడు విద్యుత్ సేవలకు అంతరాయం కలుగుతున్నట్లు అధికారులు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈక్రమంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వైకుంఠపురం, ఉజిలీపేట, జయంతిపేట, రోశయ్యకాలనీ, కారంచేడు రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

డ్రైవర్‌కు గాయాలు

అద్దంకి, జనవరి26(ఆంధ్రజ్యోతి): ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొనడంతో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. స్థానికుల తెలిపిన వివరాలివి. ఆదివారం ఉదయం అద్దంకి పట్టణం సమీపంలోని శింగరకొండ రోడ్డులో ముందు వెళ్తున్న లారీని వెనుక వెళ్తున్న మరో లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెనుక లారీ డ్రైవర్ ఆర్.బాబుకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చేర్పించారు. లారీ ముందు భాగం నుజ్జయింది. పొగమంచుతో ముందు వెళ్తున్న లారీ కన్పించకపోవడంతో ఈ ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు.

ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టిన లారీ

యువకుడు మృతి



గోపి (ఫైల్)

అద్దంకి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ట్రాక్టర్‌ను వెనుక నుంచి లారీ ఢీకొనడంతో డ్రైవర్ యలగాల గోపి (28) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బల్లికురవ మండలం ముక్తేశ్వరానికి చెందిన యలగాల వీరనారాయణ కుటుంబం అద్దంకిలోని కలవకూరు రోడ్డులో వైఎస్సార్ అపార్ట్‌మెంట్ సమీపంలో ఇళ్లు కొనుగోలు చేసుకొని నివాసం ఉంటున్నారు. జార్లపాలెం సమీపంలో పొలం వద్దకు ఆదివారం వీరనారాయణ, కుమారుడు గోపి వెళ్లారు. ట్రాక్టర్‌ను కుమారుడు గోపి తీసుకు వస్తుండగా, మోటార్‌సైకిల్‌పై తండ్రి వీరనారాయణ ఆదివారం సాయంత్రం అద్దంకి వైపు వస్తున్నారు. బెంగళూరు హైవే నిర్మాణం జరిగే ప్రాంతానికి వచ్చే సరికి ట్రాక్టర్‌ను వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో మార్జిన్‌లో పడిపోయింది. తీవ్ర గాయాలైన గోపిని అద్దంకి లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్సకు ఒంగోలులోని వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనా స్థలాన్ని సుబ్బరాజు పరిశీలించి కేసు నమోదు చేశారు.



కలెక్టర్ ద్వారా ప్రశంసాపత్రం అందుకుంటున్న హెచ్ఎం, విద్యార్థులు

పాఠశాలకు ప్రశంసాపత్రాలు

పంగులూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : దేశస్థాయిలో ప్రతిభచాటి పేరు గడించిన కొండమంజులూరు ఉన్నత పాఠశాల బాలికలు, ఆ పాఠశాల హెచ్ఎం గణతంత్ర వేడుకలలో కలెక్టర్ ద్వారా ప్రశంసాపత్రం అందుకున్నారు. గత ఏడాది ఆగస్టులో భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ, వాతవరణ మార్పులు శాఖ ఓజోన్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోస్టర్ కాంపిటేషన్‌లో పాఠశాల పదవతరగతి విద్యార్థిని పంచుమర్తి భవ్యశ్రీ దేశస్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, నవంబరులో దేశస్థాయి లో జరిగిన వైల్డ్ లైఫ్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలో మరో విద్యార్థిని బత్తుల వేదశ్రీకి మూడవ స్థానం లభించింది. బహుముఖ ప్రజ్ఞతో ప్రతిభచాటిన బాలికలు భవ్యశ్రీ, వేదశ్రీలతో పాటు వారిని ప్రోత్సహించి పాఠశాలకు, జిల్లాకు గుర్తింపు తెచ్చిన హెచ్ఎం అణితకు ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకలో కలెక్టర్ ప్రశంసాపత్రం అందించి అభినందించారు. అవార్డును అందుకున్న హెచ్ఎం అణిత, విద్యార్థినులు భవ్యశ్రీ, వేదశ్రీని గ్రామపెద్దలు, ఉపాధ్యాయు లు అభినందించారు.

బాలికలకు బహుమతులు

యద్దనపూడి, (మార్టూరు) జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : గణతంత్ర దినోత్సవం సందర్భంగా యద్దనపూడి మండలంలో ప్రాథమిక పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న ఇద్దరు బాలికలు అధికారులతో బహుమతులను అందుకున్నారు. వారిలో జాగర్లమూడి లోని ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న టి హా రిక అనే బాలిక వీర్‌గాధా 4.0లో జిల్లా స్థాయిలో డ్రాయింగ్ పోటీలలో ప్రథమ బహుమతిని పొందింది. దాంతో ఈ బాలికకు ఆదివారం బాపట్లలో కలెక్టరు చేతుల మీదగా బహుమతిని అందచేశారు. సూరవరపుపల్లి లోని ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నల్లమద్ది జెస్సీ అనే బాలిక వీర్‌గాధా 4.0లో పేరాగ్రాఫ్ రైటింగ్ రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం లభించడంతో విజయవాడలో జరిగిన కార్యక్రమంలో సర్వశిక్షా అభియాన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చేతుల మీదగా బాలిక కు బహుమతిని అందజేశారు.

నేడు ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘాలతో మంత్రి సమీక్ష

అద్దంకి, జనవరి26(ఆంధ్రజ్యోతి): ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులతో విద్యుత్ శాఖ మం త్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదివారం ఉదయం 11 గంటలకు అద్దంకి లోని నాగులపాడు రోడ్డు లో కామేపల్లి కళ్యాణ మండపం నందు సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సైకిళ్ళు పంపిణీ కార్య క్రమం లో మం త్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొననున్నారు.

పర్చూరు నియోజకవర్గంలో పండుగ వాతావరణం

- ఏలూరి క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చిన ప్రముఖులు, అభిమానులు
- నలుగురు మంత్రులతోపాటు పలువురు ప్రజాప్రతినిధుల రాక
- గ్రీన్‌స్పార్క్ ఫౌండేషన్, శిక్షణ, ఫిట్‌నెస్ కేంద్రాలు ప్రారంభం
- భారీగా రుణాల పంపిణీ, ఉద్యోగ నియామకపత్రాలు అందజేత
- ప్రతి గ్రామంలోనూ సాంబశివరావు జన్మదిన వేడుకలు



శిక్షణ కేంద్రం ప్రారంభంలో మంత్రులు అనగాని, గొట్టిపాటి, స్వామి

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

పర్చూరు నియోజకవర్గంలో ఆదివారం పండుగ వాతావరణం కనిపించింది. అందుకు శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవం ప్రధాన కారణమైంది. నియోజకవర్గ ప్రజలు, అభివృద్ధి కోసం ఆయన తీసుకున్న కొన్ని సరికొత్త నిర్ణయాల పట్ల ప్రజలు ఆసక్తి కనబర్చారు. మార్టూరు వద్ద ఉన్న క్యాంపు కార్యాలయంలో ఏలూరిని కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణులు, అభిమానులు బారులు తీరారు. అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలకు పెద్దసంఖ్యలో రోగులు తరలి వచ్చారు. దీంతో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కార్యాలయ ఆవరణతోపాటు మార్టూరు నుంచి ఇసుకదర్శి వరకు .జాతీయ రహదారికి పడమర వైపు ఉన్న సర్వీస్ రోడ్డు మొత్తం రద్దీగా మారి ట్రాఫిక్‌కు తీవ్రఇబ్బందులు ఎదుర య్యాయి. గ్రామగ్రామాన ఆయన జన్మదిన వేడుకలు సందర్భంగా కేకులు కట్ చే శారు. రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయస్వామి, బీసీ జనార్దన్‌రెడ్డి ఏ లూరి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు హాజరయ్యారు. ఒంగోలు ఎంపీ మాగుంటతోపాటు ఆయా నియోజకవర్గాలకు చెందిన సుమారు 25 మంది ఎమ్మెల్యేలు, పలువురు ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు, భారీస్థాయిలో టీడీపీ నాయకులు తరలివచ్చి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకలను ఏలూరి ఆదర్శవంతంగా చేసుకున్నారు. పూలదండలు, బొకేలకు స్వస్తి పలకడంతో అభిమానుల నుంచి నోట్బులు, పెన్నులు భారీగా వచ్చాయి. 57 మందికి లస్కర్ పోస్టుల ఉద్యోగాలకు నియామక పత్రాలను అందించారు. తాను నిర్వహించిన రెండు జాబ్ మేళాలో పలు ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు సంపాదించుకున్న వారికి నియామక పత్రాలను అందజేశారు. ఇవి కాక దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, ఇతర ఉపకరణాలను పంపిణీ చేశా రు. అమరావతి హాస్పిటల్స్ సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి, ఏలూరి ట్రస్టు ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరానికి భారీ సంఖ్యలో రోగులు వచ్చారు.

ఇటు ఫౌండేషన్, అటు శిక్షణ కేంద్రాలు ప్రారంభం

నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు, ఆయా వర్గాల జీవనోపాధికి ఉపయోగపడేలా ఎమ్మెల్యే ఏలూరి ఏర్పాటు చేసిన గీన్‌స్పార్క్ ఫౌండేషన్ అధికారికంగా ఆదివారమే ఆవిర్భవించింది. దాన్ని మంత్రి స్వామి ప్రారంభించారు. అలాగే భారీ వ్యయంతో నిర్మించిన జిమ్ కేంద్రాన్ని (ఫిట్‌నెస్ సెంటర్)ను మంత్రులు అనగాని, గొట్టిపాటి ప్రారంభించారు. కార్యక్రమానికి వచ్చిన రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కొన్ని రోడ్ల నిర్మాణానికి చెందిన నిధులు మంజూరు చేసినట్లు హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని 525 డ్వాక్రాసంఘాలకు రూ. 22.42లక్షల మేర రుణ మంజూరు పత్రాలను మంత్రులు అనగాని, గొట్టిపాటి అందజేశారు.

విద్యార్థులకు పెన్నులు, పుస్తకాల పంపిణీ



బాలికలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

చినగంజాం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పుట్టినరోజు సందర్భంగా టీడీపీ మండల నాయకులు చినగంజాం బీసీ బాలికల వసతి గృహంలోని బాలికలకు, రాజుబంగారుపాలెం ఎస్టీకాలనీలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. టీడీపీ చినగంజాం గ్రామ అధ్యక్షుడు చెరుకూరి రాఘవయ్య ఆధ్వర్యంలో, బాపట్ల పార్లమెంట్ ఎస్టీ సెల్ కార్యదర్శి అద్దూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయని ఆత్మారావు, టీడీపీ నాయకులు బెల్లంకొండ రమేష్‌బాబు, పర్వతరెడ్డి పార్థసారిథి, రసూరికుమార్, అద్దూరి సాల్మన్, సాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్చూరు : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుక సందర్భంగా యద్దనపూడి మండలం జాగర్లమూడి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు ధూళిపల్లి వెంకటస్వామి ఆధ్వర్యంలో నేతాజీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. పర్చూరుకు చెందిన తంగెళ్ల మల్లినర్జునరావు వృద్ధులకు భోజన వసతిని ఏర్పాటు చేశారు.

అధికారులకు ఉత్తమ సేవా అవార్డులు

చీరాలటౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పురస్కరించకుని జిల్లా కలెక్టర్ వెంకటమురళి చేతుల మీదుగా పోలీస్, వివిధ ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన అధికారులకు సిబ్బందికి ఉత్తమ సేవా అవార్డులు అందించారు. అయితే ఈ అవార్డులు పెద్ద సంఖ్యలో చీరాల పరిధిలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందికి రావడం విశేషం. చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, డీఎస్పీ ఎండీ మొయిన్, చీరాల తహసీల్దార్ గోపీకృష్ణ, ఎంపీడీవో శివసుబ్రహ్మణ్యం, వన్‌టౌన్ సీఐ శ్రీనివాసరావు, రూరల్ సిఐ శేషగిరిరావు, కానిస్టేబుల్స్ పిచ్చయ్య, రవిబాబు, చీరాల ఫైర్‌మన్ నాశిన వెంకటశివాజీ, స్వచ్ఛంద సంస్థ నాదెండ్ల కోటేశ్వరరావు అవార్డులు అందుకున్నారు. దీంతో వీరిని పలువురు ప్రశంసించారు.

చినగంజాం : తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావుకు ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రాన్ని కలెక్టర్ జె.వెంకటమురళి, జేసీ ప్రఖర్‌జైన్ అందజేశారు. ప్రభాకరరావును సిబ్బంది, సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు అభినందనలు తెలిపారు.

పంగులూరు : పంగులూరు మండల సర్వేయర్ బండి సురేష్ ఉత్తమ సర్వేయర్‌గా ఎంపికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకలలో కలెక్టర్ ద్వారా సురేష్ ప్రశంసాపత్రం అందుకున్నారు. ఉత్తమ సర్వేయర్‌గా ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్న సురేష్‌ను తహసీల్దార్ సింగారావు అభినందించారు.

పర్చూరు : ఉత్తమ వ్యవసాయాధికారిగా పర్చూరు ఏడీఏ ఎన్.మోహన్‌రావు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆదివారం బాపట్లలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ వెంకటమురళి ద్వారా అవార్డును అందుకున్నారు.



సీఎండీ నుంచి అవార్డును అందుకుంటున్న విద్యుత్ ఈఈ మస్తానరావు



ఎస్పీ నుంచి అవార్డును అందుకుంటున్న బల్లికురవ ఎస్ఐ జీవీ చౌదరి

బల్లికురవ : బల్లికురవ ఎస్ఐ జీవీ చౌదరి గత ఎన్నికల విధుల్లో బాధ్యతగా పనిచేసినందుకు ఉత్తమ సేవా అవార్డును ఎస్పీ తుషార్‌డూడీ ద్వారా అందుకున్నారు. సర్వే డిప్యూటీ తహసీల్దార్ ప్రహర్షకు కలెక్టర్ ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రాన్ని అందజేశారు. గుంటుపల్లి విద్యుత్ లైన్‌మన్ ఎం.విజయను ఉత్తమ లైన్‌మెన్‌గా ప్రశంసాపత్రం అందజేశారు. సహచర అధికారులు, ఉద్యోగులు వారికి అభినందనలు తెలిపారు.

ఉత్తమ విద్యుత్ డివిజన్‌గా అద్దంకి

అద్దంకి : విద్యుత్ శాఖలో ఏపీసీపీడీసీఎల్ స్థాయిలో ఉత్తమ డివిజన్‌గా అద్దంకి ఎంపికైంది. ఆదివారం విజయవాడలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో జరిగిన కార్య క్రమంలో అద్దంకి ఈఈ నల్లూరి మస్తాన్‌రావు సీఎండీ భాస్కర్ నుంచి అవార్డు అందుకున్నారు. డీఈఈలు, ఏఈలు, సిబ్బంది మస్తాన్‌రావుకు అభినందనలు తెలిపారు.

అద్దంకిటౌన్ : వివిధ మండలలో పని చేస్తున్న అధికారులకు గణతంత్ర వేడుకలలో ఉత్తమ అధికారులుగా ప్రశంసపత్రాలను అందుకున్నారు. అద్దంకి ఎంపీడీవోగా పని చేస్తున్న బత్తిన సింగయ్య ఉత్తమ ఎంపీడీవోగా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. ఈవోఆర్‌డీ ప్రసాద్ ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. మోదేపల్లి క్లస్టర్ సీసీగా పని చేస్తున్న తాళ్లూరి శ్రీనివాసరావుకు ఉత్తమ సీసీగా పీడీ పద్మ చేతులమ మీదుగా ప్రశంసపత్రాన్ని అందుకున్నారు.




కలెక్టర్ వెంకటమురళి నుంచి అవార్డులు అందుకుంటున్న ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, డీఎస్పీ ఎండీ మొయిన్, తహసీల్దార్ గోపీకృష్ణ, ఎంపీడీవో శివసుబ్రహ్మణ్యం, వన్‌టౌన్ సీఐ శ్రీనివాసరావు, రూరల్ సీఐ శేషగిరిరావు, తహసీల్దార్ ప్రభాకరరావు, ఏడీఏ మోహన్‌రావు, ఎంపీడీవో సింగయ్య, ఈవోపీఆర్డీ ప్రసాద్

బెల్టు షాప్ నిర్వాహకుడు అరెస్ట్

18 మద్యం సీసాలు స్వాధీనం

వేటపాలెం(చీరాలటౌన్), జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ అధికారులు అరెస్ట్ చేశారు. అందిన సమాచారం మేరకు.. దాడులు నిర్వహించి అతడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నాగేశ్వరరావు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY 3
శ్రీ పొట్టి శ్రీరాములు
నెల్లూరు
జిల్లా వార్తలు
సోమవారం 27 జనవరి 2025



అక్షరమే అండగా..
పరిష్కారమే అజెండాగా!!

- మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం
- ప్రజల తరపున మరో ఉద్యమానికి నేటి నుంచి శ్రీకారం

ప్రజల పక్షం నిలబడటం.. పత్రికల ధర్మం. ఆ ధర్మానికి కట్టుబడిన ఆంధ్రజ్యోతి ఆవిర్భావం నుంచి ప్రజల పక్షాన నిలబడి అక్షర సమరం సాగిస్తూనే ఉంది. ప్రజాస్వామ్యానికి ప్రమాదంగా మారిన అవినీతి అక్రమాలపై నిరంతరం యుద్ధం చేస్తూనే సాధారణ సమస్యలపైనా గళం విప్పుతోంది. 'మా అక్షరం- మీ ఆయుధం' అనే నినాదంతో ప్రజలకు అండగా నిలబడుతోంది. సమాజ ఉనికికి ప్రమాదకరంగా మారిన అరాచక శక్తులను అక్షర కణాలతో కడిగేస్తూనే ఉంది.



అభాగ్యులు, అశక్తులకు అండగా ప్రభుత్వాలు, పాలకులపై పోరాటం సాగిస్తూనే ఉంది. రెండు దశాబ్దాలకుపైగా అలుపెరుగని అక్షర యుద్ధం చేస్తున్న ఆంధ్రజ్యోతి తాజాగా మరోసారి ప్రజల మేలు కోసం నడుం బిగించింది. మౌలిక సదుపాయాలు మృగ్యమైన ప్రాంతాల బాగు కోసం తన వంతు ప్రయత్నాలను మొదలు పెట్టింది. ఆంధ్రజ్యోతి అంబుల పొదిలోని అలుపు, బెరుకు ఎరుగని అక్షర శరాలు, ఈసారి మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరీక్షించే ప్రజల గొంతుకలై ప్రతిధ్వనించడానికి సిద్ధమయ్యాయి. కనీస సదుపాయాలు లేక అవస్థలు పడుతున్న ప్రజల మూగ వేదనను అక్షర రూపంలో ప్రజాప్రతినిధుల దృష్టికి తెచ్చి వాటి పరిష్కారమే అజెండాగా పోరాడనుంది. అక్షరమే అండగా.. పరిష్కారమే అజెండాగా.... అనే నినాదంతో నడిచే ఈ యజ్ఞానికి సోమవారం అంకురార్పణ జరగనుంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గం సౌత్ మోపూరు నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ప్రజల బాగు కోసం మొదలైన ఈ కార్యక్రమం నిరవధికంగా కొనసాగనున్నది. తొలిరోజున ప్రాంతాల మౌలిక సమస్యలను ప్రత్యేక కథనాలు ప్రచురించడం, ఆ మరుసటి రోజు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో ఆ గ్రామంలో చర్చావేదిక ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం ఈ కార్యక్రమ ఉద్దేశం. సమస్యల పట్ల ప్రజల గొంతుకై.. పరిష్కారంలో ప్రజాప్రతినిధుల ప్రతిస్పందనై 'ఆంధ్రజ్యోతి' గొంతుక నిరంతరం ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి నిత్యం పరితపిస్తూనే ఉంటుంది.

- నెల్లూరు (ఆంధ్రజ్యోతి)

రీసర్వే సక్రమంగా
సాగేనా..?

- వైసీపీ పాలనలో భారీగా తప్పిదాలు
- రద్దు చేస్తామని, మళ్లీ ప్రారంభించిన కూటమి
- ఆందోళనలో అన్నదాతలు

సంగం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ పాలనలో చేపట్టిన భూరీసర్వేలో భారీగా తప్పిదాలు చోటుచేసుకు న్నాయి. దీంతో అనేకచోట్ల రీసర్వే వద్దన్నారు. అయినా పాలకులు, అధికారులు బలవంతంగా భూ రీసర్వే చేపట్టారు. వ్యత్యాసాలతోనే జాయింట్ ఖాతా నంబర్లు, ఎల్‌పీ నంబర్లతో భూహక్కు పుస్తకాలను రైతులకు ఇచ్చి, అలాగే వెబ్‌ల్యాండ్ లోనూ నమోదు చేశారు. రీసర్వే వల్ల భూముల విస్తీర్ణంలో వచ్చిన తప్పులను సరి చేసుకునేందుకు రైతులు ఇప్పటికీ తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతు



న్నారు. అయితే రీసర్వే రద్దు చేసి పాత పద్ధతినే అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం చెప్పడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే కూటమి ప్రభుత్వం రీసర్వేను రద్దు చేయకపోగా, మళ్లీ పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి భూముల రీసర్వే చేపట్టింది. దీంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది.

జిల్లాలో 37 గ్రామాల్లో రీసర్వే

కూటమి ప్రభుత్వం ఈనెల 20 నుంచి మండలానికి ఒక్కటిచొప్పున జిల్లా వ్యాప్తంగా 37 మండలాల్లో 37 పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి రీసర్వేను ప్రారంభించింది. ఇందులో భాగంగా సంగం మండలం కొరిమెర్ల కంద్రిక గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసింది. ఈ గ్రామంలో కేవలం 150 నుంచి 200 వందల ఎకరాల విస్తీర్ణమే ఉంటుంది. అతి చిన్నగ్రామం. ఈ గ్రామంలో జిల్లాలో మోడల్ గ్రామంగా ఎంపిక చేసి రీసర్వే చేపట్టారు. అప్పట్లో సర్వే చేశారుగానీ భూ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు. కానీ వైసీపీ ప్రభుత్వం రీసర్వే చేపట్టాక మండలంలో మొదటగా జంగాలకంద్రికలో రీసర్వే చేశారు. అనంతరం మక్తాపురం, అన్నారెడ్డిపాళెం, చెన్నవరపాడు రీసర్వే చేపట్టి రికార్డులను నవీకరించారు. వాటి తరువాత కొరిమెర్ల, తరుణవాయి గ్రామాల్లో రీసర్వే జరుగుతున్నప్పుడే ఎన్నికల రావడంతో రీసర్వేను నిలిపివేశారు. అయితే మొదటగా జరిగిన రీసర్వే గ్రామాల్లో భూముల వివరాలు ఆన్‌లైన్ నమోదు తరువాత అనేక తప్పులు బయట పడ్డాయి. విస్తీర్ణంలో వ్యత్యాలు చోటుచేసుకున్నాయి. వాటిని సరిదిద్దేందుకు స్థానిక తహసీల్దారుల పరిధిలో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాజాగా జరుగుతున్న ఈ రీసర్వేతో భూ సమస్యలు పరిష్కారం అయ్యేటట్లు కనిపించడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఎల్‌పీ నంబర్లు ఇవ్వకుండా సర్వే చేయాలి



వైసీపీ హయాంలో రీసర్వే చేయగా రైతుల విస్తీర్ణంలో ఎక్కువ, తక్కువలు వచ్చాయి. దీంతో రైతుల మధ్య గొడవలు జరిగాయి. జాయింట్ ఖాతా కింద ఇచ్చిన ఎల్‌పీ నంబర్లతో రైతులకు బ్యాంకుల్లో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఎల్‌పీ నంబర్లు ఇవ్వకుండా రైతు వారీగా రీసర్వే చేసి విస్తీర్ణంలో తప్పులు లేకుండా చూడాలి.

- దొరబాబు, రైతు, కొరిమెర్ల

రద్దు చేస్తామని.. ప్రారంభమా..?



వైసీపీ పాలనలో చేసిన రీసర్వే వల్ల భూముల కొలతల్లో భారీ వ్యత్యాసాలు వచ్చాయి. దీంతో చాలా గ్రామాల్లో రైతుల మధ్య గొడవలు వచ్చాయి.బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న రైతులు రెన్యూవల్ చేసుకోవడానికి చాలా ఇబ్బందులు పడ్డారు. రీసర్వే రద్దు చేసి పాత పద్ధతినే కొనసాగిస్తామని ఎన్నికల సమయంలో కూటమి నేతలు చెప్పారు. అయితే ఇప్పుడు పైలెట్ రీసర్వే పేరుతో ప్రారంభించడం ఏమిటీ ?. వెంటనే కూటమి ప్రభుత్వం రీసర్వేపై పునరాలోచించాలి.

- కే ప్రసాదు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ ఆనంద్









ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన స్త్రీశిశు సంక్షేమశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ శకటాలు



నెల్లూరు : పోలీసు కవాతు మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న కలెక్టర్ ఆనంద్, పక్కన జేసీ కార్తీక్, ఎస్పీ కృష్ణకాంత్ తదితరులు





వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు



స్వర్ణాంధ్ర విజన్ సాధనకు
అకుంఠిత దీక్షతో...

మానవ వనరుల అభివృద్ధికి కృషి • గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ ఆనంద్



ప్రసంగిస్తున్న కలెక్టర్ ఆనంద్

నెల్లూరు, జనవరి26(ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర విజన్‌లోని పేదరిక నిర్మూలన, ఉపాధి, మానవ వనరుల అభివృద్ధి.. తదితర పది సూత్రాల అమలుకు అకుంఠిత దీక్షతో కృషి చేస్తామని కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. 76వ గణతంత్రదినం సందర్భంగా ఆదివారం నెల్లూరు పోలీస్ పరేడ్ మైదానంలో వైభవంగా జరిగిన వేడుకల్లో కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించి, శాంతి కపోతాలను ఎగురవేశారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, జేసీ కార్తిక్ జాతీయ జెండా ఆవిష్కరణ సమయంలో కలెక్టర్ వెంట ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. స్వర్ణాంధ్ర విజన్‌లో భాగమైన పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం గల మానవ వనరుల అభివృద్ధి, తదితరాలకు కృషి చేస్తామన్నారు. జిల్లాలోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు. పీఎం వికాస్ పథకం కింద అర్హులైన 1,67,240 మంది రైతు కుటుంబాలకు రూ. 6వేల చొప్పున రూ. 66.75 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. 561 రైతు సేవా కేంద్రాల ద్వారా 19,210 నాణ్యమైన వరి, వేరుశనగ, పెసర వినుము, విత్తనాలను సుమారు రూ.6.78 కోట్ల సబ్సిడీని రైతులకు అందించామన్నారు. నీటి వినియోగ దారుల సంఘాల ఎన్నికల ద్వారా 4,048 మంది టీసీలు, డీసీలు, పీసీలుగా ఎన్నికయ్యారన్నారు. వ్యవసాయానికి తొమ్మిది గంటల విద్యుత్ సరఫరాకు సబ్సిడీ కింద 397.62 కోట్లు చెల్లించామని వివరించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1.72లక్షల మంది విద్యార్థులకు రూ.45.40 కోట్లతో ఎనిమిది రకాల వస్తువులను కిట్ రూపంలో అందించామని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన బడి పథకం కింద 1.52లక్షల మంది విద్యార్థులకు రూ. 34.54 కోట్లతో పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. ఈనెల 4 నుంచి ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. భూముల రీసర్వే తిరిగి ప్రారంభిస్తున్నామన్నారు., కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు మొదటి వందరోజుల్లో 51150 గృహాలు పూర్తి చేశామన్నారు. మిషన్ పార్ట్ హోల్ ఫ్రీ పథకం కింద 770 కిలోమీటర్ల రోడ్లను మరమ్మతులు చేస్తున్నామని, ఇప్పటికి 280 కిలోమీటర్ల రహదారులు పూర్తయ్యాయని వివరించారు. జలజీవన్ మిషన్ కింద 200 పనులను రూ. 57.82 కోట్లతో చేపడుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు





నెల్లూరు (సాంస్కృతికం) జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని పోలీస్ పరేడ్ మైదానంలో ఆదివారం 76వ గణతంత్ర వేడుకలు కనుల పండువగా జరిగాయి. మైదానంలో ఎటుచూసినా త్రివర్ణ పతాక స్ఫూర్తిని నింపేలా అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని చాటుతూ హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. పరేడ్ మైదానానికి తొలుత జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ హాజరయ్యారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆనంద్ విచ్చేశారు. జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

• జిల్లా ప్రగతిని చాటిన శకటాలు

మూడోస్థానం పొందిన పశుసంవర్ధకశాఖ శకటం



జిల్లాలోని ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని ప్రతిబింబించేలా జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ శకటాలను ప్రదర్శించాయి. ఒకదాని కొకటి పోటీపడుతూ అందరినీ ఆకర్షించాయి. ఈ ప్రదర్శనలో ప్రథమ స్థానాన్ని మహిళా స్త్రీశిశు సంక్షేమ శాఖ, ద్వితీయ స్థానాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, తృతీయ స్థానాన్ని పశు సంవర్ధకశాఖ పొందాయి. ఈ ప్రదర్శనలో జలవనరులశాఖ, విద్యా, వైద్య శాఖలు, గృహ నిర్మాణ శాఖ, అగ్నిమాపకదళశాఖ, నగర పాలక సంస్థ తమ శకటాలను ప్రదర్శించి ప్రజల నుంచి ప్రశంసలు అందుకున్నాయి.

• ఆకట్టుకున్న స్టాళ్లు

ఈ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఉద్యానవన, స్త్రీ శిశు సంక్షేమశాఖ, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ శాఖ, పౌరసరఫరాలశాఖ, మెప్మా, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మత్స్యశాఖ, సూర్యఘర్ (విద్యుత్‌శాఖ), సమీకృత గిరిజనాభివృద్ధి శాఖలు తమ పథకాలు, వాటి సమాచారంతో ఏర్పాటు చేసిన స్టాళ్ల విశేషంగా ఆకట్టుకున్నాయి.

• అలరించిన నృత్య ప్రదర్శనలు

వందేమాతరం, పాడుదమా స్వేచ్ఛా గీతం.. జైభారత్.. జైజై భారత్.. అంటూ దేశభక్తి గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు, వేసిన పిరమిడ్లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ నృత్య ప్రదర్శనలను కోవూరు జడ్పీ బాలి కోన్నత పాఠశాల విద్యార్థినులు, బుజబుజనెల్లూరు శేషు ఇంగ్లీషు మీడియం స్కూల్, ముత్తుకూరు అంబేడ్కర్ గురుకుల విద్యాలయం, ఓవెల్ మోడ్రన్ ఇంగ్లీషు మీడియం స్కూల్, కావలి ఏపీ గిరిజన గురుకుల పాఠశాల, గొలగమూడి ఆశ్రమ గురుకుల పాఠశాల విద్యార్థినులు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఎస్పీ కృష్ణకాంత్, నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, ఇతర జిల్లా ఉన్నతాధికారులు, సిబ్బంది, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



ఆకర్షణగా నిలిచిన పుంగనూరు ఆవు



స్టాల్‌ను సందర్శించి, వివరాలు అడుగుతున్న కలెక్టర్



పోలీసు పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్



కలెక్టర్ ఆనంద్ నుంచి అవార్డు అందుకుంటున ఎం. సూర్యతేజ, పీ సత్యవాణి, జీ గంగా భవాని



ఎన్ఎస్ అనూష, శీనానాయక్, విజయకుమార్, సీహెచ్ శ్రీరాములు



మునిరాజ, జీ శ్రీనివాసరావు, పీ శ్రీధర్, ఏ శ్రీనివాసరావు



ఎస్ చంద్రమోహన్, సీహెచ్ చంద్రమౌళి, ఏ సురేంద్రబాబు, జీ రాజేశ్వరరావు



కే వెంకటేశ్వరరావు, డాక్టర్ ఏ ఉమామహేశ్వరి, డాక్టర్ షేక్ మస్తాన్‌బాషా, డాక్టర్ జీ శోభారాణి



ఓ నందన్, కే హిమబిందు, రామ్‌మోహన్‌రావు, జీ నవన్‌కుమార్



వీ రంగారావు, వై శ్రీచందన, ఎస్‌కే ఎండీ రఫీ, జీ లక్ష్మీబాయి



సత్యక్రాంతి, ఐ విజయరాణి, వీ అంకయ్య, జీ వెంకటరమణ



కే రవికుమార్, కోటంగిని కోటయ్య, కండికట్టు సుకుమార్, జీ మధు



లక్ష్మీప్రసన్న, కేవీ సురేష్‌బాబు, ఏ భానుప్రకాష్, షేక్ అబ్దుల్ ఖాదర్



పీ చాణిక్య, పీవీఎస్ క్రిష్ణచైతన్య, సిహెచ్ కోటారెడ్డి, కే విశ్వనాథరెడ్డి



ఎన్ వీరమ్మ, ఈ మధుసూదన్, పీ నాగమణి, కే కవిత



నుడా కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న చైర్మన్ కోటంరెడ్డి, వైస్ చైర్మన్ సూర్యతేజ



కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న జేసీ కార్తీక్

'ఘన'తంత్రం!

జిల్లావ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. జిల్లా కేంద్రం మొదలు గ్రామస్థాయి వరకు దేశభక్తి ఉప్పొంగింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. పలువురు తమ ఇళ్లపై మువ్వన్నెల జెండాను ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. నగరంలోని పోలీస్ కవాతు మైదానంలో కలెక్టర్ ఆనంద్ త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్పీ కృష్ణకాంత్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి శాంతి కపోతాలు, బెలూన్లను ఎగురవేశారు. పోలీసుల ధైర్య సాహసాలు, ఫైర్ సిబ్బంది విన్యాసాలు, విద్యార్థుల ఆటపాటలతో మైదానం కళకళలాడింది. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

- ఆంధ్రజ్యోతి బృందం

● రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



నెల్లూరు : నారాయణ స్కూలులో భారీ త్రివర్ణ పతాకంతో..

● నెల్లూరు(సిటీ) : ప్రపంచంలోనే మన రాజ్యాంగం ప్రత్యేకమైందని ఎస్ఎంసీ మేయర్ స్రవంతి, కమిషనర్ సూర్యతేజ అన్నారు. గణతంత్ర వేడుకలను ఆదివారం కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందచేశారు. కాగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకుగానూ కమిషనర్ సూర్యతేజకు కలెక్టర్ ఆనంద్ ప్రశంసాపత్రం అందచేశారు. ఆయనతో పాటు ఏడీసీ నందన్, ఎస్ఈ రామ్మోహన్‌రావు సీపీ హిమబిందు, పీఆర్వో కృష్ణారావు, డీపీవో జే నవీన్‌కుమార్, స్టాడింగ్ కౌన్సిల్ రంగారావు, ఫొటోగ్రాఫర్ మధుసూదన్, పారిశుధ్య కార్మికురాలు వీరమ్మ కూడా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

స్వచ్ఛత వైపు అడుగులు వేద్దాం

● నుడా చైర్మన్ కోటంరెడ్డి

నెల్లూరు (జడ్పీ) : రాష్ట్రాన్ని బంగారు రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. నుడా కార్యాలయంలో గణతంత్ర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జెండా ఆవిష్కరించిన కోటంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని బంగారు రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు విజన్‌లో భాగస్వామ్యం కావాలన్నారు. నుడా వైస్ చైర్మన్ సూర్యతేజ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. కార్యక్రమంలో నుడా సెక్రటరీ పెంచలరెడ్డి, సిటీ ప్లానింగ్ అధికారి హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక జడ్పీ కార్యాలయంలో చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈవో విద్యారమ ఆధ్వరంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అరుణమ్మ మాట్లాడుతూ దేశానికి క్రమబద్ధమైన, అర్థవంతమైన రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రూపొందించారని వివరించారు. అనంతరం ఏవో కొండయ్య జడ్పీ తరపున ఉత్తమ ప్రశంసాపత్రం అందుకోవడంతో ఆయన్ను అభినందించారు. కార్యక్రమంలో జడ్పీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● నెల్లూరు (హరనాథపురం) : కలెక్టరేట్ ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి జేసీ కార్తీక్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన జేసీ, 100 అడుగుల స్థూపం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. చిన్నారులకు జేసీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో ఉదయభాస్కర్, కలెక్టరేట్ ఏవో విజయ్‌కుమార్, జిల్లా సహకార శాఖ అధికారి గుర్రప్ప పాల్గొన్నారు.

● నెల్లూరు (క్రైం) : పోలీసు క్యాంపు కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్ ఆదివారం జాతీయ పతాకాన్ని ఎగురవేసి, అధికారులకు, సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లల్లో గణతంత్ర వేడుకలకు నిర్వహించారు.

● నెల్లూరు(లీగల్) : జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయాధికారి సి.యామిని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో న్యాయాధికారులు ఎల్.తేజోవతి, కే.శ్రీనివాసరావు, ఎన్.సరస్వతి, కే.వెంకట నాగపవన్, జీ.గీత, ఐ.కరుణకుమార్ ఎస్.శ్రీనివాస్, న్యాయాధికారి ఎన్.లావణ్య, పాలమంగళం వినోద్, భరధ్వాజ్, ఎల్.శారదారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు వేనాటి చంద్ర శేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీ.ఉమామహేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పీ.సుం దరయ్య యాదవ్ సంయుక్తంగా జెండా ఎగురవేశారు. ఈ కార్యక్ర మంలో బార్ అసోసి యేషన్ నాయకులు వర ప్రసాద్, ధన్ పాల్ రమేష్, స్వర్ణ ప్రసాద్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా న్యాయాధికా రులు, న్యాయవాదులు శాంతి కపోతాలను ఎగుర వేశారు. అనంతరం జిల్లా కోర్టు ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన భవనంలో కొత్త లైబ్రరీని న్యాయవాదులు ప్రారంభించారు.



పావురాలను ఎగరువేస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి యామిని, ఇతర న్యాయాధికారులు



కలువాయి : రాజుపాళెం పరమానంద ఆశ్రమంలో వేద పాఠశాల విద్యార్థులు



వెంకటాచలం : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో..



జడ్పీ కార్యాలయంలో చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ తదితరులు

ఆలయాల్లో గణతంత్ర వేడుకలు

నెల్లూరు (సాంస్కృతికం) జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పలు ఆలయాల్లో ఆదివారం 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లోక సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో త్రివర్ణ పతాకం ఎగురవేసి, జాతీయగీతం ఆలపించారు. రంగనాయకుల పేటలోని జిల్లా దేవదాయ ధర్మదాయశాఖ కార్యాలయంలో సహాయ కమిషనర్ కోవూరు జనార్దన్‌రెడ్డి కార్యాలయ సిబ్బంది పతాక ఆవిష్కరణ చేసి వందనం సమర్పించారు. తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో అర్చకులు, సిబ్బంది, సహాయ కమిషనర్, ఈవో కె.జనార్దన్‌రెడ్డి త్రివర్ణ పతాకం ఎగురవేసి వందనం చేశారు. గ్రామ దేవత ఇరుకళల పరమేశ్వరి ఆలయంలో విశేష పూజలు జరిగాయి. అనంతరం పతాకావిష్కరణ, జెండా వందనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో వీ.గిరికృష్ణ, అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. మూలస్థానేశ్వరాలయంలో పతాక వందనం జరిగింది. సహాయ కమిషనర్ జే శ్రీనివాస రావు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



రాజరాజేశ్వరి ఆలయంలో..



ఇందుకూరుపేట : పల్లెపాడు పినాకినీ సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో...



నెల్లూరు : దేశభక్తుల వేషధారణలో విద్యార్థులు

ఒక్క ఫొటోతో చీడపీడలకు చెక్!

● ప్రత్యేక యాప్‌ను రూపొందించిన కేంద్రం

● పంటల సస్యరక్షణకు నిపుణుల సలహాలు, సూచనలు

పొదలకూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : విపత్తులకు తోడు చీడపీడలు అన్నదాతలను ఏటా ఇబ్బంది పెడుతున్నాయి. చీడపీడలను సకాలంలో గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టకపోతే తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానంతో క్షణాల్లోనే సమగ్ర సస్యరక్షణ చర్యలు రైతులకు చేరువయ్యేలా చొరవ తీసుకుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందుబాటులోకి తెస్తోంది. ఫొటో తీసి పంపిస్తే చాలు క్షణాల్లో సస్యరక్షణ చర్యలను నిపుణులు తెలియజేస్తారు.

● రైతులకు కొత్త యాప్

జాతీయ చీడపీడల నిఘా వ్యవస్థ మొబైల్ యాప్‌ను నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టం (ఎన్‌పీఎస్ఎస్) పేరుతో సిద్ధం చేసింది. కేంద్ర వ్యవసాయ శాఖ పరిధిలోని డైరెక్టరేట్ ఆఫ్ ప్లాంట్ ప్రొటెక్షన్, క్వారంటైన్, స్టోరేజీ కార్యాలయం, ఐసీఏఆర్ శాస్త్రవేత్తల సహకారంతో దీనిని రూపకల్పన చేశారు. రైతులకు అవగాహన కల్పించే బాధ్యతను కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రానికి అప్పగించారు. వ్యవసాయ శాఖ ఉద్యోగులకు దీనిపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి మార్గదర్శకాలు చేశారు.

● 12 ప్రధాన పంటలకు..

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్‌లెర్నింగ్ సహాయంతో రైతులకు తక్షణమే శాస్త్రీయ పద్ధతిలో సలహా, సేవలు అందించేందుకు ఫొటో రిపోజిటరీ సేవలను జిల్లాలో వినియోగించనున్నారు. రాష్ట్రంలో క్రాప్ లైఫ్, సిస్టమ్ యాప్‌లో ప్రధాన పంటలైన వరి, మొక్కజొన్న, మినుము, పెసర, శనగ, పత్తి, చెరుకు, వేరుశనగ, ఎర్రశనగ, ఎండుమిరప, పసుపు వంటి పంటలను నమోదు చేస్తారు. వివిధ పంటల దశలు, తెగుళ్లు, చీడపురుగులు వాటి ద్వారా నాశనం చేయబడిన మొక్క భాగాల ఫొటోలు తీసేందుకు వీలు కల్పించారు. ఈ పంట నమోదు చేస్తున్న అందరికీ సస్యరక్షణ చర్యలను పొందే అవకాశం ఇచ్చారు.

● సేవలు, ప్రయోజనాలివీ...

యాప్‌లో రైతు పేరు, ఫోన్ నెంబరు, గ్రామం, పంట, పంటకాలం, దశ, చీడపీడల రకం, ప్రదేశం తదితర వివరాలను నిక్షిప్తం చేసుకోవచ్చు. ఎప్పటికప్పుడు పంటల సమాచారం. సస్యరక్షణ సలహాలు పొందవచ్చు. పంట పేరు నమోదు చేస్తే ఏ పురుగు సోకింది? తెగుల్లు ఉన్నాయా? లక్షణాలు ఎలా ఉంటాయి? నివారణ చర్యలు ఏం చేపట్టాలో సమగ్ర సమాచారం రైతుకు క్షణాల్లో వస్తుంది. దీని ద్వారా సమయం, ఖర్చు తగ్గించి దిగుబడులు పెంచే అవకాశం ఉంటుంది.

స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు

స్మార్ట్ ఫోన్లలో ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని వినియోగిస్తే త్వరితగతిన చీడపీడలను గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఇప్పటికే పొదలకూరు, మనుబోలు, రాపూరు, చేజర్ల, కలువాయిలో ఆయా రైతు సేవా కేంద్రాలకు వచ్చే రైతులకు ఈ యాప్ గురించి వివరించి, వారి చేత యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాము. వారికి అవగాహన కూడా కల్పించాము.

- శివనాయక్, ఏడీఏ, పొదలకూరు వ్యవసాయ శాఖ



నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టం (ఎన్‌పీఎస్ఎస్) మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న రైతులు

న్యూస్ బాక్స్

విద్యార్థి ఆచూకీ లభ్యం


విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు

ఉదయగిరి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గండిపాళెం బాలుర గురుకులం నుంచి శనివారం పారిపోయిన 9వ తరగతి విద్యార్థి వెంకటేశ్వర్లు ఆచూకీ లభ్యమైనట్లు ఎస్ఐ శ్రీనివాసులు ఆదివారం తెలిపారు. కడప జిల్లా బద్వేల్ బస్టాండ్‌లో సంచరిస్తుండగా బంధువులు గుర్తించి ఉదయగిరి పోలీస్ స్టేషన్‌కు తీసుకరావడంతో ఎస్ఐ తల్లి దండ్రులకు అప్పగించారు.

మహాసభలపై ప్రచారం

కావలి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు నగరంలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 3వరకు జరుగనున్న సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పెంచలయ్య, నాయకులు కృష్ణమోహన్‌లు పిలుపునిచ్చారు. శాంతినగర్‌లో ఆదివారం పార్టీ జెండాను సీనియర్ నాయకుడు పసుపులేటి తిరుపాలు ఆవిష్కరించారు. కిష్టయ్య, సత్యం, బాబూరావు, నవీన్ పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

కావలి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): డీ ఆర్, విశ్వోదయ సేవాసమితి సభ్యులు ఆదివారం సమితి కార్యాలయంలో 60మంది వృద్ధులకు బియ్యం, నిత్యావసరాలు, కొంత నగదు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడి డీఆర్ కుమారులు వినయ కుమార్‌రెడ్డి, విద్యాధర్‌రెడి, సేవాసమితి సభ్యులు రామకృష్ణ, సతీష్‌సింగ్ పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల ఆందోళన

అల్లూరు, జనవరి 26(ఆంధ్రజ్యోతి): స్థానిక మారుతీ కాలనీకి చెందిన తంబి సురేష్ (35) ఆత్మహత్యపై పలు అనుమానాలు ఉన్నాయని మృతుడి కుటుంబ సభ్యులు ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. మూడురోజులుగా భార్య తరపు కుటుంబసభ్యులు అవమానకరంగా దాడి చేసి అతని మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించి మృతికి కారకులైనట్లు చెప్పారు. కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి దర్యాప్తు చేపడతామని ఎస్ఐ కిషోర్‌బాబు చెప్పడంతో వారు ఆందోళన విరమించారు.

మాంసం.. మద్యం విక్రయాలు

వలేటివారిపాలెం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాంసం, మద్యం విక్రయాలు నిషేధించాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేసినా అమ్మకందారులు వీటిని ఏపీ పట్టించు కోలేదు. ఆదివారం వలేటివారిపాలెంలో మాంసం, చేపల విక్రయాలను రహదారుల పైనే యథేచ్ఛగా విక్రయించారు. మద్యం దుకాణం మాత్రం మూసివేసినా వెనుక వైపున అమ్మకాలు జరిపారు. .

● ఎగరని జాతీయ జెండా

స్థానిక ఉపాధిహామీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించలేదు. ఈ సందర్భంగా జెండాను ఎగురవేయలేదు. చట్టబద్ధంగా అన్ని కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలను వీరు బేఖాతరు చేశారు.

అంబరాన్నంటిన గణతంత్ర సంబరాలు

● కావలిలో వంద అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ ● వాడవాడలా వేడుకలు
● రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు

కావలి టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ జాతీయజెండాతో దేశభక్తిభావం పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఆర్డీవో వంశీకృష్ణ జాతీయ జెండా ఆవిష్కరించగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి జెండా వందనం చేశారు. విఘ్నేశ్వర నృత్యకళా నిలయం నాట్యాచార్యులు ముత్తంశెట్టి ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చిన్నారులకు ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహుమతులను ఎమ్మెల్యే అందించారు.

● కావలి ఐకానిక్ సెంటర్‌లో..

ఎమ్మెల్యే కృష్ణారెడ్డి స్వీయ నిధులతో ఏర్పాటు చేసిన కావలి ఐకానిక్‌గా నిలిచిన వంద అడుగుల జాతీయ జెండా వద్ద జరిగిన వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కావలి కనకపట్నంగా రూపుదిద్దుకోనుందన్నారు. రామయపట్నం పోర్టు, ఇండోసోల్ పరిశ్రమ, ఆయిల్ కార్పొరేషన్, దామవరం విమానాశ్రయం ఏర్పాటుతో లక్షలమంది యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు.

● మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రావణ్‌కుమార్, పెన్షనర్స్ సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు ఆకుల రమణయ్య జెండా ఆవిష్కరించారు. ఎంఈవో గోవిందయ్య పలు పాఠశాలలో జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ గావించారు.

● 777మంది రక్తదానం

రెడ్‌క్రాస్, అభయం స్వచ్ఛంద సంస్థ, టీం సేవియర్స్, విట్స్ ఇంజనీరింగ్ కళాశాల, శ్రీచైతన్య, శ్రీసాయి కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 777 మంది రక్తదానం చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పాల్గొని రక్తదాతలను అభినందించారు. మరో ప్రాణం కాపాడేందుకు 50శాతం కాలేయం దానం చేసిన భార్గవ్‌ను శాలువాతో సత్కరించారు.

● కొండాపురం: ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఆదినారాయణ, ఎంపీపీ బొడ్డు అనూరాధ జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కోటేశ్వరరావు, విద్యావనరుల కేంద్ర వద్ద ఎంఈవో 1,2 రవికుమార్, అనందరావులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటరావులు జెండాను ఎగురవేశారు.

● కావలి రూరల్: స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీధర్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు శ్రావణ్‌కుమార్, మండల కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీదేవి, 1వ, 2వ, రూరల్ పోలీస్ స్టేషన్లలో సీఐలు ఫిరోజ్, గిరిబాబు, రాజేశ్వరరావు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ నాగరాజు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, జట్పీటీసీ జంపాని రాఘవులు, ఎంపీపీ ఆలూరు కొండమ్మ, డీటీలు మురళీధర్ రాజు, ఉరూజ్, ఆర్ఐ పృథ్వీ సర్వేయర్ శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

● అల్లూరు: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో డీటీ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ దర్శిగుంట శశిరేఖ, సబ్‌రిజిస్ట్రారు రవిజోసెఫ్, పోలీస్‌స్టేషనులో ఎస్ఐ కిషోర్‌బాబు, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ ఉమామహేశ్వరరావులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు పాతబస్టాండు కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు, రమణయ్య, నరేంద్ర, కృష్ణ, మాల్యాద్రి, కరుణాకర్ పాల్గొన్నారు.

● కలిగిరి: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మెట్టుకూరు శిరీష జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రత్యూష, ఎంపీపీ ఏపీ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, టీడీపీ కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి, చీమల తాతయ్య, కాకు మహేష్, స్వర్ణ కొండయ్య, యల్లకర సతీష్ పాల్గొన్నారు.

● వలేటివారిపాలెం: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అబ్దుల్‌అమీద్, మండల కార్యాలయం ఎదుట ఎంపీడీప నరేంద్రదేవ్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ బ్రహ్మయ్య, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ-2 మల్లికార్జునరావు, పీహెచ్‌సీలో వైద్యాధికారి శ్రీనివాసరావు, హైస్కూల్‌లో హెచ్‌ఎం కమల్‌కుమార్, కేజీబీవీలో ప్రత్యేకాధికారి గోవర్ధిని, చుండి మోడల్‌స్కూల్‌లో ప్రిన్సిపల్ శ్రీవెంకటేశ్వర్ జెండాలు ఎగురవేశారు.


కావలి: జెండా వందనం చేస్తున్న డీఎస్పీ శ్రీధర్

● లింగసముద్రం: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు, ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈఓ-2 శివకుమార్, పీహెచ్‌సీలో వైద్యులు రమేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ షేక్ మహబూబ్ సుభానీలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే స్థానిక మహాత్మాగాంధీ విగ్రహానికి టీడీపీ నాయకుడు బాల నారాయణ కార్లు, ఆటో రిక్షాకార్మికులు పూలమాల వేసి నివాళి అర్పించారు. పెదపవనిలో జనసేన నాయకులు నాగేశ్వరరావు, మనోహర్‌లు పారిశుధ్య కార్మికులకు గ్లౌజులు అందించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

● బిట్రగుంట: రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు సురేష్‌బాబు, మండల కార్యాలయంలో ఎంపీడీవో సుబ్రమణ్యం, ఎంపీపీ సుజాత, పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ భోజ్యా జెండా ఎగురవేశారు. బిట్రగుంట ఫుట్‌బాల్ క్రీడామైదానంలో వాకర్స్ అసోసియేష్ అధ్యక్షుడు స్వర్ణస్‌రాజ్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయలో నిర్వహించారు.

● దగదర్తి (బిట్రగుంట): రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు కృష్ణ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మాలేపాటి సోదరులు విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతుల అందజేశారు.

● జలదంకి: తహసీల్దారు కార్యాయలంలో జరిగిన వేడుకలో తహసీల్దారు ప్రమీల వీఆర్వోలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు ముడి కిషోర్‌రెడ్డి అధ్యక్షతన నెహ్రూనగర్ గిరిజనకాలనీలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించార. నియోజకవర్గ సంవిదాన్ గౌరవ్ అభియాన్ కన్వీనర్ కుట్టుబోయిన బ్రహ్మానందం అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. వడ్డె శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

● కందుకూరు: స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయంలో సబ్ కలెక్టరు తిరుమణి శ్రీపూజ, టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకలో ఎమ్మెల్యే ఇంటూరి, కమిషనర్ అనూషతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు ఇక్బాల్, మండల కార్యాలయంలో ఎంపీడీఓ రత్నావలి, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో జరిగిన వేడుకలో సీడీపీఓ శర్మిష్ట పాల్గొన్నారు. నియోజకవర్గ బీజేపీ నాయకులు టంగుటూరు ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే బీజేపీ, వైసీపీ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. పెద్దబజారులోని గాంధీ విగ్రహం వద్ద విగ్రహకమిటీ సభ్యులు పబ్బిశెట్టి వరదరాజా, నల్లమల్లి వెంకటేశ్వర్లు వేడుకలు నిర్వహించారు. స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ, టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో వేడుకలు జరిగాయి.


కందుకూరు: టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

● ఆత్మకూరు: ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, వసతిగృహాల్లో వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని ఇరిగేషన్ కార్యాలయంలో ఈఈ రాపూరు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్, పోలీస్ స్టేషన్, డీఎస్పీ కార్యాలయంలో సీఐ గంగాధర్ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈలు, ఎస్ఐలు షేక్ జిలాని, సాయిప్రసాద్, కాసా శ్రీనివాసులరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

● ఆర్డీవో కార్యాలయ ఆవరణలో..

ఆర్డీవో పావని, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గంగాప్రసాద్ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో టీడీపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జి వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, కార్మికులు పాల్గొన్నారు.

● మేకపాటి క్యాంపు కార్యాలయంలో

వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆదిశేషయ్య, బీసీ సంక్షేమశాఖ ఉపసంచాలకుల కార్యాలయంలో ఏబిసీడబ్ల్యు శ్రీదేవి, బీసీ బాలికల కళాశాల, బాలికల వసతిగృహాల్లో హెచ్‌డబ్ల్యువోలు సునీత, మమత, ఎస్సీ బాలుర, బాలికల హాస్టళ్లలో హెచ్‌డబ్ల్యూవోలు స్పందన జెండాను ఎగురవేశారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, సబ్‌జైలు, అటవీశాఖ, వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్, ఎంఈవో, ఆర్టీసీ డిపో, అగ్నిమాపక కేంద్రం, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో మువ్వెన్నెల జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. మండల పాఠశాలలు, కళాశాలలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ వసతిగృహాల్లో వేడుకలు నిర్వహించారు.

● సంగం: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో షాలెట్ జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సోమ్లానాయక్, సర్కిల్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, ఇరిగేషన్ కార్యాలయంలో వినయ్ కుమార్, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ మన్మధరావు జెండాను ఆవిష్కరించారు. సచివాలయాల్లో ఆయా సచివాలయ కార్యదర్శులు, సర్పంచులు జెండాను ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ప్రైవేటు పాఠశాలల్లో ఎస్ఎంసీ చైర్మన్‌లు, ప్రధానోపాధ్యాయులు, కళాశాలల్లో ఆయా ప్రిన్సిపాల్స్, వసతిగృహాల్లో వార్డెన్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. .

● కలువాయి: తహసీల్దారు శ్యామ్‌సుందర్ రాజు, ఎస్ఐ సుమన్, కలువాయి మేజర్ కార్యదర్శి సుధాకర్, తమ కార్యాలయాల్లో జెండా వందనం చేశారు. రాజుపాళెం పరమానంద ఆశ్రమంలోని వేద పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి రమా కుమారి ఉత్తమ వైద్యాధికారిగా డీఎంహెచ్‌వో చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో కస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్‌గా పనిచేస్తున్న తుమ్మల నాగేశ్వరావు ఉత్తమ జిల్లా సీఆర్ఎంటీగా డీఈవో బాలాజీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

● మర్రిపాడు: అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో తహసీల్దారు అనీల్‌కుమార్, ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్, ఎస్ఐ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కావలి: జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, అధికారులు, ప్రజలు

● అనంతసాగరం: తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు సుభాషిణి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ సంపూర్ణమ్మ, గ్రంథాలయం వద్ద పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● చేజర్ల: తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మురళి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయలలిత, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ తిరుమలరావు, వెలుగు కార్యాలయంలో ఏపీఎం సుజన, వ్యవసాయ కార్యాలయంలో ఏవో శశిధర్, చిత్తలూరు పీఎచ్‌సీ కేంద్రంలో నవీన్, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, సచివాలయ కేంద్రాలలో జెండా వందనం నిర్వహించారు. ఆదురుపల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివి ఇంటర్ విద్య కోసం ఇబ్బంది పడుతున్న మల్లెల సతీష్‌కు స్థానిక సోషల్ ఉపాధ్యాయుడు యానిదిరెడ్డి రూ. 40వేలు అందజేశారు. టికే.పాడు ఉన్నత పాఠశాలలో గతేడాది మొదటి మూడు స్థానాలు నిలిచిన విద్యార్థులకు దాతలతో రూ.80 వేల నగదు అందజేశారు.

● ఏఎస్ పేట: తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శ్రీరామకృష్ణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సైదులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడివో ప్రసన్నకుమారి, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో సాయిప్రసాద్, ఖాజానాయబ్ రసూల్ దర్గా వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో ఈవో మహమ్మద్ హుసేన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అన్ని పాఠశాలలు, సచివాలయలు, ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● ఉదయగిరి: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయాధికారి అంజయ్య, పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకట్రావు, తహసీల్దారు, ఎంపీడీవో, ఎంఈవో, అటవీ కార్యాలయాల్లో తహసీల్దారు సుభద్ర, ఎంపీడీవో అప్పాజీ, ఎంఈవో-2 శ్రీనివాసులు, బీఎస్ కుమార్‌రాజా, ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ జీ కృష్ణారెడ్డిలు జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, సచివాలయాల్లో జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు.

● దుత్తలూరు: మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాలు, పోలీస్‌స్టేషన్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మిఠాయిలు పంపిణీ చేసి వివిధ పోటీల విజేతలైన వారికి బహుమతులు అందజేశారు.

● ఉదయగిరి రూరల్ (వరికుంటపాడు): తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు హేమంత్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, వెలుగు కార్యాలయంలో ఏపీఎం సుధాకర్‌రావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రఘునాధ్ జెండావిష్కరించారు. వ్యవ సాయ, హౌసింగ్, సొసైటీ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించలేదని విమర్శలు వెల్లువె త్తున్నాయి.

● వింజమూరు: పంచాయతీ కార్యాల యంలో సర్పంచ్ సృజన, తహసీల్దారు కార్యాల యంలో డిప్యూటీ త హసీల్దారు శ్రీనివాసులు జెండా ఎగురవేశారు. మండల కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి జెండా ఎగరవేశారు.


బిట్రగుంటలో..


ఆత్మకూరు: ఇరిగేషన్ కార్యాలయంలో..


సంగం: తహసీల్దారు కార్యాలయంలో..


వింజమూరు: జెండా ఆవిష్కరణలో డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాసులు


అల్లూరు: జెండాను ఆవిష్కరించిన సబ్ రిజిస్ట్రారు రవిజోసెఫ్


కలిగిరి: పాల్గొన్న ఎంపీపీ తదితరులు


వలేటివారిపాలెం: పాల్గొన్న తహసీల్దార్ అబ్దుల్ అమీద్


ఆత్మకూరు: నివాళులఅర్పిస్తున్న కేతా వేణుగోపాల్‌రెడ్డి


చేజర్ల: తహసీల్దారు కార్యాలయంలో..


అనంతసాగరం: బహుమతులు ఇస్తున్న ఉపాధ్యాయులు


వరికుంటపాడు : అధికారుల జెండా వందనం

పురస్కారంపై ఎమ్మెల్యే హర్షం

కందుకూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి):సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కేంద్రం ప్రతిష్టాత్మకమైన పద్మభూషణ్ పురస్కారం ప్రకటించటంపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సినీరంగం, రాజకీయరంగంలోను అన్‌స్టాపబుల్‌గా వెలు గొందుతున్న బాలకృష్ణకు తగి న గుర్తింపు అని పేర్కొన్నారు.

ప్రత్యేక పూజలు

సంగం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోలగట్ల పెన్నానది ఒడ్డున ఉన్న నాగారపమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పొంగళ్లు పొంగించి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది.

అవార్డు గ్రహీతకు సత్కారం

సంగం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎంపీడీవోగా ఎంపికై జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎంపీడీవో షాలెట్‌ను ఆదివారం కార్యాలయంలో అధికారులు, సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో కార్యాలయ ఏవో, ఈవోఆర్డీ, సిబ్బంది పాల్గొన్నారు.

● ఉదయగిరి: విధి నిర్వహణలో విశిష్ట సేవలందించిన మండలంలో పలువురు అధికారులు ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరు, ఎస్పీల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. నెల్లూరు పెరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో ఉదయగిరి ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, ఎంపీడీవో అప్పాజీ, ఆర్టీసీ డిపో మేనేజర్ మారెళ్ల శ్రీనివాసరావు, కానిస్టేబుల్ ప్రశాంత్, వీఆర్వో అనూష ప్రశంసాపత్రాలు అందుకున్న వారికి పలువురు అభినందనలు తెలిపారు.

● దుత్తలూరు: విధి నిర్వహణలో విశిష్ట సేవలందించినందుకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కావలి ఆర్డీవో వంశీకృష్ణ చేతుల మీదుగా తహసీల్దారు వై నాగరాజు ప్రశంసాపత్రాన్ని అందుకున్న ఆయన్ను పలువురు అభినందించారు.

● ఉదయగిరి రూరల్ (వరికుంటపాడు): ప్రజాసేవలో భాగంగా తనవంతు కృషిచేస్తున్న లార్డ్ స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు నూనె ప్రసాద్ ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నెల్లూరులో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆనంద్, కృష్ణకాంత్‌ల చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఆయనకు అభినందనలు తెలిపారు.


ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి


ఎంపీడీవోను సన్మానిస్తున్న సిబ్బంది

ఎమ్మార్పీఎస్ నేతల సంబరాలు

కందుకూరు, జనవరి 26(ఆంధ్రజ్యోతి): ఎమార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగకు కేంద్రం పద్మశ్రీ పురస్కారం ప్రకటించడంపై స్థానిక సంఘం నాయకులు, అనుబంధ సంఘాల నేతలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ వేడుకలు జరుపుకుంటున్నారు. పందలపాడు ఆదిఆంధ్ర కాలనీలో సీనియర్ వర్ల దేవదాస్ మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కేకు కట్ చేశారు.

● సీతారామపురం: మందకృష్ణ మాదిగకు పద్మభూషణ్ పురస్కారం వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ కార్యనిర్వాహక అధికార ప్రతినిధి నేలటూరి జాషువా, మండల దళిత నాయకుల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కిరణ్, ఇజ్రాయిల్, రాజేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.


సీతారామపురం : సంబరాల్లో నాయకులు